WWW.nindam.co.in
తెలుగు దినపత్రిక
# నినాదం
నిఖార్సైన జర్నలిజం
మంగళవారం, ఫిబ్రవరి 20, 2024 | సంపుటి - 20 | సంచిక 160 | వెల - 6 | పేజీలు - 12
Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

## వలస కూలీలపై రాక్షస పర్వం కథనానికి స్పందన

• నినాదం కథనానికి స్పందించిన కలెక్టర్ • ఈనెల 23 లోగా నివేదిక ఇవ్వాలని ఆదేశం

పెద్దపల్లి, ఫిబ్రవరి 19 (నినాదం న్యూస్):

పెద్దపల్లి జిల్లా పరిధిలోని ఇటు కాబట్టి వలస కూలీలపై జరుగుతున్న అఘాయిత్యాలపై నినాదం దినపత్రికలో బ్యానర్ ఐటెం గా వచ్చిన వార్తకి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ స్పందించారు. సోమవారం రోజున మంథని లో నిర్వహించిన ప్రజా వాణి అనంతరం జిల్లాలోని లేబర్ ఆఫీసర్లకు ఇటుక బట్టీల్లో వలస కూలీలు వారి స్థితిగతులు యాజమాన్యాలు వారికి అందిస్తున్న వసతులపై సమగ్ర నివేదిక తయారు చేసి ఈనెల 23 శుక్రవారం లోగా అందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. నినాదం దినపత్రికలో వచ్చిన వార్తపై మానవీయ కోణంలో ఆలోచించి కలెక్టర్ విచారణకు ఆదేశించడంపై పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.


నినాదం
వలస కూలీలపై
రాక్షసపర్వం
ఇటుక బట్టీల్లో చావు దప్పులు



# విధాన లోపం రైతన్నలకు శాపం

క్షేత్రస్థాయిలో నష్టపోతున్న రైతన్నలు

## రాష్ట్రంలో వ్యవసాయశాఖ అస్తవ్యస్తం

- 15 జిల్లాలకు డీఏఓలుగా ఏడీఏలే దిక్కు
- 17జిల్లాలోనే రెగ్యూలర్ డీఏఓలు
- రాజధాని గడప దాటని డీడీఏలు
- సీనియార్టీ పంచాయతీతో ఆగిన పదోన్నతులు

బొక్కలోనిపల్లి మల్లేష్ (మహబూబ్ నగర్ ప్రతినిధి, ఫిబ్రవరి 19(నినాదం న్యూస్)

గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అందించిన పథకాలకు కేసీఆర్ ప్రభుత్వం రాగానే క్రమక్రమంగా కోతలు విధించడంతో ఆ శాఖ అస్తవ్యస్తంగా తయారైందనే చెప్పవచ్చును. తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతో వ్యవసాయశాఖకు పునర్వైభవం వస్తుందనే ఆలోచనలో పడ్డారు. గతంలో మాదిరిగానే వ్యవసాయ యంత్రీకరణ వంటి పథకాలను తీసుకువచ్చి రైతులను ఆదుకుంటారనే నమ్మకంతో రైతులు ఉన్నారు. ఇదిలా ఉండగా వ్యవసాయశాఖపై ప్రత్యేక శ్రద్ధ చూపకపోవడంతో గత కొన్నేళ్లుగా వ్యవసాయశాఖ మొక్కుబడిగా ముందుకు సాగుతోంది. పాలనపై పట్టుసాధించకపోవడంతో బదిలీలు, పదోన్నతుల్లో సమన్యాయం

02

పరిపాలనా విధాన లోపం, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రైతన్నలకు అతిపెద్ద శాపంగా మారింది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తరువాత అప్పటి పాలకుల తీసుకున్న తప్పుడు నిర్ణయాలతో వ్యవసాయ శాఖ ఔన్నత్యం మసక బారుతూ వస్తోంది. రాష్ట్ర ఏర్పాటుకు ముందు రాష్ట్రంలో వ్యవసాయశాఖ ప్రధాన భూమిక పోషిస్తూ ఉండేది. రాష్ట్ర ఏర్పాటు తరువాత కేసీఆర్ ప్రభుత్వం తీసుకున్న తప్పుడు నిర్ణయాలతో వ్యవసాయశాఖ అస్తవ్యస్తంగా తయారైందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



## నేటినుంచి బిజెపి ప్రచార రథయాత్రలు

పలు నియోజకవర్గాల్లో ముమ్మర ప్రచారం

లోక్‌సభ సీట్లు లక్ష్యంగా ప్రచారపర్వం

నేడు భాగ్యలక్ష్మి ఆలయం వద్ద రథాలకు పూజలు

02

## రైతుసంఘాలకు కేంద్రం ప్రతిపాదనలు

త్వరలో నిర్ణయం తీసుకుంటామన్న నేతలు

రైతుసంఘాలతో నాలుగో దఫా కేంద్రం చర్చలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి19(నినాదం న్యూస్):

తమ డిమాండ్ల సాధనకై రైతులు.. ఢిల్లీ చలో పేరిట చేపట్టిన ఆందోళనలు ఉద్రిక్తతలకు దారితీసిన విషయం తెలిసిందే. రైతు సంఘాలతో కేంద్రం జరిపిన చర్చలు మూడుసార్లు విఫలమవ్వగా.. నాలుగో దఫా చర్చలో కేంద్రం రైతుసంఘాలకు కొన్ని ప్రతిపాదనలు పెట్టింది. ఆదివారం రాత్రి 8.15 గంటలకు ప్రారంభమైన ఈ భేటీ.. సోమవారం తెల్లవారుజామున 1 గంట వరకూ కొనసాగింది. ప్రభుత్వం తరపున వ్యవసాయ శాఖ మంత్రి అర్జున్ ముండా, వాణిజ్య మంత్రి పీయూష్ గోయెల్, హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్, పంజాబ్ సీఎం భగవంత్ మాన్ రైతు నేతలతో చర్చలు జరిపారు. సమావేశం అనంతరం.. మంత్రి పీయూష్ గోయెల్ మీడియా సమావేశంలో వివరాలను వెల్లడించారు.

తరువాయి 2లో..

## పత్తి కొనుగోళ్లను కొనసాగించాలి

కాటన్ కార్పొరేషన్‌ను కోరిన మంత్రి తుమ్మల 02

ఈ నెల 23 నుంచి మార్చి 14 వరకు దరఖాస్తులు స్వీకరించనున్న టీఎస్పీఎస్సీ

## గ్రూప్-1 నోటిఫికేషన్ విడుదల

563 పోస్టులతో కొత్త నోటిఫికేషన్

హైదరాబాద్, నినాదం న్యూస్:

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ గ్రూప్-1 నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. 563 పోస్టులతో గ్రూప్-1 కొత్త నోటిఫికేషన్‌ను ప్రకటించింది. ఈ నెల 23 నుంచి మార్చి 14 వరకు దరఖాస్తుల స్వీకరించనున్నట్లు టీఎస్పీఎస్సీ పేర్కొంది. గతంలో 503 పోస్టులతో ఇచ్చిన నోటిఫికేషన్‌ను రద్దు చేస్తూ వెబ్‌నోట్ విడుదల చేసిన గంటల వ్యవధిలో కొత్త నోటిఫికేషన్‌ను ప్రకటించింది. మే లేదా జూన్‌లో ప్రిలిమినరీ పరీక్ష.. సెప్టెంబర్ లేదా అక్టోబర్‌లో మెయిన్ పరీక్ష నిర్వహించనున్నట్లు టీఎస్పీఎస్సీ వెల్లడిరచింది. ఇక అభ్యర్థుల వయోపరిమితిని తెలంగాణ ప్రభుత్వం 44ఏళ్ల నుంచి 46 ఏళ్లకు పెంచిన సంగతి తెలిసిందే.



## కార్మికనగరం కబ్జాల పర్వం

ఖని'లో ప్రత్యేక ముఠా, ఖాళీస్థలాల వేట

ఫేక్ డాక్యుమెంట్లు, బెదిరింపులతో సెటిల్మెంట్లు

ఆగని భూవివాదాలు, భౌతిక దాడులు

కొరవడిన రక్షణ,ఠాణాల చుట్టూ బాధితుల ప్రదక్షిన

**అడ్డగుంటపల్లి తాజా లొల్లి..**

రామగుండం పారిశ్రామిక ప్రాంత వ్యాప్తంగా సదరు ప్రత్యేక ముఠా సాగిస్తున్న భూకబ్జాలు అనేకముండగా, గోదావరిఖని పట్టణంలో తాజాగా ఓ ఘటన వెలుగుచూసింది. స్థానిక లక్ష్మీనగర్ కు చెందిన ఓ బట్టలషాపు యజమానికి సర్వే నెంబరు 594 అడ్డగుంటపల్లి, రిలయెన్స్ సూపర్ మార్కెట్ ఎదురుగా సుమారు నలభైఏళ్లుగా కొంత ఖాళీ స్థలం కలదు. ఇంకేముంది ఆ భూమిపై సదరు ప్రత్యేక ముఠా కన్ను పడింది. ఆ భూమి ఎవరిదనే తాలూకు పూర్తి వివరాలు సేకరించారు. దానిని ఆనుకుని ఉన్న భూమి యజమానిని కూడగట్టుకున్నారు. ఆపై వారి రొటీన్ ప్రక్రియ షురూచేసారు. యజమాని వయస్కుడు, అత్యంత బలహీనుడని తెలుసుకుని ఆయన స్థలంలో ఓరోజు గోడ నిర్మాణాన్ని చేపట్టారు.

02

గోదావరిఖని టౌన్ ఫిబ్రవరి 19( నినాదం న్యూస్) :

రావణ కాష్టాన్ని రామబాణమాపలేదు,నిత్య కురుక్షేత్రాన్నిక్రిష్ణ గీతా ఆపలేదని చెప్పిన రచయిత సిరివెన్నెల భావానికి, గోదావరిఖని పారిశ్రామిక ప్రాంత భూ కబ్జాల పర్వం అద్దం పడుతోంది. స్థానికంగా అతిపెద్ద పోలీసు పరిపాలనా సౌధం (కమిషనరేట్) అందుబాటులోకి వచ్చినా ఇక్కడి భూ కబ్జాల పర్వానికి మాత్రం ఫుల్ స్టాప్ పడటంలేదు. అదే వృత్తిగా చేసుకున్న కొందరు ఓ ముఠాగా ఏర్పడి స్థానికంగా సృష్టిస్తున్న విధ్వంసం నిత్య భూవివాదాలకు మూలమవుతోంది. రామగుండం కార్మిక నగరంలో ఖాళీ జాగా ఎక్కడ కనబడ్డా కబ్జాకు గురికాకతప్పనే స్థితి ఏర్పడింది. కాదూ, కూడదూ అని బాధితులు అంటే అప్పటికప్పుడు ఓ ఎస్సీ పేరుతో సదరు భూమికి రెడీమేడ్ డాక్యుమెంట్లు సృష్టించి తప్పుడు కేసుల్లో ఇరికించి భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. చివరికి చేసేదేమీలేక బాధితులు ఎంతో కొంత సెటిల్ చేసుకుని అత్యంత విలువైన తమ భూములను ఆ ప్రత్యేక ముఠాకే అప్పజెప్పటం అనివార్యమవుతోంది.

## జూన్ 10 నుంచి టీఎస్‌పీఈసెట్ ఎంట్రెన్స్ పరీక్షలు

మార్చి 12న నోటిఫికేషన్ విడుదల

హైదరాబాద్ :

తెలంగాణ రాష్ట్రంలోని రాష్ట్ర విశ్వవిద్యాలయాలు, అనుబంధ కళాశాలలు అందించే రెండు సంవత్సరాల బ్యాచిలర్ ఆఫ్ ఫిజికల్ ఎద్యుకేషన్, రెండు సంవత్సరాల డిప్లొమా ఇన్ ఫిజికల్ ఎద్యుకేషన్ కోర్సులలో ప్రవేశానికి 2024-25 విద్యా సంవత్సరానికి నిర్వహించే తెలంగాణ స్టేట్ ఫిజికల్ ఎద్యుకేషన్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ – 2024 షెడ్యూల్ విడుదల అయింది. కాగా.. టీఎస్ పీఈసెట్ నోటిఫికేషన్ మార్చి 12న రానుంది. అర్హులైన అభ్యర్థులు మార్చి 14 నుంచి మే 15వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. జూన్ 10 నుంచి 13వ తేదీ వరకు ఎంట్రెన్స్ పరీక్షలు నిర్వహించనున్నారు.

## సుందర పరివాహకంగా మూసీ

మురుగునీరు తొలగించేలా శుద్ధిప్లాంట్

ఉన్నతస్థాయి సమీక్షలో సిఎం రేవంత్

హైదరాబాద్, ఫిబ్రవరి19(నినాదం న్యూస్):

హైదరాబాద్ మహానగరంలో మూసీనది ప్రారంభమయ్యే ప్రాంతం నుంచి చివరి వరకు మూసీ నది పరీవాహక ప్రాంతాన్ని మొత్తం ఉపాధి, ఆర్థికాభివృద్ధి ప్రాంతంగా రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ కార్పొరేషన్‌పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు.బ్రిడ్జిలు, కమర్షియల్, షాపింగ్ కాంప్లెక్సులు, అమ్యూజ్‌మెంట్ పార్కులు, హాకర్ జోన్లు, పాత్ వేలను ప్రభుత్వ, ప్రైవేటు పార్ట్నర్ షిప్ విధానంలో నిర్మించే విధంగా సమగ్ర ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. తరువాయి 2లో..

## మరోమారు ఢిల్లీకి సీఎం రేవంత్ రెడ్డి!

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లనున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులపై కాంగ్రెస్ అధిష్టానంతో చర్చలు జరపనున్నారు. అలాగే నామినేటెడ్ పదవులు, పార్టీలో చేరికలపై చర్చించే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇప్పటికే తెలంగాణలో కాంగ్రెస్ లోక్ సభ టిక్కెట్ల కోసం పోటీ పడుతున్న అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఆశావహుల నుంచి భారీ స్పందన లభించింది. ప్రతి నియోజకవర్గానికి భారీగా పోటీ నెలకొంది. ప్రతి చోట టిక్కెట్ కోసం పోటీ తీవ్రంగా ఉంది. మరోవైపు పార్టీలోకి భారీగా చేరికలు జరుగుతున్నాయి. ఇప్పటికే బీఆర్ఎస్ నుంచి చాలా మంది బలమైన నేతలు వచ్చారు. వారంతా వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేయాలన్న యోచనలో ఉన్నారు. దీంతో కాంగ్రెస్ ఎంపీ టిక్కెట్ల కోసం పోటీ మరింత పెరిగింది. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన ఆసక్తికరంగా మారింది.

02






## గృహజ్యోతి అమలుకు సిద్ధం

02

- మార్గదర్శకాల రూపకల్పన
- అర్హులను తేల్చేపనిలో అధికారులు

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక.. ఇచ్చిన ఆరు హామీలను నెరవేరుస్తామని చెప్పిన రేవంత్ సర్కార్.. చెప్పిన మాట ప్రకారం ఒక్కోహామీని అమలు చేస్తూ వస్తోంది. ఇటీవలే మరో రెండు పథకాల అమలుకు మంత్రివర్గం ఆమోదం తెలుపగా.. వాటి అమలుకు కార్యాచరణ సిద్ధమవుతోంది. అందులో గృహజ్యోతి అమలుకు మార్గదర్శకాలు సిద్ధమయ్యాయి.

నినాదం



# నేటి నుంచి సమతా కుంభ్-2024

**హైదరాబాద్:**
ముచ్చింతల్‌లోని రామానుజ విగ్రహం, సమతా స్ఫూర్తిని చాటుతున్న తీరును విశదీకరించారు. ఈ దివ్యభవ్య కార్యక్రమానికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి హాజరవుతానని చిన్నజీయర్ స్వామీజీతో చెప్పడంతో భద్రతా ఏర్పాట్లను చేపట్టారు పోలీసు ఉన్నతాధికారులు.శంషాబాద్ మండలం ముచింతల్ లో 20వ తేదీ నుండి 3మార్చి వరకు భగవద్ రామానుజుల ''సమతా కుంభ్-2024'' నిర్వహించనున్నారు.ఈ మహోత్సవానికి రావలసిందిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డిని శ్రీ శ్రీ శ్రీ చిన్న జీయర్ స్వామి, జీయర్ సంస్థల ముఖ్యులు ఎర్నేని రామారావులు కలసి ఆహ్వానించారు.సమతా కుంభ్ 2024 మహోత్సవాలకు విచ్చేయవలసిందిగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఆహ్వానించారు శ్రీశ్రీశ్రీ త్రిదండి చినజీయర్. ఈ సందర్భంగా ఫిబ్రవరి 19న ఉదయం రేవంత్‌రెడ్డి నివాసానికి వెళ్లారు స్వామీజీ. ముఖ్యమంత్రికి మంగళాశాసనాలు అందించారు.శ్రీ రామానుజాచార్య-108 దివ్యదేశాల బ్రహ్మోత్సవాలకు విచ్చేసి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు. జగదాచార్యులైన భగవత్ రామానుజుల జీవిత విశేషాలను ముఖ్యమంత్రికి వివరించారు. దీనిపై ముఖ్యమంత్రి స్పందిస్తూ.. తప్పకుండా ఈ కార్యక్రమానికి విచ్చేసి రామానుజుల దివ్య మూర్తిని దర్శించుకుంటామన్నారు.సీఎం రేవంత్ రెడ్డి నివాసానికి వెళ్లి పుష్పగుచ్చాం అందించారు త్రిదండి చిన్నజీయర్. దానికంటే ముందు స్వామీజీని సీఎం రేవంత్ మర్యాదకపూర్వకంగా స్వాగతం పలికారు. ఆ తరువాత కాసేపు ఆధ్యాత్మిక తత్వంతో ముచ్చటించుకున్నారు.

## సుందర పరివాహకంగా మూసీ

**మొదటిపేజీ తరువాయి**
ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. మూసీనదిలో కాలుష్యాన్ని తగ్గించి, మురుగు నీరు ప్రవహించకుండా అవసరమైన ప్రాంతాల్లో మురుగునీటి శుద్ధి ప్లాంట్లను ఏర్పాటు చేయాలని సూచించారు.మూసీలో శుద్ధి చేసిన నీరు ప్రవహించేందుకు చర్యలు చేపట్టడంతోపాటు తగు నీటి మట్టం ఉండేలా చెక్ డ్యాంలు నిర్మించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.

**మరోమారు ఢిల్లీకి సీఎం రేవంత్ రెడ్డి!**
ఎంపీ అభ్యర్థులపై ఎంపికపై కాంగ్రెస్ అధిష్టానం పెద్దలతో రేవంత్ రెడ్డి చర్చలు జరపనున్నారు. ఈ భేటీలో ఎంపీ అభ్యర్థులపై కొంత వరకు క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.మరోవైపు తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో పదవుల కోసం కూడా పోటీ పెరిగింది. ఎమ్మెల్యే టిక్కెట్ దక్కని కొందరు కీలక నేతలు ఇప్పుడు ఎంపీ టిక్కెట్ రేసులో ఉన్నారు. చాలాకాలం నుంచి పార్టీలో పనిచేస్తున్నా ఎమ్మెల్యే టిక్కెట్ దక్కిని నేతలు నామినేటెడ్ పదవులు ఆశిస్తున్నారు. ఈ అంశాలపైనా ఢిల్లీపెద్దలతో సీఎం రేవంత్ రెడ్డి చర్చిస్తారని తెలుస్తోంది.

# రైతుసంఘాలకు కేంద్రం ప్రతిపాదనలు

**మొదటిపేజీ తరువాయి**
రైతు సంఘాలతో రైతుల డిమాండ్లపై చర్చించామని, రైతులతో ఒప్పందం చేసుకున్న అనంతరం ఐదేళ్లపాటు పప్పుధాన్యాలు, మొక్కజొన్న, పత్తి పంటలను ప్రభుత్వ ఏజెన్సీలు కనీస మద్దతు ధరకు కొనుగోలు చేస్తాయని తమ బృందం రైతు సంఘాలకు ప్రతిపాదించినట్లు తెలిపారు. ముఖ్యంగా కందులు, మినుములు, మైసూర్ పప్పు, మొక్కజొన్న పండిరచే సాగుదారులతో ఎన్సీసీఎఫ్, ఎన్ఏఎఫ్ఈడీ వంటి సహకార సంఘాలు ఒప్పందాలు చేసుకుంటాయని, కొనుగోలు చేసేటపుడు వాటి పరిమాణంపై ఎలాంటి పరిమితి ఉండదని పేర్కొన్నారు. అందుకోసం ప్రత్యేకంగా ఒక పోర్టల్ ను కూడా ప్రారంభిస్తామని మంత్రి పీయూష్ గోయల్ వెల్లడిరచారు.రైతు సంఘాలకు తాము చేసిన ప్రతిపాదనలతో పంజాబ్ లో రైతుల వ్యవసాయానికి రక్షణ ఉంటుందన్నారు. అలాగే భూగర్భజలాలు మెరుగయ్యి.. సాగు భూములు నిస్సారంగా మారకుండా ఉంటాయన్నారు. మరోవైపు ప్రభుత్వం చేసిన ప్రతిపాదనలపై రైతు నేత శర్వాన్ సింగ్ పంథేర్ స్పందించారు. ప్రభుత్వ ప్రతిపాదనల గురించి సోమ, మంగళవారాల్లో తాము తమ సంఘాలతో చర్చించి, నిపుణుల అభిప్రాయాలు కూడా తీసుకుని ఒక నిర్ణయానికి వస్తామని వివరించారు. అయితే రైతు రుణమాఫీ వంటి డిమాండ్లు ఇంకా అపరిష్కృతంగానే ఉన్నాయని, దానిపై రెండ్రోజుల్లో స్పష్టత వస్తుందని తెలిపారు. ప్రస్తుతానికి ఢల్లీ చలో కార్యక్రమానికి తాత్కాలికంగా బ్రేక్ ఇచ్చినట్లు తెలిపారు. మరోవైపు నిరసనలో పాల్గొన్న వృద్ధ రైతు గుండెపోటుతో మరణించాడు. పంజాబ్-హర్యానా సరిహద్దు ప్రాంతమైన శంభులో ఘటన జరిగింది. కనీస మద్దతు ధరతోపాటు పలు డిమాండ్ల సాధన కోసం రైతులు మరోసారి పెద్ద ఎత్తున నిరసన తెలపడానికి ఢల్లీ బాటపట్టారు. అయితే హర్యానాలోని శంభు సరిహద్దు వద్ద పోలీసులు వారిని అడ్డుకున్నారు. ఈ నేపథ్యంలో రైతులు అక్కడ పెద్ద సంఖ్యలో మోహరించారు. శుక్రవారం ఉదయం 78 ఏళ్ల రైతుకు గుండెపోటు వచ్చింది. దీంతో తెల్లవారుజామున 4 గంటలకు రాజ్‌పురాలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పాటియాలాలోని ప్రభుత్వ రాజింద్ర ఆసుపత్రికి అతడ్ని రిఫర్ చేశారు. అక్కడకు తరలించి అత్యవసర విభాగంలో చికిత్స అందిస్తుండగా ఆ వృద్ధ రైతు మరణించాడు. మృతుడ్ని పంజాబ్‌లోని గురుదాస్‌పూర్ జిల్లాకు చెందిన జ్ఞాన్ సింగ్‌గా గుర్తించారు. తొలి విడత నిరసనలో కూడా పలువురు రైతులు చనిపోయారు. మరోవైపు చండీగఢ్‌లో రైతు సంఘాల నేతలతో కేంద్ర మంత్రులు జరిపిన చర్చలు అసంపూర్తిగా ముగిశాయి. ఇప్పటి వరకు మూడు దఫాలుగా చర్చలు జరిపినా ఫలితం లేకపోయింది. హర్యానా ప్రభుత్వం, పోలీసుల చర్యలపై రైతు సంఘాల నేతలు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎంఎస్‌పీకి చట్టపరంగా హామీ, ఇతర డిమాండ్లపై చర్చించారు.

# గృహజ్యోతి అమలుకు సిద్ధం

**మొదటిపేజీ తరువాయి**
200 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్ పథకం అమలుకు ముహూర్తం ఖరారైంది. అయితే.. నెలకు 200 యూనిట్లకు మించి విద్యుత్ వాడిన వారికి ఈ పథకం వర్తించదు. ఇప్పటికి ఈ పథకం కోసం కోటి 9 లక్షల, 1255 దరఖాస్తులు రాగా.. వాటిలో 64 లక్షల 57 వేల 891 మంది తెల్లరేషన్ కార్డుదారులు ఉన్నారు. గృహజ్యోతి అమలుకు ఏటా.. రూ.4,164.29 కోట్ల ఖర్చు ఉంటుందని రాష్ట్ర ఇంధనశాఖ అంచనా వేసింది. అలాగే పథకానికి ఎవరెవరు అర్హులవుతారో తేల్చే అంశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు.మార్చి 1వ తేదీ నుంచి గృహజ్యోతి పథకం అమల్లోకి రానుండగా.. 200 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్ సరఫరా పథకం అమలు విషయంలో కొన్ని షరతులు వర్తిస్తాయి. గత ఆర్థిక సంవత్సరం 2022-23 నెలకు సగటున వాడిన విద్యుత్ కు అదనంగా 10 శాతం విద్యుత్ ను మాత్రమే గృహజ్యోతి పథకం కింద ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేయనుంది. 2022-23లో నెలకు సగటున 200 యూనిట్లకు మించి విద్యుత్ ను వాడినట్లైతే ఈ పథకం వర్తించదు. లబ్ధిదారుడి రేషన్ కార్డు ఆధార్ తో అనుసంధానమై ఉండాలి. విద్యుత్ బిల్లుల బకాయిలు ఉండకూడదు. నెలకు 101 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్ ను పొందుతున్న ఎస్సీ, ఎస్టీలకు కూడా గృహజ్యోతి వర్తిస్తుంది. 64,57,891 తెల్లరేషన్ కార్డుదారుల్లో.. 34 లక్షల 59 వేల 585 మంది దరఖాస్తుదారులు మాత్రమే గృహ విద్యుత్ కనెక్షన్ ను కలిగి ఉంటారు.

# విధానలోపం రైతన్నలకు శాపం



**మొదటిపేజీ తరువాయి**
జరగకాక సదరు అర్హులైన ఉద్యోగులు నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పాడిరది. విభజన నిర్ణయాలు, సీనియర్టీని సకాలంలో తేల్చకపోవడం వంటి నిర్ణయాలతో అర్హత సాధించి ఏళ్లుగా పదోన్నతుల కోసం ఆ శాఖలోని జేడీఏలు, డీడీఏలు, ఏడీఏలు, ఏంఏఓలు, ఏఈఓలు ఎదురు చూస్తున్నారు.

**15 జిల్లాలకు ఏడీఏల్లే బాస్‌లు**
తెలంగాణ ఆవిర్భావం తరువాత అప్పటి రాష్ట్ర ప్రభుత్వం నూతన జిల్లాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. దీంతో తెలంగాణ రాష్ట్రంలో జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయాల సంఖ్య 32కు చేరింది. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో ప్రతి జిల్లాకు జాయింట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికట్చర్(జేడీఏ) స్థాయి అధికారిని నియమించేది. జిల్లాల సంఖ్య పెరగడం, వాటి పరిధి తగ్గడంతో కొత్త జిల్లాలకు డిప్యూటి డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్(డీడీఏ) స్థాయికి కుదించారు. కాగా రాష్ట్రంలో 34 డీడీఏ పోస్టులు ఉండగా 26 మంది ప్రస్తుతం పనిచేస్తున్నారు. మరో 8 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. కాగా ఉన్నా 26 మంది డీడీఏల్లో సగం మంది డీడీఏలు రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌పై మక్కువ పెంచుకోవడంతో జిల్లాలకు వెళ్లేందుకు ఇష్టపడడం లేదు. దీంతో రాష్ట్ర సంచాలకుల కార్యాలయంతోపాటు దాని అనుబంధ కార్యాలయాల్లో పనిచేస్తూ అక్కడే తిష్ట వేసి కూర్చున్నారు. లేదంటే కొందరు డీడీఏలు ఆయా జిల్లాలోని వ్యవసాయ సాంకేతిక మెనేజ్‌మెంట్ ఏజెన్సీ(ఆత్మ) ప్రాజెక్ట్ డైరెక్టర్, రైతు శిక్షణ కేంద్రం డీడీఏ వంటి పోస్టులు తీసుకుని మొక్కుబడిగా నిర్వహిస్తూ రాజధానిలోనే మకాం వేస్తున్నరనే ఆరోపణలు లేకపోలేదు. ఉదాహరణకు మహబూబ్‌నగర్ రైతు శిక్షణ కేంద్రం డీడీఏగా మరియు ఆత్మ పీడీగా అదనపు భాద్యతలు నిర్వహిస్తూన్న సదరు అధికారి వారం, పది రోజులకు ఒక్కసారి జిల్లాకు వచ్చి హాజరు వేసుకుని మొక్కుబడిగా పనిచేస్తున్నరనే ఆరోపణలు రైతుల నుంచి వినిపిస్తున్నాయి. దీంతో డీడీఏ కింది స్థాయి అధికారులైన అసిస్టెంట్ డైరెక్టర్‌లను జిల్లా వ్యవసాయ అధికారులగా నియమించి గత నాలుగు ఏళ్లుగా ఆ శాఖను ఉన్నతాధికారులు నెట్టుకుంటు ముందుకు వస్తున్నారు. ప్రధానంగా మహబూబ్‌నగర్, నారాయణపేట, ఆదిలాబాద్, అసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, కరీంనగర్, పెద్దపల్లి, సిరిసిల్ల, జగిత్యాల్, ములుగు, భూపాలపల్లి, జనగాం, సూర్యపేట జిల్లాలో డీడీఏ స్థాయి అధికారి లేకపోవడంతో ఏడీఏలను ఇంచార్జీ జిల్లా వ్యవసాయ అధికారిగా నియమించి జిల్లాల విభజన అనంతరం నెట్టుకోస్తున్నారు.

**జిల్లాలో కొరవడిన సమన్వయం**
జిల్లాల్లో డివిజన్ పరిధిలో పనిచేస్తున్న ఏడీఏలను డీఏఓగా నియమించడంతో సమన్వయం కొరవడి ప్రభుత్వం ఆశించిన ఫలితానుల సాధించలేకపోతున్నారు. ఒక్క జిల్లాలో ముగ్గురు నాలుగురు ఏడీఏలు ఉండగా అందులో సీనియర్‌ను గుర్తించి డీఏఓగా నియమిచి ప్రభుత్వం పనులు చేయిస్తూ వస్తోంది. కాగా ఒకే క్యాడర్ కలిగిన అధికారులు కావడంతో అదే క్యాడర్ అధికారి జిల్లా అధికారిగా భాద్యతలు చేపట్టిన మిగితా ఏడిఏలు డీఏఓలు ఇచ్చే ఆదేశాలను సక్రమంగా పాటించడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. దీంతో రాష్ట్ర వ్యప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం 2604 క్లస్టర్లలో మొదలు పెట్టిన పూర్తి స్థాయి పంటనమోదు ప్రక్రియపై ప్రభావం చూపే ఆవకాశం ఉంది. ఇలా ఆయా నిర్ణయాల్లో అధికారుల మధ్య సమన్వయం లేక కీలక పనులు, నిర్ణయాల్లో విఫలం అవుతున్నట్లు తెలుస్తోంది. దీంతో రెగ్యూలర్ జిల్లా వ్యవసాయాధికారులను నియమించాలని రైతన్నలు కోరుతున్నారు.

# నేటినుంచి బిజెపి ప్రచార రథయాత్రలు

**హైదరాబాద్ :** ఎన్నికల సమయం దగ్గరపడుతుండటంతో తెలంగాణలో బీజేపీ ప్రచార కార్యక్రమాలు ప్రారంభించింది. ఇప్పటి నుంచి జనంలోకి వెళ్లేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది. తమకు తొలి నుంచీ కలిసొచ్చే హిందూ ఓటు బ్యాంకును సంఘటితం చేసేందుకు బీజేపీ రథయాత్రలకు శ్రీకారం చుట్టింది. అసెంబ్లీ ఎన్నికల్లో ఆశించిన స్థాయిలో సీట్లు రాకపోవడంతో... ఈసారి లోక్ సభ ఎన్నికలపై ప్రత్యేకంగా కమలం పార్టీ దృష్టి సారించింది. కొత్త సీట్ల సంగతి ఎలా ఉన్నా...గతంలో గెలిచిన చోట్ల సీట్లు చేజారిపోకుండా హిందూకార్డును ప్రయోగిస్తోంది..రథయాత్రకు బిజెపి మంగళవారం నుంచి శ్రీకారం చుట్టబోతోంది .ఈనెల 20 నుంచి తెలంగాణ వ్యాప్తంగా బీజేపీ రథయాత్రలకు శ్రీకారం చుట్టనుంది. చార్మినార్ భాగ్యలక్ష్మీ ఆలయంలో ప్రచార వాహనాలకు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పూజలు చేసి ప్రారంభించనున్నారు. 5 క్లస్టర్లుగా 16 ఎంపీ సెగ్మెంట్‌లలో జరిగే ఈ రథయాత్రలో బీజేపీ పాలిత రాష్ట్రాల సీఎంలు, కేంద్రమంత్రులు పాల్గొననున్నారు. కేంద్రంలో మూడోసారి అధికారంలోకి రావడంపై కన్నేసిన బీజేపీ...దేశవ్యాప్తంగా ఎంపీసీట్లు గెలవడమే లక్ష్యంగా అడుగులు వేస్తోంది. పైగా ఎన్డీఏ 400 సీట్లు గెలుచుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈక్రమంలో ఎట్టిపరిస్థితుల్లోనూ తెలంగాణలో పది ఎంపీ సీట్లు గెలుచుకోవాలని బీజేపీ కేంద్ర అధినాయకత్వం రాష్ట్ర నేతలను ఆదేశించింది. అందులో భాగంగానే విజయ సంకల్ప రథయాత్రలకు ఆ పార్టీ శ్రీకారం చుడుతోంది. ఈ నెల 20 నుంచి నాలుగు చోట్ల నుంచి ఈ రథయాత్రల ద్వారా ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించనున్నారు. ఈ యాత్రలు మార్చి 1న ముగించేలా ఏర్పాట్లు చేశారు. చార్మినార్ భాగ్యలక్ష్మీ దేవాలయం వద్ద జరిగి ప్రచార రథాల పూజా కార్యక్రమంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డితోపాటు ఎంపీలు బండి సంజయ్, లక్ష్మణ్, ఈటెల రాజేందర్ సహా పార్టీ ఎమ్మెల్యేలు హాజరుకానున్నారు. 16 ఎంపీ స్థానాలను ఐదు క్లష్టర్లుగా రాష్ట్రాన్ని విభజించారు. ఒక్కో క్లస్టర్ పరిధిలో మూడు నుంచి నాలుగు ఎంపీ స్థానాలు ఉండనున్నాయి. ఈ ఐదు క్లష్టర్లకు తెలంగాణలోని చారిత్రక ప్రదేశాల పేర్లు పెట్టారు. మంగళవారం భువనగిరిలో ప్రారంభం కానున్న రథయాత్ర 21 అసెంబ్లీ నియోజకవర్గాలను కవర్ చేస్తూ హైదరాబాద్ లోయాత్ర ముగియనుంది. కొమురం భీం క్లస్టర్: పరిధిలోనూ రేపే యాత్ర ప్రారంభంకానుంది. ఆదిలాబాద్ జిల్లాలోని ముథోల్‌లోమొదలుకానుంది. ఈ కార్యక్రమానికి అస్సాం సీఎం హిమంతబిశ్వ శర్మ హాజరుకానున్నారు. ఈ యాత్ర సైతం 21 అసెంబ్లీ నియోజకవర్గాల్లో సాగి నిజామాబాద్ జిల్లా బోధన్‌లో ముగుస్తుంది.

# పత్తి కొనుగోళ్ళను కొనసాగించాలి



**హైదరాబాద్ :** తెలంగాణలో పత్తి కొనుగోళ్ళను కొనసాగించాలని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజింగ్ డైరెక్టర్?ను కోరారు. ఈ వాన కాలంలో తెలంగాణ రాష్ట్రంలో మొత్తము 44.92 లక్షల ఎకరాలలో పత్తి సాగు చేశారని.. 25.02 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి రాగలదని అంచనా వేసినట్లు చెప్పారు. తదనుగుణంగా కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో 285 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి 8569.13 కోట్లు వెచ్చించి.. 12.31 లక్షల మెట్రిక్ టన్నుల పత్తిని దాదాపు 5,36,292 రైతుల వద్ద నుండి సేకరించినట్లు తెలిపారు. ప్రైవేట్ ట్రేడర్స్ ద్వారా మరో 4.97 లక్షల మెట్రిక్ టన్నులు సేకరించారన్నారు.అయితే ఇంకా కొన్ని జిల్లాలలో పత్తి మూడవసారి ఏరివేత దశలో ఉండగా.. కొన్ని ప్రాంతాలలో రైతుల వద్ద మొదట మరియు రెండవసారి తీసిన పత్తి మొత్తం కలిపి దాదాపు 71 లక్షల క్వింటాల వరకు ఉంటుందని అంచనా వేశారు. గత 15 రోజులుగా ప్రపంచ మార్కెట్లో కూడ పత్తికి డిమాండ్ పెరిగిన సందర్భాన్ని గుర్తు చేస్తూ.. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కూడా కొనుగోళ్లను నిరాటంకంగా మరియు వేగవంతముగా కొనసాగించాలని మంత్రి కోరారు. సీసీఐ సందర్భములో కొనుగోళ్ల నుంచి తప్పుకుంటే మార్కెట్ లో ధరలు తగ్గే ప్రమాదము ఉందని.. ఇది రాష్ట్ర ప్రభుత్వానికి మరియు పత్తి రైతులకు ఆహ్వానించదగ్గ పరిణామం కాదని తెలిపారు. ఒకవేళ ఒకటి రెండు సందర్భాలలో పత్తి నాణ్యత ప్రమాణాలకు తగట్టుగా రాని ఎడల సీసీఐ ప్రమాణాల ప్రకారం ధరలు నిర్ణయించి కొనుగోలు చేయవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం తరుపున విజ్ఞప్తి చేశారు.

## ఇందిరమ్మ రాజ్యంలో
# తెలంగాణ బిడ్డలకు అన్యాయం

## సోనియా, ఖర్గేలకు కవిత లేఖ

హైదరాబాద్,ఫిబ్రవరి19(ఆర్ఎన్ఎ): ఇందిరమ్మ రాజ్యం పేరిట అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇంటి ఆడబిడ్డలకు తీరని అన్యాయం చేస్తున్నదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ధ్వజమెత్తారు. ఉద్యోగావకాశాల్లో మహిళల హక్కలను హరించేలా రోస్టర్ పాయింట్లు లేని హారిజాంటల్ రిజర్వేషన్లు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం దారుణమని మండిపడ్డారు. తెలంగాణలో ఆడబిడ్డలకే కాకుండా వికలాంగుల ఉద్యోగాలకు భద్రత లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. నియామకాల్లో ఆడబిడ్డలకు అన్యాయం జరిగే జీవో 3ను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. జీవో 3ను వెనక్కి తీసుకునేలా సీఎం రేవంత్ రెడ్డిని ఆదేశించాలంటూ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ, జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు సోమవారం నాడు ఎమ్మెల్సీ కవిత లేఖలు రాశారు. ఈ సందర్భంగా తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్సీ కవిత మాట్లాడారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు మహిళలకు రోస్టర్ పాయింట్లతో కూడిన హారిజాంటల్ రిజర్వేషన్లు అమలవుతున్నాయని, మహిళలకు హారిజాంటల్ రిజర్వేషన్ ఇస్తూనే వర్టికల్ రిజర్వేషన్లతో సమానంగా అమలు చేయాలంటే రోస్టర్ పాయింట్లను పెట్టాలనే ప్రతిపాదన 1996లో తెరమీదికి వచ్చిందని పేర్కొన్నారు. దాంతో జవో 41, 56లను ప్రభుత్వం జారీ చేసిందని గుర్తు చేశారు. 100 ఉద్యోగాల ఉంటే 33 ఉద్యోగాలు కచ్చితంగా మహిళలకు వస్తాయని, అదనంగా మరన్ని ఉద్యోగాలు కూడా వచ్చే ఆస్కారం ఉండేదని వివరించారు. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం హారిజాంటర్ రిజర్వేషన్లు అమలు చేస్తూనే రోస్టర్ పాయింట్లు ఎత్తివేయడానికి జీవో 3ని తీసుకొచ్చిందని తెలిపారు. రోస్టర్ పాయింట్లు రద్దు చేయడం వల్ల 100 ఉద్యోగాల్లో మహిళలకు 33 ఉద్యోగాలు ఇవ్వాలన్న నిబంధనకు భంగం కలుగుతుందని, 33 కంటే తక్కువ ఉద్యోగాలు వచ్చే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధానంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ మహిళలకే తీవ్రంగా నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి రాజకీయాలపై పెట్టే దృష్టి రోస్టర్ పాయింట్లపై పెట్టి ఉంటే ఈ రోజు ఆడబిడ్డలకు అన్యాయం జరిగేది కాదని అన్నారు. ఆడబిడ్డలకు అన్యాయం జరిగే జీవో3ను తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ప్రకటించారు. జీవో 3ను తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. జాతీయ స్థాయిలో ఈ అంశంపై కాంగ్రెస్ పార్టీ వైఖరి ఏమిటో సోనియా గాంధీ చెప్పాలన్నారు. జీవోను వెనక్కి తీసుకోవాల్సిందిగా సీఎం రేవంత్ రెడ్డికి ఆదేశాలు జారీ చేయాలని సోనియా గాంధీకి కవిత విజ్ఞప్తి చేశారు.

# తెలంగాణలో అంతర్జాతీయ సంస్థ భారీ పెట్టుబడి

**రూ. 6 వేల కోట్ల పెట్టుబడి పెట్టనున్న రెన్యూ సిస్ సోలార్ పీవీ మాడ్యూల్, పీవీ సెల్స్ తయారీ యూనిట్ల ఏర్పాటు**

**రాష్ట్ర ప్రభుత్వంతో కీలక ఒప్పందం**

**హైదరాబాద్ :** తెలంగాణలో భారీ పెట్టుబడి పెట్టడానికి అంతర్జాతీయ స్థాయి సంస్థ ముందుకొచ్చింది. రూ. 6 వేల కోట్ల వ్యయంతో రాష్ట్రంలో సోలార్ పీవీ మాడ్యూల్, పీవీ సెల్స్ తయారీ యూనిట్లను నెలకొల్పడానికి దిగ్గజ సంస్థ రెన్యూ సిస్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ రాష్ట్ర ప్రభుత్వంతో సోమవారం నాడు ఒప్పందం కుదుర్చుకుంది. రంగారెడ్డి జిల్లా మహేశ్వరంలోని ఫ్యాబ్ సిటీలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సమక్షంలో ఆ శాఖ కార్యదర్శి జయేశ్ రంజన్ ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. కర్నాటక, మహారాష్ట్రలో ఆ సంస్థకు తయారీ యూనిట్లు ఉన్నప్పటికీ అదిపెద్ద తయారీ యూనిట్?ను హైదరాబాద్‌లో నెలకొల్పాలని ఆ సంస్థ నిర్ణయం సంతోషంగా ఉందన్నారు. పరిశ్రమ ఏర్పాటు చేయడానికి గానూ కావాల్సిన అన్ని సహాయ సహకారాలను ప్రభుత్వం అందిస్తుందని స్పష్టం చేశారు. ఈ పరిశ్రమ ఏర్పాటు ద్వారా హైదరాబాద్ సోలార్ పరికరాల తయారీకి హబ్?గా మారుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఎలక్ట్రానిక్స్ పరికరాల తయారీని ప్రోత్సహిస్తుందని, ఈ రంగంలో మరిన్ని పెట్టుబడులను ఆకర్షిస్తామని తెలిపారు. అందుకోసం సమగ్ర ఇంధన పాలసీని రూపొందిస్తున్నామని ప్రకటించారు.అపోలో మైక్రోసిస్టమ్ సంస్థ యూనిట్ ఏర్పాటుకు భూమి పూజ హైదరాబాద్‌లోని టీఎస్ఐఐసీ ఏరోస్పేస్ పార్కులో అపోలో మైక్రోసిస్టమ్స్ సంస్థ ఏర్పాటు చేస్తున్న వెపన్స్ సిస్టమ్స్ ఇంటిగ్రేషన్ యూనిట్ భూమి పూజ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. ఈ పరిశ్రమ వల్ల రానున్న మూడేళ్లలో దాదాపు 400 మందికి ఉపాధి లభిస్తుందని చెప్పారు. తెలంగాణలో ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాలు కోర్ రంగాలుగా ఉన్నాయని, ఈ రంగాల్లో అనేక ఎంఎస్ఎంఈ పరిశ్రమలు ఉన్నాయని పేర్కొన్నారు. బోయింగ్, ఎయిర్ బస్, సాఫ్రాన్, జీఈ ఏవియేషన్ వంటి సంస్థలకు హైదరాబాద్ నిలయంగా మారిందని వివరించారు. ఈ రంగంలో రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ అవార్డులను



# కార్మికనగరం కబ్జాల పర్వం

**మొదటిపేజీ తరువాయి**
విషయం తెలుసుకుని ఇదేంటని ప్రశ్నించిన సదరు యజమానిపై దాడి చేయగా,స్థానిక వన్ టౌన్ పోలీసులను బాధితుడు ఆశ్రయిస్తే ఆ ప్రత్యేక ముఠాకు చెందిన కొందరిపై కేసు సైతం నమోదైంది.

**ముఠా చర్యలు మొదలు, ప్రత్యేక ప్లాన్ అమలు..**
దీంతో సదరు ఆ ప్రత్యేక ముఠా యథావిదిగా అమలుచేసే తమ ప్రత్యేక వ్యూహాన్ని అమలు చేసింది. ఫేక్ డాక్యుమెంట్ల తయారీలో తలపండిన అదే ముఠాకు చెందిన ఓ సభ్యుడు, వారికి అనుకూలంగా ఉండే ఎస్సీ పేరుతో అదే స్థలానికి ఆనుకుని ఉన్న 383 గజాల ఓ ప్లాటులో తనకు భూమి ఉన్నట్లు ఓ రెడీమేడ్ డాక్యుమెంటు తయారు చేయించాడు. ఆ ఆయుధాన్ని వాడి కులం పేరుతో దూషించాడంటూ సదరు బాధితుడైన భూ యజమానిపైనే కౌంటర్ గా తప్పుడు ఫిర్యాధు చేయించారు. మాట విని ఎంతో కొంత తీసుకుని భూమిని వదిలేయకుంటే కేసు నమోదు చేయించి జెయిలుకు పంపిస్తామని బెదిరింపులకు గురిచేస్తున్నారు. దీంతో ఏంచేయాలో తోచక సదరు బాధితుడు న్యాయం కోసం ప్రముఖులందరినీ కలిసి తన గోడును వెళ్లబోసుకుంటున్నాడు. అంత నిస్సహాయతలో ఉన్న ఆ బాధితుడెవరు ? అతన్ని అంతగా భయబ్రాంతులకు గురిచేస్తున్న ఆ ప్రత్యేక ముఠా సభ్యులెవరు ? సదరు ఈ కబ్జాపర్వంలో ఎవరెవరి పాత్ర ఎంతా అనే పూర్తివివరాలు నినాదం తరువాతి సంచికలో..

## భీమవరం బరిలో
# జనసేనాని.?

**సీట్ల పంపకాలపై సుధీర్ఘ కసరత్తు**

అమరావతి :
మరో రెండు నెలల్లో ఏపీలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ క్రమంలోనే టీడీపీ-జనసేన కూటమి గెలుపు ధ్యేయంగా పక్కా ప్రణాళికలతో దూసుకుపోతున్నాయ్. ఇప్పటికే సీట్ల పంపకాల విషయంలో చంద్రబాబు, పవన్ మధ్య రెండు దఫాలుగా చర్చలు జరిగాయి. దాదాపుగా ఈ నెలాఖరున ఇరు పార్టీలు నియోజకవర్గాల వారీగా తమ అభ్యర్థులను ప్రకటించే అవకాశం ఉందని తెలుస్తోంది. త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మరోసారి ఎమ్మెల్యేగా భీమవరం నియోజకవర్గం నుంచి పోటీ చేసేందుకు సిద్దమవుతున్నట్టు ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో పార్టీ చీఫ్‌కు సొంత ఇంటిని వెతికే పనిలో పడ్డారట జనసేన నేతలు. స్థానిక సిట్టింగ్ ఎమ్మెల్యే పవన్ కళ్యాణ్ విషయంలో నాన్ లోకల్ అంటూ ప్రచారం చేస్తున్నట్టు సమాచారం. ప్రజల్లో ఆ భావన ఉండకుండా చేసేందుకు సొంత ఇంటిని ఏర్పర్చుకునేందుకు పవన్ కళ్యాణ్ చూస్తున్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే.. మంగళవారం నుంచి రెండు రోజుల పాటు పవన్ కళ్యాణ్ భీమవరంలోనే బస చేయనున్నారు. పొత్తులు, సీట్ల కేటాయింపుల నేపథ్యంలో నేతలకు దిశానిర్దేశం చేస్తారు పవన్ కళ్యాణ్. గత 2019 అసెంబ్లీ ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ రెండు నియోజకవర్గాల నుంచి పోటీ చేసిన విషయం తెలిసిందే. గాజువాక, భీమవరం నియోజకవర్గాల్లో పవన్ కళ్యాణ్ పోటీ చేయగా.. ఈ రెండు స్థానాల్లోనూ ఆయన ఓటమిపాలయ్యారు. అయితే ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ-జనసేన కూటమి పోటీ చేస్తోన్న నేపథ్యంలో కేవలం ఒక నియోజకవర్గం నుంచే పవన్ పోటీ చేయనున్నారట. అది కూడా భీమవరం నుంచేనని

# మరోసారి ఈడీ విచారణకు కేజ్రీవాల్ డుమ్మా

**న్యూఢిల్లీ:** మనీలాండరింగ్ సంబంధించిన ఎక్సైజ్ పాలసీ కేసుకు సంబంధించి ఢల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ముందు విచారణకు హాజరుకాబోరని (ఆప్) వర్గాలు సోమవారం తెలిపాయి. ఈడీ సమన్లు చట్టవిరుద్ధమని, సమన్ల చెల్లుబాటు అంశం ప్రస్తుతం కోర్టులో ఉందని ఆప్ పేర్కొంది.

# ఉత్పత్తుల గురించి ఉన్నది ఉన్నట్టు చెప్పే డిజిటల్ సామాజిక కార్యకర్త

న్యూఢిల్లీ: యూట్యూబ్‌లో వీడియోలు పెడితే ఎంత వస్తుంది? ఎవరికి ఎంత వస్తుందో తెలియదు కానీ. నితిష్ రాజ్‌పుత్ నెలకు 25 లక్షలు సంవత్సరానికి మూడు కోట్లు వస్తాయి. సామాజిక అంశాల పై విస్తృత సమాచారం అందిస్తూ అతడు చేసే వీడియోల వల్లే ఈ ఆదాయం. వ్యాపార వాణిజ్య సంస్థలు తమ బ్రాండ్ పేరు కోసం పెద్ద పెద్ద సెలబ్రిటీలతో ఎలా యాడ్స్ చేయిస్తాయో నితిష్ రాజ్‌పుట్ తన 30 నిమిషాల వీడియోలో వాటి గురించి వివరిస్తాడు. ఎలాగైతే ఆల్కహాల్ కంపెనీలు తమ బ్రాండ్ ప్రచారం కోసం మంచి నీళ్లు, మ్యూజిక్ సీడీలను తమ బ్రాండ్‌తో యాడ్స్ చేస్తాయో... పాన్ మసాలా కంపెనీలు కూడా అదే దారిలో సినిమా స్టార్స్‌ను పెట్టి లాఘవంగా 'ఇలాచీ', 'గులాబ్' అంటూ దొంగ యాడ్స్ చేస్తాయని వివరిస్తాడు. అమ్మేది మాత్రం పొగాకు ఉత్పత్తులనే అని తెలుపుతాడు. అంతేకాదు పొగాకు ఉత్పత్తుల్లో నేరుగా ప్రభుత్వం ఎలా భాగస్వామ్యం అయి ఉందో కూడా చెప్తాడు. ఇంత సవివరంగా మెయిన్ స్ట్రీమ్ మీడియా దాదాపుగా రాయదు. అందుకే నితిష్ రాజ్‌పుట్ వీడియోలకు అంత డిమాండ్.అన్ని వైపుల సమాచారంనితిష్ రాజ్‌పుట్ 2020లో తన పేరు మీద 'నితిష్ రాజ్‌పూట్ యూట్యూబ్ చానెల్'ను మొదలుపెట్టాడు. అందులో తనే మాట్లాడుతుంటాడు. ఏం మాట్లాడతాడు? ఒరిస్సాలో ట్రైన్ యాక్సిడెంట్‌కు కారణాలేమిటి? మణిపూర్‌లో ఏం జరుగుతోంది? ఖలిస్తాన్ ఉద్యమంలో వాస్తవం ఎంత? తాలిబన్‌లంటే ఎవరు? క్రెడిట్ కార్డ్స్‌లో మోసం ఎలా జరుగుతుంది... ఇలాంటి అంశాలతో వీడియోలు చేస్తాడు. అయితే ఇవి పైపైన చేసే వీడియోలు కాదు. దాదాపు పరిశోధనాత్మక జర్నలిజం స్థాయిలో ఉంటాయి.తీసుకున్న అంశంలో ఏదో ఒక పక్షం వహించకుండా అన్ని పక్షాల వైపు నుంచి సమాచారాన్ని రాసి పోస్ట్ చేస్తాడు. అంతే కాదు చరిత్రలో జరిగిపోయిన కొన్ని ఘటనలను కూడా వివరిస్తాడు. ఉదాహరణకు ఇజ్రాయిల్` పాలస్తీనాల మధ్య గొడవ. ఇలా ఒకటనేముంది మ్యూచువల్ ఫండ్స్ దగ్గరి నుంచి స్టాక్ మార్కెట్ పాఠాల వరకూ అన్నీ చెబుతాడు. అందుకే రెండేళ్ల కాలంలోనే అనూహ్యమైన విజయం సాధించాడు. ఉత్తరప్రదేశ్ కుర్రాడునితిష్ రాజ్‌పుట్ ఉత్తర ప్రదేశ్‌లోని సుల్తాన్‌పూర్ అనే చిన్న ఊళ్లో పుట్టాడు. ఇప్పుడు అతనికి 33 ఏళ్లు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో బి.టెక్. చేసి ఐ.టి. కంపెనీల్లో పని చేశాడు. కాని తనకంటూ ఒక సొంత అస్తిత్వం, ఆర్థిక అంతస్తు ఉండాలని ఆశించి 2020లో వీడియో చానల్ 



ప్రారంభించాడు. సగటు మనిషికి నిత్యం కనిపించే విషయాలే లోతుగా తెలియచేయడం అతడు ఎంచుకున్న ఫార్ములా.ఉదాహరణకు బిట్‌కాయిన్ కథా కమామిషు ఏమిటి అనే వీడియో చూస్తే దాని గురించి మనకు దాదాపుగా ఓ సమగ్ర అవగాహన వస్తుంది. ఎయిర్‌పోర్ట్‌లు ఎలా ఆదాయం గడిస్తాయి అనేది అతని మరో వీడియో. బాలీవుడ్‌లో భారీ సినిమాలు ఎ□`లాప్ అయినా డబ్బులెందుకు వస్తున్నాయి అనేది మరో వీడియో. స్పష్టంగా, డేటా విజువల్స్‌తో మంచి ఎడిటింగ్‌తో అతను ధారగా చెప్పుకుపోతాడు. 50 లక్షల ఫాలోయెర్లునితిష్ రాజ్‌పుట్ యూట్యూబ్ చానల్‌కు 35 లక్షల మంది సబ్‌స్క్రయిబర్లు ఉన్నారు. ఫేస్‌బుక్, ఇన్‌స్టా ఇవన్నీ కలిపి మొత్తం 50 లక్షల మంది అతణ్ణి ఫాలో అవుతున్నారు. నితిష్ రాజ్‌పుట్ యూట్యూబ్‌లో ఇప్పటి వరకూ చేసిన వీడియోలకు 25 కోట్ల వ్యూస్ వచ్చాయి. ఈ వీడియోల్లో యాడ్స్ ప్లే అవుతాయి కనుక యూట్యూబ్ నుంచి అలాగే ప్రాడెక్ట్స్ ప్రమోషన్ వల్ల నెలకు అతడు 25 లక్షలు సంపాదిస్తున్నాడు. సంవత్సరానికి 3 కోట్ల ఆదాయం గడిస్తున్నాడు. రెండేళ్లల్లో సాధించిన విజయం అంటే ఆశ్చర్యమే.

## మేడారం భక్తులకు
# టీఎస్ఆర్టీసీ బిగ్‌షాక్..
### బస్సుల్లో కోళ్లు, గొర్రెలకు ప్రవేశం లేదు



హైదరాబాద్ : మేడారం మహాజాతర వెళ్లే భక్తులకు టీఎస్ఆర్టీసీ షాక్ ఇచ్చింది. మేడారం బస్సుల్లో కోళ్లు, గొర్రెలు, మేకలకు ఎంట్రీ లేదని టీఎస్ఆర్టీసీ ఎండీ సజ్జనార్ స్పష్టం చేశారు. ఆర్టీసీ బస్సుల్లో మూగజీవాలను తీసుకురా కుండా భక్తులు సహకరించాలని సజ్జనార్ కోరారు. మేడారం జాతర నేపథ్యంలో సజ్జనార్ సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. భక్తులు ఆర్టీసీ సేవలను వినియోగించుకోవాలని కోరారు. మేడారం జాతర నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా 6వేలకు పైగా బస్సులను నడుపుతున్నట్లు చెప్పారు. మునుపెన్నడూ లేని విధంగా మహాలక్ష్మి పథకంలో భాగంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామన్నారు. ట్రాఫిక్‌ను దృష్టిలో ఉంచుకుని మేడారంలో 15 కిలోమీటర్ల మేర 48 క్యూ లైన్లు ఏర్పాట చేసినట్లు చెప్పారు. మేడారం జాతరలో 15వేల మంది సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారని చెప్పారు. ఆర్టీసీ సిబ్బంది ప్రయాణికుల పట్ల సేవాభావంతో వ్యవహరించాలని ఎండీ సజ్జనార్ సూచించారు. మేడారం జాతరకు వచ్చే భక్తులు కోళ్లు,గొర్రెలు, మేకలను అమ్మవార్లకు మొక్కులుగా సమర్పిస్తున్న విషయం విదితమే.

## ఆకతాయిలా ఆగడాలు! మహిళలపై లైంగిక దాడులు!
# భరోసా నివ్వని షీ టీంలు



**కొమరం భీం ఆసిఫాబాద్ ఫిబ్రవరి 19 (నినాదం న్యూస్):** కొమురం భీమ్ జిల్లా కేంద్రంలో శనివారం రోజు రాత్రి నడిరోడ్డులో మహిళ పై జరిగిన లైంగిక దాడి కలకలం సృష్టించింది. వివరాల్లోకి వెళితే ఆసిఫాబాద్ జిల్లాకేంద్రంలోని ఓ ఫాన్సీ షాపులో పనిచేస్తున్న మహిళ, శనివారం రోజున తన విధులు ముగించుకొని ఇంటికి వెళ్తుండగా, మార్గమధ్యలో మద్యం మత్తులో కొందరు యువకులు ,ఆ మహిళపై లైంగిక దాడికి ప్రయత్నించారు. జన సంచారం ఉండే చోటునే రాత్రి 8:30 గంటల సమయంలో మద్యం బాటిల్ పట్టుకొని అటుగ వెళ్తున్న మహిళపై అగ్రైత్యానికి ఒడిగట్టారు. ఆ మహిళ కేకలు వేయడంతో ఆకతాయిలు అక్కడి నుంచి పారిపోయారు. భయపడి పోయిన మహి ళ జరిగిన విషయం తన తల్లికి తెలియజేసింది. మరుసటి రోజు ఈ విషయాన్ని ఫాన్సీ షాప్ యజమానికి తెలియజేయగా, బ్లూ కోల్ట్ పోలీసులకు సమాచారం ఇచ్చాడు. బ్లూకోల్టు పోలీసులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని సూచించారు. తమ ఫోన్ నెంబర్ ఆ మహిళకు, ఇచ్చి ఆకతాయిలు వెంటపడితే ఫోన్ చేయాలని తెలిపి చేతులు దులుపుకున్నారు, జరిగిన సంఘటనలు పలు పత్రికలలో రావడంతో, పోలీసులు ఆ మహిళను ,ఫ్యాన్సీ షాప్ యజమానిని పోలీస్ స్టేషన్కు పిలిపించుకొని వివరాలు సేకరించారు. పలువురు అనుమానితులను పిలిపించి విచారిస్తున్నారు.కాగా శనివారం రోజున, షి టీంల నేతృత్వంలో ,జిల్లా ఎస్పీ సురేష్ కుమార్ అధ్వ ర్యంలో జిల్లా కేంద్రంలో భరోసా సెంటర్ ను ప్రారంభించారు. ప్రారంభించిన కొద్ది గంటలలోనే ఈ సంఘటన జరగడం గమనార్హం.యువతులు,మహిళలు,బాలికలు ,పిల్లలపై ఆకతాయిలు ఎవరైనా ఇబ్బందులకు గురి చేస్తే ,లైంగిక దాడులకు పాల్పడితే, నిర్భయంగా తమని సంప్రదించాలని ప్రకటనలు చేస్తున్న,వాస్తవానికి, పట్టణంలో ఏలాంటి గస్తీ నిర్వహించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. పట్టణంలో ఆకతాయిలు ఆగడాలు పెచ్చుమిరితున్న ,పోలీసులు ఏలాంటి,పోలీసింగ్ కార్యక్రమాలు లేకపోవడంతో, ఆకతాయిలు బైక్లపై తిరుగుతూ,యువతులను, మహిళలను, విద్యార్థినిలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపణలు వెలువడు తున్నాయి. రాష్ట్ర ఉన్నత న్యాస్థానం , పోలీసుల పనితీరుపై చురకలు అంటిస్తు,ఎవరు కూడా సరదాకు, పోలీస్ స్టేషన్ కు రా రని చెబుతూ, మహిళల పట్ల పోలీసుల తీరు మర్చుకోవలని సూచిస్తూ, ఘాటైన వ్యాఖ్యలు చేసిన పోలీసుల పనితీరులో ఎలాంటి మార్పు రావడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.పోలీస్ స్టేషన్ వెళ్లి పిర్యాదు చేయ లంటేనే, అనవసర ఇబ్బందులు పడా ల్సివస్తుందని, పట్టణంలో ఆకతా యిల వలన ఎన్ని ఇబ్బందులు ఎదురైనా మౌనంగానే ఉంటూ,తమ కుటుంబ సభ్యులకు తెలియజేస్తున్నారు, కానీ వారు పోలీస్ స్టేషన్కు రావడానికి సుముకుత చూపడం లేదు. షి టీంలు, భరోసా సెంటర్లు ఎన్ని ఏర్పాటు చేసిన ఉపయోగం లేదని, పట్టణంలో విచ్చలవిడిగా బెల్ట్ షాప్లు ఉండడంతో, ఎక్కడ పడితే, అక్కడ మందుబాబులు వీరంగం సృష్టిస్తున్నారు. ఏదైనా సంఘటన జరిగితేనె పోలీసులు స్పందిస్తున్నారు. ముందస్తు చర్యలు,లేకపోవడంతో ఆకతాయిలు చెలరేగిపోతున్నారు. చాలా మంది పరువు పోతుందని పోలీస్ స్టేషన్ లో పిర్యాదులు చేయకపోవడంతో, ఆకతాయిల ఆగడాలు అరికట్టలే కపోతున్నారు. జరిగిన సంఘటన పలు పత్రికలలో రావడంతోనే పోలీసులు స్పందించి విచారణ ప్రారంభించారు.

## శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు బెదిరింపు మెయిల్స్..

హైదరాబాద్:శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు బెదిరింపు మెయిల్స్ పంపుతున్న నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు.నిందితుడిని బెంగళూరుకు చెందిన వైభవ్ తివారీగా గుర్తించారు. విమానాల్లో హైజాకర్లు వచ్చారని గతంలో రెండు సార్లు శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు మెయిల్స్ పంపాడు నిందితుడు. ఆ మెయిల్స్ కారణంగా పోలీసులు తనిఖీలు చేపట్టారు. మెయిల్స్ నకిలీవి అని తేలడంతో కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. బెంగ ళూరులో వైభవన్‌ను అరెస్టు చేశారు. కరోనా కారణంగా ఐటీ ఉద్యోగం పోయిడిప్రెషన్‌లోఉండి మెయిల్స్ పంపానని వైభవ్ పోలీసులకు తెలిపాడు.

**డాక్యుమెంట్ పోయినది**

★ నేను చింతలపాణి కమల భర్త రమణా రెడ్డి, నివాసం: అమెరికా, నా యొక్క ఆస్తికి జి.పి.ఎ. హోల్డర్ అయిన తక్కళ్ళపల్లి రమేష్ తండ్రి మధుసూధన్‌రావు, నివాసం: 1-1-845, ఫాతిమా నగర్, ఖాజీపేట, హన్మకొండ జిల్లా వారు నా యొక్క స్థలం కోమటిపల్లి గ్రా॥, భీమారం, హసన్‌పర్తిలోని సర్వే నెం. 516/1లో గల 500 చ॥గ॥ల రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం. 852/1985 తీసుకొని తేది: 16-12-2023న ఫాతిమా నగర్ నుండి ఖాజీపేటకు బైక్‌పై ప్రయాణిస్తున్నపుడు పోయినవి. దొరికినచో ఈ క్రింది నెంబర్‌కి ఫోన్ చేయగలరు. సంప్ర: 9908770008.

**HFS | Hiranandani Financial Services**

**హీరనందని ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్**

రిజిస్టర్డ్ ఆఫీస్: 514, దలామల్ టవర్స్, 211 ఫ్రీ ప్రెస్ జర్నల్ మార్గ్, నారీమన్ పాయింట్, ముంబయి-400021, మహారాష్ట్ర
కార్పొరేట్ ఆఫీస్: 9వ అంతస్తు, సిగ్మ టవర్స్, హీరనందని బిజినెస్ పార్క్, టెక్నాలజీ స్ట్రీట్, పోవై, ముంబయి-400076, మహారాష్ట్ర
ఇ-మెయిల్: wecare@hfs.in, వెబ్‌సైట్: www.hfs.in, టెలిఫోన్ నెం. 022-25763623. CIN NO.: U65999MH2017PTC291060

**అనుబంధము-4 స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్, యాక్ట్ 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ హీరనందని ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ (ఇకపై హెచ్ఎఫ్ఎస్‌గా రెఫర్ చేయబడుతుంది) వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారము ఋణగ్రహీత(లు)/హామీదారు(లు)లను క్రింద నోటీసులో తెలిపిన ఋణము మొత్తమును నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా బకాయి మొత్తం తిరిగి చెల్లించమని కోరడమైనది. సదరు ఋణగ్రహీత బకాయి మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనిచూ ఈ క్రింది సంతకముదారు క్రింద తెలిపిన ఆస్తిని స్వాధీనం చేసుకోవడమైనదని ఋణగ్రహీతలు/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటలో లభ్యత నందు గల సమయమునకు సంబంధించి చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8) క్రింద నిబంధలను గమనించవలసిందిగా ఋణగ్రహీతల దృష్టికి తేవడమైనది. కావున ప్రత్యేకించి ఋణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదని ఒక వేళ జరిపినట్లయితే హెచ్ఎఫ్ఎస్‌కు చెందిన మొత్తము మరియు దానిపై వడ్డీ క్రింద వర్తించును.

| క్ర. సం. | ఋణ ఖాతా నెం. & ఋణగ్రహీత/సహ-ఋణగ్రహీతలు పేరు మరియు చిరునామా | సెక్యూర్డ్ ఆస్తులు/తనఖా ఆస్తి వివరణ | డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం | స్వాధీనతా తేదీ |
|---|---|---|---|---|
| 1 | ఋణ ఖాతా యొక్క కస్టమర్ ఐడి 22496<br>ఋణఖాతా నెం: 4375066101006351<br>1. శ్రీ లక్ష్మీ నర్సింహ డైరీ ఫామ్ (ఋణగ్రహీత & సహ-ఋణగ్రహీత)<br>చిరునామా: సర్వే నెం. 252, ప్రభుత్వ స్కూల్ దగ్గర, చౌటుప్పల్ మం॥, నల్గొండ, పెద్దకొండూర్, తెలంగాణ, ఇండియా- 508252. మరియు సర్వే నెం. 9, భీమన్‌పల్లి గ్రా॥, పోచంపల్లి, యాదాద్రి భువనగిరి, నల్గొండ, పెద్దకొండూర్, తెలంగాణ, ఇండియా-508284.<br>2. మోరె నర్సింహ (సహ-ఋణగ్రహీత), 3. మోరె ఐలగమ్మ (సహ-ఋణగ్రహీత), 4. మోరె లింగ స్వామి (సహ-ఋణగ్రహీత)<br>చిరునామా: (క్ర.సం. 2 నుండి 4): ఇ.నెం. 2-21, ప్రభుత్వ స్కూల్ దగ్గర, చౌటుప్పల్ మం॥, నల్గొండ, పెద్దకొండూర్, తెలంగాణ, ఇండియా- 508252. | తెలంగాణ రాష్ట్రం, యాదాద్రి భువనగిరి, చౌటుప్పల్ మం॥, హెచ్/ఓ. చిన్న కొండూర్ రెవెన్యూ గ్రా॥, పెద్ద కొండూర్ గ్రా॥ వద్ద సర్వే నెం. 102లో 164.00 చ॥గ॥ల విస్తీర్ణము లేదా 137.10 చ॥మీ॥లకు సమానమైన స్థలంలో నిర్మించబడిన ఇ.నెం. 2-21 స్థలంతో సహా యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: మోరె కిష్టయ్య ప్లాట్, దక్షిణం: షెరిల్ల నుండి మసీద్‌గూడెం రోడ్డు, తూర్పు: 12'-0" వెడల్పు రోడ్డు, పడమర: జక్కిడి బుచ్చిరెడ్డి ఇల్లు. | 30.10.2023 & రూ. 20,01,471/- (రూపాయలు ఇరవై లక్షల ఒక వెయ్యి నాలుగు వందల డెబ్బై ఒక్కటి మాత్రమే) | 15.02.2024 |

తేది: 20.02.2024
ప్రదేశం: యాదాద్రి భువనగిరి, తెలంగాణ

సం/-
అధీకృత అధికారి
హీరనందని ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్

## నూతన ప్రభుత్వం అంగన్వాడి, ఆయాల సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలి

### పెండింగ్ లో ఉన్న 3 నెలల వేతనాలు, 6 నెలల స్కూల్ కిరాయి ని కార్మికుల ఖాతాలో జమాచెయ్యాలి - కె. ఉన్నీకృష్ణన్ సీఐటీయూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కోశాధికారి కె ఉన్నికృష్ణ

**కాప్రా, ఫిబ్రవరి19(నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్రం లోని అంగన్వాడీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం 2023 వ సం" సెప్టెంబర్ 11 వ తేదీ నుండి అక్టోబర్ 4వ తేదీ వరకు 24 రోజులు రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె చేయడం జరిగిందని 4/1 2023 అంగన్వాడీ జేఏసీ సిఐటియు, ఏఐటియుసి రాష్ట్ర నాయకత్వంతో నాటి ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు, ఐసిడిఎస్ మంత్రి సత్యవతి రాథోడ్ లతో చర్చలు జరిగాయి. పర్మినెంట్ బెనిఫిట్స్ అంగన్వాడి టీచర్లకు రెండు లక్షల ఆయాలకు ఒక లక్ష ఆసరా పెన్షన్ చెల్లిస్తామని, 65 సంవత్సరాలు లోపు రిటైర్మెంట్ అంగన్వాడీ టీచర్లకు ఆయాలకు పిఆర్ఎస్ వర్తింప చేస్తామని, తెలంగాణ రాష్ట్రం రెండవ పిఆర్సిలో ప్రభుత్వోద్యోగులకు ప్రకటించిన 5% ఐఆర్ అంగన్వాడీ ఉద్యోగులకు వర్తింప చేస్తామని, మినీ అంగన్వాడీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా సెలవు ఆన్ లైన్ ఒకే యాప్ ఉండే విధంగా చేస్తామని మిగిలిన సమస్యలపై వాటిని ఐసిడిఎస్ మంత్రి సత్యవతి రాథోడ్ సమక్షంలో చర్చలు జరిపి పరిష్కరిస్తామని తెలపడం జరిగిందని సీఐటీయూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కోశాధికారి కె ఉన్ని కృష్ణ అన్నారు. పిఆర్సి ప్రకటించే సందర్భంలో వేతనాలు పెంచుతామని స్పష్టంగా హామీఇచ్చారని, మంత్రులు ఇచ్చిన హామీ ప్రకారం అంగన్వాడి ఉద్యోగులు చేస్తున్న నిరవధిక సమ్మె 2023 అక్టోబర్ 4న విరమించడం జరిగిందని తెలిపారు. నూతనంగా ఏర్పడ్డ ప్రభుత్వము మా సమస్యలు పరిష్కారం చేస్తుందని అనుకున్నాము కానీ 3 నెలలు అవుతుంది కానీ ఇప్పటివరకు జీతాలు 6 నెలల నుండి స్కూల్ కిరాయి ఇవ్వలేదని, జీవనం కొనసాగించాలంటే చాలా ఇబ్బందిగా ఉన్నదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇకనైనా ఆలోచించి మా ఖాతాల్లో డబ్బులు వెంటనే వేయాలని డిమాండ్ చేశారు. పదవ తరగతి చదివిన ఆయాలకు టీచర్ పోస్టులు భర్తీ చేయాలని మే నెలలో ఎండాకాలం సెలవులు ఇవ్వాలని, పీఎఫ్, ఈఎస్ఐ ఉద్యోగ భద్రత కల్పించాలని అంగన్వాడీల సమస్యలను పరిష్కారం చేయాలని కోరుతున్నామన్నారు. కనీస వేతనం 26వేల రూపాయలు ఇచ్చి, నూతన ప్రభుత్వం అంగన్వాడి టీచర్లు, ఆయాల సమస్యలను పరిష్కరించే విధంగా చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు.



**IN THE COURT OF THE HON'BLE II ADDL JUNIOR CIVIL JUDGE, MEDCHAL MALKAJGIRI DISTRICT :: KUSHAIGUDA**
**O.S.No. 129 OF 2024**

**Between:**
Francis Lawrence & another
...**Plaintiffs**
And
The Tahsildhar Cum MRO, Keesara & Others ...**Defendants**

Where as the above named plaintiffs are the legal heirs of deceased Anthony Francis, S/o. S.T. Anthony, No. 10, Akkiamma Layout, Kullappa Circle, Kammanahalli, Bangalore has made the application for their declaration plaintiffs as children of deceased Anthony Francis and also to declare the petitioners as the absolute owners of the property bearing plot no. 311 admeasuring 200 Sq Yards in Survey No. 286, 287 situated at Rampally Village, Nagaram Municipality, Medchal Malkajgiri District bounded by: North: Plot No. 310, South: Plot No. 654, East: Plot No. 628, West: Plot No. 630. The case is posted on 06-03-2024, any person having any interest in said person and the property of the said deceased can appear before the Hon'ble Court in person or through his/their counsel

(By Order of the Court)
**E Varun Kumar,**
Advocate
H.No. 6-1-65, Rampally Vil,
Nagaram Municipality,
Medchal-Malkajgiri Dist.-501301.
Phone: 9985487585.

**IN THE COURT OF THE HON'BLE I ADDITIONAL JUNIOR CIVIL JUDGE- CUM I ADDITIONAL METROPOLITAN MAGISTRATE. MEDCHAL-MALKAJGIRI DISTRICT AT :: KUSHAIGUDA**
**O.S.NO 16 OF 2024**

Between:
**1. J.Bal Reddy,** S/o. Late.J.Anji Reddy, Aged about 41 years, Occ: Business,
**2. J.Bhagya,** D/o. Late. J.Anji Reddy Aged about 39 years, Occ: Housewife,
**3. J.Ram Reddy** S/o. Late. J.Anji Reddy Aged about 32 years, Occ: Business,
All the above No.1 to 3 are R/o. H.No.2-2-87, Pedda Cherla Pally, Near Ramalayam, Ghatkesar, Medchal-Malkajgiri District.
....Plaintiffs
And
1. The Tahsildar Kapra Mandal, Medchal-Malkajgiri District.
2. All Concerned.
...Defendants

Sir/Madam
Please take a notice that Plaintiffs are filed the above suit to declare the Plaintiffs as Legal heir of Late J.Amrutha during her life time the deceased Late J.Amrutha left the property i.e., all that Plot No.83, South Part in Sy.No.189 & 190, admeasuring 200 Sq.Yds or 165.25 Sq.Mtrs Situated at Block No.2,Old Village, Cherlapally Village, Kapra Mandal, Under GHMC Kapra Circle, Medchal-Malkajgiri District.Therefore, all concerned are hereby informed that the above suit is coming up for appearance/objections if any to be filed in the above suit to declare the Plaintiffs as legal heir of Late J.Amrutha to the above said property. Should anybody have any objections whatsoever they may do so by appearing either in person or through an advocate on **05-03-2024 at 10.30 AM** before the above-mentioned court failing which the matter will be decided as per law.
**// By Order of the Hon'ble Court //**
**D.NARENDER GOUD**
**Advocate**
**H.No. 1-8-58/1, Above Swiss Castle Bakers, First Floor, North Kamala Nagar, Ecil-500062**
**Ph.No.8978832224.**

# పెద్దపల్లి ఎమ్మెల్యే సహకారంతో క్రీడలకు పూర్వవైభవం

### జెడ్పిటిసి మినుపాల స్వరూప ప్రకాష్ రావు - సుల్తానాబాద్ మినీ స్టేడియంలో ప్రారంభమైన ఖేలో ఇండియా ఖో ఖో సెంటర్ ప్రారంభం - 5 ఏళ్లపాటు కొనసాగనున్న ఖోఖో శిక్షణ



**సుల్తానాబాద్, ఫిబ్రవరి 19 (నినాదం న్యూస్):** పెద్దపల్లి ఎమ్మెల్యే సహకారంతో క్రీడలకు పూర్వ వైభవం తీసుకొస్తామని జెడ్పిటిసి మినుపాల స్వ రూప ప్రకాష్ రావు స్పష్టం చేశారు.ఈ మేరకు తె లంగాణ రాష్ట్రంలో కో కో క్రీడకు కంచు కోట అ యిన పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ ఖో ఖో క్రీడకు పూర్వ వైభవం రానుంది. కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా అత్యంత ప్రతిష్టాత్మకం గా లో ఖేలో ఇండియా పథకాన్ని అమలు చేస్తుండగా ఈ ప థకంలో భాగంగా ఆయా జిల్లాల్లో పలు క్రీడల్లో ఖేలో ఇండియా సెంటర్లను మంజూరు చేయగా సుల్తానాబాద్ ఖోఖో ఖేలో ఇండియా సెంటర్ను మంజూరు చేసింది. సోమవారం సెంటర్ ప్రారం భోత్సవ కార్యక్రమంలో మార్కెండెయ కాలనీ లోని తెలంగాణ గ్రామీణా క్రీడా ప్రాంగణంలో అ ధికారులు, ప్రజాప్రతినిధులు సీనియర్ క్రీడా కారుల సమక్షంలో అట్ట హాసంగా ప్రారంభమైం ది. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతి థిగా హాజరైన జిల్లా యువజన క్రీడా శాఖాధికారి ఎ. సురేష్ హజ్రై మాట్లాడుతూ ఖేలో ఇండియా ఖోఖో సెంటర్ సుల్తానాబాద్ ఖ్యాతి దేశవ్యాప్త మైందన్నారు. ఈ సెంటర్ 5 ఏళ్ళ పాటు కొనసా గుతుందనీ ప్రతి రోజు ఉదయం,సాయంత్రం ఖో ఖో శిక్షణ జరుగుతుందన్నారు. సుల్తానాబాద్ చెందిన భారత ఖోఖో జట్టు మాజీ క్రీడాకారుడు గెల్లు మదుకర్ యాదవ్ ఆధ్వర్యంలో చిన్నారు లకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.శిక్షణ పొం దిన క్రీడాకారులకు క్రీడా సౌకర్యాలను పథకంలో భాగంగా అందించనున్నట్లు తెలిపారు. ఈ అవ కాశాన్ని పెద్దపల్లి జిల్లాకు చెందిన ఖోఖో క్రీడాకా రులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. జడ్పీ టీసీ మినుపాల స్వరూప ప్రకాష్ రావు మాట్లా డుతూ సుల్తానాబాద్ మిని స్టేడియంలో మౌళిక వసతులు కల్పించేందుకు స్థానిక ఎమ్మెల్యే చింత కుంట విజయరమ ణరావు సహకారంతో సమ స్యలు పరిష్కరించడమేలక్ష్యమని అన్నారు. ఖో ఖో సెంటర్ సుల్తానాబాద్ కు రావడం గర్వంగా ఉందని అన్నారు. అనంతరం అతిథులందరూ ఖో ఖో కోర్టులో కొబ్బరి కాయలకు కొట్టి సెంటర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ సీనీ యర్ ఖోఖో క్రీడాకారులు కాసేపు ఖోఖో అడి ఆక ట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ము స్త్యాల రవీందర్,గాజుల రాజమల్లు,సాయిరి మ హేందర్, దన్నాయక్ దామోదర్రావు,బిరుదు కృ ష్ణ ,అంతటి శంకరయ్య, దాసరి రమేష్, ముస్తా ఫా, బి.రవిందర్,యండి యూనస్పా షా,పాక మ హేష్ కుమార్ కిషోర్,అమిరిశెట్టి తిరుపతి, సిలి వెరి మహేందర్,సురేందర్,వేగోళం అబ్బయ్యా గౌ డ్, సత్యం,ఖో ఖో సెంటర్ కోచ్ గెల్లు మధుకర్ యాదవ్, సీనియర్ క్రీడాకారులు, చిన్నారులు త ల్లిదండ్రులు పాల్గొన్నారు.



## వనదేవతలను దర్శించుకున్న డీజీపీ రవిగుప్తా..



**మేడారం (నినాదం న్యూస్) :** మేడారంలో గిరిజన దేవతలను రాష్ట్ర డీజీపీ రవిగుప్తా, అడిషనల్ డీజీపీ శివధర్‌రెడ్డి దర్శించుకున్నారు. సమ్మక్క -సారలమ్మ అమ్మవార్ల జాతర సందర్భంగా సోమవారం గద్దెల వద్ద అమ్మవార్లను దర్శించుకొని మొక్కులు చెల్లించారు. అనంతరం నోడల్ అధికారులతో సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసియా ఖండంలోనే అతిపెద్ద ఆదివాసి జాతర సమ్మక్క-సారలమ్మ జాతర అని తెలిపారు. రెండు కోట్లకుపైగా భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున రాబోవు నాలుగు రోజులు జాతర నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలన్నారు. సిబ్బందికి డ్యూటీ పాయింట్ల వద్ద సరైన అవగాహన కల్పించాలని సూచించారు. ముఖ్యంగా ట్రాఫిక్ నిర్వహణ జాతర నిర్వహణలో తొలి ప్రాధాన్యం ఉంటుందని, దానికి అనుగుణంగా సిబ్బందిని కేటాయించి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సిబ్బందికి అధికారులు అవగాహన కల్పించాలని చెప్పారు. డీజీపీ వెంట ములుగు జిల్లా ఎస్పీ శబరీష్, వికారాబాద్ ఎస్పీ కోటిరెడ్డి, ఆదిలాబాద్ ఎస్పీ గౌష్ ఆలం, ఇతర అధికారులు ఉన్నారు.

## రాజీవ్ స్మారక ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం



**చౌటుప్పల్ ఫిబ్రవరి 19(నినాదం న్యూస్) :** రాజీవ్ స్మారక ఫౌండేషన్ ట్రస్ట్ చైర్మన్ డా, రావుల మాధవరెడ్డి సహకారంతో స్వాములవారి లింగోటం గ్రామానికి చెందిన జెల్ల సూర్యనారాయణ కు 15 వేల రూపాయలు ట్రస్ట్ కార్యదర్శి ఎంఏ ఖయ్యుం నల్ల నరసింహ అందజేశారు.జెల్లా సూర్యనారాయణ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుండగా ఈ ఆర్థిక సహాయం అందించారు. ఖయ్యూం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కార్యకర్తలకు అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య, సింగిల్ విండో వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్య గౌడ్,గంగాపురం గంగాధర్, దేవాలయ కమిటీ చైర్మన్ కుర్నాల వెంకటేష్ గ్రామ శాఖ అధ్యక్షులు చేవెల్లి శివకృష్ణ, మండల కార్యదర్శి ఎర్ర విక్రమ్ గౌడ్, యూత్ అధ్యక్షుడు ఢిల్లీ నాగరాజు రెడ్డి, సీనియర్ నాయకులు కందగట్ల చరణ్, తుడిమిల్ల సత్యనారాయణ, దేవరకొండ శ్రీకాంత్ చొప్పరి జనార్ధన్ పాల్గొన్నారు.

# కౌన్సిల్ సమావేశంలో మల్కాజిగిరి సమస్యలను లేవనెత్తిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

### పలు సమస్యలను మేయర్, కమిషనర్‌ల దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే





**మల్కాజిగిరి, ఫిబ్రవరి 19(నినాదం న్యూస్):** హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పాల్గొని నియోజకవర్గ పరిధిలోని పలు ప్రజా సమస్యలను లేవనెత్తి, మేయర్, కమిషనర్ ల దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కన్వర్జెషన్ మీటింగ్ పెట్టడం లేదని, బడ్జెట్ శాంక్షన్ అయి ఉండి పనులను చేపట్టలేకపోతున్నా మన్నారు. సఫిల్ గూడ లేక్ పైన ఎస్టిపి వద్ద నీళ్ళను ఎస్టిపి లోకి మళ్ళించే ప్రదేశంలో విలువైన షీల్టు ను ఎవరు తొలగిస్తారని, ఇన్ఫ్రాస్ట్రక్చర్ కాలనీలలో మౌలిక వసతులు రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, సరిపడా లేనప్పుడు, మల్టీ స్టోరుడ్ బిల్డింగ్ లకు అనుమతులు ఎలా ఇస్తారని, స్వచ్ఛభారత్ పారిశుద్ధ్య నిర్వహణకి సరిపడా కార్మికులను కేటాయించాలన్నారు. కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లింపు పై జిహెచ్ఎంసి లో పెద్ద కాంట్రాక్టర్ కి మాత్రమే బిల్లులు వస్తున్నాయని, చిన్న కాంట్రాక్టర్లకు పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. బడ్జెట్ కేటాయింపులు అన్ని ప్రాంతాలకు సమన్యాయం చేకూరే విధంగా ఏర్పాటు చేయాలని మేయర్ దృష్టికి పలు సమస్యలను తీసుకువెళ్లారు.

## ఎన్నికల బాండ్ల విధానం వెనక ఎజెండా!

సంపాదకీయం

సుప్రీంకోర్టు తీర్పు తరువాత ఎన్నికల బాండ్ల విధానంపై దేశంలో చర్చ మరింత లోతుగా సాగుతోంది. దీని వెనక బిజెపి, దాని మాతృసంస్థ ఆర్ఎస్ఎస్ రహస్య ఎజెండా ఉందని పలువురు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. సంపన్న కార్పొరేట్ కంపెనీల నుండి పెద్ద ఎత్తున విరాళాలు సేకరించి ఎన్నికల వ్యవస్థను తమకు అనుకూలంగా మలచుకోవడం, తమ కార్యక్రమాలకు పెద్ద ఎత్తున ధనాన్ని పోగు చేయడం అనే ఎజెండాలో భాగమే ఎన్నికల బాండ్ల వ్యవస్థ. పన్నులు ఎగ్గొట్టి, బ్యాంకులను దివాళా తీయిస్తున్న ఈ కార్పొరేట్ కంపెనీలు అధికారంలో ఉన్న పార్టీకి విరాళాలు ఊరికే ఇవ్వవు. ఇచ్చిపుచ్చుకునే విధానం ఇది. కావాలనే ఈ కంపెనీలకు దోచిపెడితే అందులో కొంత అధికార పార్టీలకు దానం చేస్తారు. అందుకే సుప్రీంకోర్టు ఎన్నికల బాండ్ల విధానం క్విడ్‌ప్రోకోకు దారితీస్తుందని వాఖ్యానించింది. ప్రస్తుతం దేశంలో నెలకొన్న రాజకీయ పరిస్థితులను సుప్రీం తీర్పు ప్రతిబింబించింది. 2018 నుండి ఎన్నికల బాండ్ల ద్వారా జాతీయ, ప్రాంతీయ పార్టీలకు రూ.16,437 కోట్ల విరాళాలు అందగా, అందులో రూ.10,117 కోట్లు బిజెపి ఖాతాలోకి వెళ్ళాయంటే ఈ విధానం ఎవరి కోసం వచ్చిందో అర్థమవుతుంది. ఇప్పటి వరకు విక్రయించిన ఎన్నికల బాండ్ల వివరాలను మార్చి 6వ తేదీ నాటికి ఎన్నికల కమిషన్‌కు అందజేయాలని, ఎవరు, ఏ పార్టీకి ఎంత మొత్తంలో జమ చేశారనే వివరాలు మార్చి 13 నాటికి బహిరంగంగా ఉంచాలని ఎన్నికల సంఘాన్ని కోర్టు ఆదేశించింది. ఈ ఆదేశం అమలయితే పాలక బిజెపి లోగుట్టు మరింత రట్టు అవుతుంది. దేశంలోని రాజకీయ పార్టీలకు విరాళాలు అందించేందుకు 2017-18 బ్జడెట్‌లో అప్పటి ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ ఈ పథకాన్ని ప్రవేశపెట్టారు.

2018 మార్చి 1 నుండి 10 వరకు మొదటి విడత బాండ్ల అమ్మకాలు ప్రారంభమయ్యాయి. జూన్ 29 నుండి ఇది పూర్తిస్థాయిలో అమలులోకి వచ్చింది. స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా వెయ్యి రూపాయల నుండి కోటి విలువ చేసే బాండ్లను విడుదల చేస్తుంది. ఎవరైనా ఈ బాండ్లను ఎంత మొత్తంలోనైనా కొని తమకు ఇష్టమైన పార్టీకి అందించవచ్చు. రిప్రజెంటేటివ్ ఆఫ్ పీపుల్స్ యాక్ట్ ప్రకారం నమోదైన రాజకీయ పార్టీలు ఈ బాండ్ల నుండి విరాళాలు పొందవచ్చు. ఈ బాండ్లను ప్రతి సంవత్సరం జనవరి, ఏప్రిల్, జులై, అక్టోబర్ నెలల్లో విడుదల చేస్తారు. లోక్‌సభ ఎన్నికల సమయంలో మరో 30 రోజులు అదనంగా అందుబాటులో ఉంచుతారు. ఈ ఏడు సంవత్సరాల్లో 30 సార్లు 28 వేల బాండ్లను విడుదల చేశారు. వాటి మొత్తం విలువ రూ.16,437 కోట్లు.తమకు ఇష్టమైన పార్టీకి నేరుగా విరాళం ఇవ్వొచ్చు కదా. ఈ బాండ్లను కొనడం, ఇవ్వడం ఎందుకనే సందేహం వస్తుంది. ఎవరి నుండి ఎంత మొత్తం విరాళాలు అందాయో ఆ వ్యక్తులు, సంస్థల పేర్లు ఎన్నికల సంఘానికి రాజకీయ పార్టీలు తెలిపే విధానం గతంలో వుండేది. దీనివల్ల పారదర్శకత లోపించిందని, అందుకు ఎన్నికల బాండ్లు పరిష్కారమని బిజెపి వాదించింది. అయితే ఈ విధానం ప్రకారం కొన్నవారి పేర్లు, తీసుకున్న పార్టీల పేర్లు ఎక్కడ నమోదు కావు. నల్లడబ్బును వెలికితీయడానికి రూ.500 నోట్లు రద్దు చేసి రూ.2,000 నోట్లను ప్రవేశపెట్టడం, పారదర్శకత చాటున ఎలక్టోరల్ బాండ్లు తెచ్చి రూ. వేల కోట్లను తమ ఖాతాల్లో వేసుకోవడం దీని ఉద్దేశం. ఎన్నికల బాండ్ల ప్రవాహానికి ఏ ఆటంకాలు లేకుండా ఉండేందుకు అనేక చట్టాలకు సవరణలు చేశారు.ఉదా: కంపెనీలు తమ రాజకీయ విరాళాల వివరాలను బ్యాలెన్స్ షీట్‌లో రాయాల్సిన అవసరం లేకుండా కంపెనీల చట్టానికి 2013లో సవరణలు తెచ్చింది. విదేశీ సంస్థలు కూడా విరాళాలు అందించేందుకు వీలుగా ఎఫ్‌సిఆర్ఎ చట్టానికి సవరణలు చేసింది. ఈ ఎన్నికల బాండ్ల పథకం అమలు కావాలంటే పార్లమెంట్ ఆమోదం కావాలి. రాజ్యసభలో బిజెపి కి పూర్తి మెజారిటీ లేదు. అందుకోసం దొడ్డిదారిన ఈ పథకాన్ని బ్జడెట్‌లో మనీ బిల్‌గా పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి రాజ్యసభ ఆమోదం అవసరం లేకుండా ఆమోదించుకున్నారు. సేవా దృక్పథంతో నడిచే అనేక స్వచ్ఛంద సంస్థలు బిజెపి పాలనా కాలంలో మూతబడ్డాయి. ఈ సంస్థలపై తనిఖీలు, వేధింపులు, దుష్ప్రచారాలు పెరిగాయి. ఇప్పటి వరకు అమ్మిన ఎన్నికల బాండ్లలో కోటి రూపాయల విలువ చేసే బాండ్లు 54 శాతం, పది లక్షల బాండ్లు 41 శాతంగా ఉన్నాయి. ఇందులో అత్యధికం బిజెపి ఖాతాలోకి చేరాయి. అధికారంలో ఎవరుంటే వారి ఖాతాల్లోకి ఈ ఎన్నికల బాండ్లు వెళతాయి. మన రాష్ట్రంలో తెలుగుదేశం, వైసిపిలకు అందిన ఈ విరాళాలు అధికారాన్ని బట్టి అందాయి. ఇక, ఈ విదానం ప్రజాస్వామ్యాన్ని కూడా ప్రమాదంలో పడేసింది. ప్రజాస్వామ్యానికి పునాది ప్రజాభిప్రాయం. అందుకే ప్రజల చేత, ప్రజల కొరకు, ప్రజల వలన పాలించేది ప్రజాస్వామ్యం అన్నారు. ఈ పక్రియ ఎన్నికల ద్వారా జరుగుతుంది. ఎన్నికల్లో రాజకీయ పార్టీలు తాము చేసే పనుల ద్వారా, ఎన్నికల సమయంలో ప్రకటించే ప్రణాళికల ద్వారా ప్రజాభిప్రాయాన్ని తమవైపు ఆకర్షిస్తారు. చట్టసభల్లో బిల్లులు, విధాన నిర్ణయాల్లో ఎంఎల్ఏ, ఎంపీల పాత్ర కుదించుకు పోయింది. అధినేత మాటలే సిద్దాంతాలుగా, ఏ పూటకు ఏది లాభం అనుకుంటే అదే విధానంగా మారిపోయింది. పెద్ద మొత్తంలో బాండ్ల రూపంలో విరాళాలు ఇచ్చిన కంపెనీలే ప్రభుత్వ విధానాలను రూపొందించే పరిస్థితి వచ్చింది. అనంతరం వారు బ్యాంకులు, బీమా సంస్థలతో మొదలై బిఎస్ఎన్ఎల్, రైల్వే, ఓడరేవులు, విమానాశ్రయాలు, రోడ్లు, గనులు, నీళ్ళు, ప్రభుత్వ సంస్థలు ఇలా ఒక్కటేమిటి సర్వ సంపదను సులభంగా కాజేస్తున్నారు. ఎన్నికల బాండ్ల వ్యవస్థ ఒకవైపు ప్రజాస్వామ్య వ్యవస్థను నిస్సారంగా మారుస్తుంది. మరోవైపు దేశ సంపదను లూటీ చేస్తుంది. కేంద్రంలో పది సంవత్సరాలుగా అధికారాన్ని చెలాయిస్తున్న బిజెపి రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్య విధానాన్ని ఎంత బలహీనం చేయాలో అంతగా చేసేసిందని ప్రజాస్వామ్య, లౌకికవాదులు ఆరోపిస్తున్నారు. ఈ పరిణామాలు రానున్న రోజుల్లో ఎలాంట రాజకీయ మార్పులకు దారితీస్తాయో చూడాల్సి వుంది!

## సమ్మక్క సారలమ్మలకు
# సబ్బినాటితో అనుబంధం





**ఫిబ్రవరి 21నుండి 24 వరకు మేడారం జాతర నాలుగు రోజుల తెలంగాణ కుంభమేళా**

దేశ మాతృ గౌరవాన్ని కాపాడేందుకు ప్రాణాలను సైతం తృణ ప్రాయంగా విడిచి పెట్టిన అమర వీరులను ఆరాధించే సత్సంప్రదాయం హైందవ సంస్కృతిలో ఉంది. సమున్నత ఆశయ సాధనకోసం జీవితాలను త్యాగం చేసిన సమ్మక్క, సారలమ్మలను దైవాంశ సంభూతులుగా ఉత్తర తెలంగాణ జాన పదులు ఆరాధ్య దైవాలుగా కొలవడం సదాచారంగా మారింది. దాదాపు 900 సంవత్సరాల చారిత్రక నేపథ్యం కలిగిన వన దేవతల జాతర పూర్తిగా గిరిజన సాంప్రదాయంలోనే సాగుతుంది. అయితే గిరిజనులే కాక, గిరిజనేతరులు సైతం గద్దెలెక్కిన దేవతల ను కొలవడం వంశపారం పర్య ఆచరణగా కొనసాగుతున్నది. కాకతీయులు మొదట సబ్బినాడు (కరీంనగర్) లోనే రాజ్యము చేసి, చాళుక్యుల దయచే అనుమ కొండను సంపాదించారనే భావనకు, ప్రస్తుత జగిత్యాల జిల్లాలోని పొలవాసలో ఏకశిలాదేవి కాకతీ యుల కులదైవం మందిరం ఆనాడు ఉండడం ఊతమిస్తున్నది. కాకతీయులలో మూడవ రాజైన రెండవ బేతరాజు, మహా మండలే శ్వర మేడరాజుకు సామంతుడని శాసనాధారులున్నాయి. జగిత్యాల జిల్లాలో ఆర్వెల్లి (ఆరువేల గ్రామం)లో నేటికీ ఎత్తైన ఆర్వెల్లి నాయకమ్మ విగ్రహం కలిగి, ఏటా జాతర జరుగు తున్నది. బేతరాజు సబ్బి సహస్రం (ఆరువేల నాడు)ను పాలించాడని చరిత్రకారుల భావన. బేతరాజు తర్వాత రెండవ ప్రోల రాజు రాజై, జగిత్యాల సమీప పొల వాస రాజ్యాన్ని ఏలే మేడరాజును గెల్చి, సామంతునిగా నిలిపాడని, అలాగే మంత్రకూటపు (మంథెన) రాజైన గుండె రాజును గుండారం వద్ద ఓడించి, అవమాన పరిచాడని, గుండెరాజు, మేడరాజు అన్నదమ్ము లని పరిశోధనలు జరిగాయి. ప్రోలుని తర్వాత రాజైన కాకతీయ రుద్రుడు నగునూరుపై దండెత్తి దొమ్మ రాజును ఓడించాక, పొలవాసపై దండెత్తగా, మేడరాజు పారిపోగా, హుస్నాబాద్ సమీప ఆకునూరుకు చేరుకుని, మూల సైనిక బలంతో మైళగి దేవుని కళ్యాణి వరకు తరిమిన క్రమంలో, రుద్రరాజు స్వతంత్రుడైన సందర్భం లో, యావదాంధ్రదేశం రుద్రుని పాలన కిందకు 1162లో వచ్చినట్లు చరిత్రకారులు తెలుగు ప్రజలందరిని ఒక్కటిగా చేసిన సంవత్సరం గా గుర్తించారు. మేడరాజు తమ్ముడ గు ఏడెరాజు వేయించిన శాసనం రామగుండం వద్ద లభించుటచే ఏడెరాజు ఆప్రాంత సామంతుడుగా ఉండినట్లు అభిప్రాయాలున్నాయి. గణపతి దేవుని కాలాన కరీంనగర్ జిల్లా మొత్తం సామంత పల్లవుల పాలనలో ఉండెనని తెలుస్తున్నది. గణపతి దేవుని తర్వాత రుద్రమ సింహాస నమెక్కింది. కాకతీయులలో చివరివాడు ప్రతాప రుద్రుడు. స్థానిక కథనాల ప్రకారం పొలవాస ను పాలించిన మేడరాజు ఏకైక పుత్రిక సమ్మక్కను తన మేనల్లుడైన మేడారం పాలకుడగు పగిడిద్దరాజు తో వివాహం జరిపించాడు. వారికి సారలమ్మ నాగులమ్మ, జంపన్న అనే సంతానం కలిగారు. ప్రతాప రుద్రుడు పొలవాసపై దండెత్తగా, మేడరాజు పోరిపోయి, పగిడిద్ద రాజుకు ఆశ్రయుడైనట్లు, పడిగిద్ద రాజుపై ఆగ్రహించిన ప్రతాప రుద్రుడు మాఘ పౌర్ణమినాడు మేడారం పై దండెత్తినట్లు, మేడ రాజు, పగిడిద్ద రాజు, సారలమ్మ, నాగులమ్మ, గోవిందరాజు యుద్ధం లో వీరస్వర్గం పొందినట్లు, సమ్మక్క సైతం కాకతీయలతో వీరోచితంగా పోరుసల్పి, గిరిజన యుద్ధ తంత్రా న్ని ప్రదర్శించినట్లు ప్రచారంలో ఉంది.సమ్మక్క యుద్ధ భూమిలో కాకలు తీరిన కాకతీయుల సైన్యాన్ని ముప్పు తిప్పలు పెడుతుంది, వీరోచితంగా పోరాటం సాగించింది. గిరిజన మహిళ యుద్ధ నైపుణ్యానికి ప్రతాప రుద్రుడు ఆశ్చర్య చకితుడయ్యాడు. చివరికి శత్రువుల చేతిలో దెబ్బతిన్న సమ్మక్క రక్తపు ధారలతోనే యుద్ధ భూమి నుంచి నిష్క్రమించి చిలుక గుట్ట వైపు వెళుతూ మార్గ మధ్యంలోనే అదృశ్యమైంది. సమ్మక్కను వెదుక్కుంటూ వెళ్లిన అనుచరులకు ఆమె జాడ కనిపించలేదు, కానీ ఆ ప్రాంతములో ఒక పుట్ట దగ్గర పసుపు, కుంకుమలు గల భరిణె లభించింది. దాన్ని సమ్మక్కగా భావించి అప్పటి నుంచి రెండేళ్లకు ఒకసారి పెద్ద జాతర, అలాగే మినీ జాతర మాఘ శుద్ధ పౌర్ణమి రోజున అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపు కుంటున్నారు. అవిభక్త కరీంనగర్ జిల్లాతో విడదీయరాని అను బంధం, సంబంధం కలిగిన సమ్మక్క - సారలమ్మలకు అత్యధికంగా వనదేవతల గద్దెలున్నాయి. దేవాదాయ శాఖలో రిజిస్ట్రేషన్ అయినవి కరీంనగర్ జిల్లాలో 41 కాగా, వరంగల్ జిల్లాలో 12 ఉన్నాయి. ఆదిలాబాద్ లో వేళ్ళపై లెక్కించేవి కాగా, ఇతర జిల్లాలలో బహుస్వల్పం.దేశంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా, దక్షిణ కుంభ మేళాగా ప్రసిద్ధి చెందిన మేడారం సమ్మక్క సారలమ్మ జాతరను ఫిబ్రవరి 21 నుంచి 24 వరకు నిర్వహించేందుకు కోసం అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేసింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క - సారలమ్మ జాతర ఘనంగా జరుగనుంది. జాతీయ స్థాయిలో గుర్తింపు పొంది న సమ్మక్క- సారలమ్మ మేడారం జాతర ప్రతి రెండేళ్ల కోసారి వైభవం గా జరుగుతుంది. జాతరలో భాగంగా నాలుగు రోజులపాటు వివిధ కార్యక్రమాలను అర్చకులు నిర్వహించ నున్నారు.నాలుగు రోజులలో ఏరోజు ప్రత్యేకత ఆ రోజుకు ఉంది. ఉత్తర తెలంగాణ నుండి అధిక సంఖ్యాకులైన భక్తులు ఈ జాతరకు సనాతన సంప్రదాయ వారసత్వ ఆచారంలో భాగంగా క్రమం తప్పకుండా వెళ్లడం పరిపాటి. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేవిధంగా ప్రత్యేక ఏర్పాట్లను చేస్తున్నారు.

**- రామ కిష్టయ్య సంగన భట్ల**
**9440595494**

## ఆంధ్రప్రదేశ్ ఏర్పాటులో
# పెద్దమనుషుల ఒప్పందం

**ఫిబ్రవరి... 20 పెద్దమనుషుల**

**ఒప్పందం దినం**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బ్రిటిష పరిపాలనా కాలంలో, మద్రాసు ప్రెసిడెన్సీలో భాగంగా ఉండేది. తెలుగు మాట్లాడే ప్రాంతాలన్నిటినీ ప్రెసిడెన్సీ నుండి విడదీసి ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు చెయ్యాలని కోరుతూ తెలుగు వారు ఉద్యమించారు. పొట్టి శ్రీరాములు ఆమరణ దీక్షతో తారా స్థాయికి చేరిన ఈ ఉద్యమం ఆయన మరణం తర్వాతనే సఫలీకృతమై, ఫలితంగా 1953 అక్టోబరు 1 న ఆంధ్ర రాష్ట్రం ఏర్పడింది. మద్రాసు ప్రెసిడెన్సీ లోని తెలుగు భాష మాట్లాడే ప్రజలున్న భూభాగాన్ని వేరుచేసి దీన్ని ఏర్పరచారు.1953 డిసెంబరులో సయ్యద్ ఫజల్ ఆలీ నేతృత్వంలో రాష్ట్రాల పునర్విభజన కమిషను ఏర్పాటయింది.1955 సెప్టెంబర్ 30 న తన నివేదిక సమర్పించింది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును అది సమర్ధించింది. మరాఠీ మాట్లాడే ప్రాంతాలను మహారాష్ట్రలోను, కన్నడం మాట్లాడే ప్రాంతాలను కర్ణాటకలోను కలిపి తెలుగు మాట్లాడే ప్రాంతాలను ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు చెయ్యాలని సూచించింది. అయితే ఐదు సంవత్సరాల తరువాత రాష్ట్ర శాసనసభలో మూడింట రెండు వంతులు సభ్యులు ఒప్పుకుంటే, ఆంధ్రతో విలీనం చెయ్యవచ్చని కూడా సూచించింది. కమిషను సూచనలను ఆహ్వానించి, ప్రత్యేక రాష్ట్ర వాదనను సమర్ధించిన వారిలో కె.వి.రంగారెడ్డి, మర్రి చెన్నారెడ్డి ప్రముఖులు. హైదరాబాదు శాసనసభలో అధిక శాతం సభ్యులు ఆంధ్ర ప్రదేశ్‌ను సమర్ధించారు. శాసనసభలో ఈ విషయంపై చర్చ జరిగినపుడు, 103 మంది సభ్యులు ఆంధ్ర ప్రదేశ్‌కు మద్దతు తెలుపగా, 29 మంది మాత్రమే వ్యతిరేకించారు. 15 మంది తటస్థంగా ఉండి పోయారు. ఆంధ్ర ప్రదేశ్‌ను సమర్ధించిన ప్రముఖ నాయకులలో అప్పటి ముఖ్యమంత్రి బూరుగుల రామకృష్ణా రావు, మాడపాటి హనుమంతరావు, స్వామి రామానంద తీర్థ మొదలైనవారు ఉన్నారు. దీని నివేదికపై తెలంగాణ, విశాలాంధ్ర వాదులు తమతమ వాదనలను తీవ్రతరం చేసారు. కమ్యూనిస్టులు తీవ్రంగా ప్రతిస్పందిస్తూ, హైదరాబాదు శాసనసభకు రాజీనామా చేసి, ఈ విషయంపై ఎన్నికలకు వెళ్తామని ప్రకటించారు. కాంగ్రెసు అధిష్ఠానం కూడా ఆంధ్ర ప్రదేశ్‌నే సమర్ధించి, ఆంధ్ర, తెలంగాణ నాయకులను తమ విభేదాలను పరిష్కరించు





కొమ్మని ఒత్తిడి చేసింది. అయితే తెలంగాణ నాయకులకు తమ ప్రాంత అభివృద్ధిపై కొన్ని సందేహాలు ఉన్నాయి. అధిక రెవిన్యూ ఆదాయం గల తమ ప్రాంతం, అదే నిష్పత్తిలో అభివృద్ధికి నోచుకోదేమోనన్న భయం వారికి కలిగింది. ఇటువంటి ఇతర సందేహాల నివృత్తికై అన్ని ప్రాంతాల కాంగ్రెసు నాయకులు కలిసి 1956 ఫిబ్రవరి 20 న ఢిల్లీలో రెండు ప్రాంతాల నాయకులు సమావేశ మయ్యారు. తెలంగాణ పక్షాన బూరుగుల రామకృష్ణా రావు, కె.వి.రంగారెడ్డి మర్రి చెన్నారెడ్డి, జె.వి.నర్సింగ రావు పాల్గొనగా, ఆంధ్ర తరపున బెజవాడ గోపాలరెడ్డి, నీలం సంజీవరెడ్డి, గౌతు లచ్చన్న, అల్లూరి సత్యనారాయణ రాజు సమావేశాల్లో పాల్గొన్నారు. ఆ విధంగా అనేక చర్చలు, సంప్రదింపుల అనంతరం 1956 జూలై 19 న వారి మధ్య పెద్ద మనుషుల ఒప్పందం కుదిరింది. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఏర్పాటుకు మార్గం సుగమమైంది.1956 నవంబర్ 1న అప్పటి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ చేతుల మీదుగా ఆంధ్ర ప్రదేశ్ ఆవిర్భవించింది. నీలం సంజీవరెడ్డి ముఖ్యమంత్రి కాగలిగాడు.

పెద్దమనుషుల ఒప్పందంలోని
**ముఖ్యాంశాలు...**

కనీసం ఐదేళ్ళపాటు, ప్రాంతాల వారీ రెవిన్యూ వసూళ్ళకు అనుగుణంగా ఆయా ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలపై ఖర్చు పెట్టాలి. తెలంగాణ ప్రాంతం నుండి వచ్చే మిగులు ఆదాయాన్ని ఆ ప్రాంతపు అభివృద్ధికే కేటాయించాలి. తెలంగాణలో విద్యా సంస్థలను అభివృద్ధి చెయ్యాలి. స్థానిక విద్యార్థులకు ప్రత్యేక రిజర్వేషనులు ఇవ్వాలి. సివిల్ సర్వీసులకు, ఇతర ప్రభుత్వ ఉద్యోగాలకు నియామకాలు జనాభా నిష్పత్తి ప్రకారం జరగాలి. ఐదేళ్ళ పాటు పాలనా వ్యవస్థ లోను, న్యాయ విభాగం లోను ఉర్దూ వినియోగం కొనసాగాలి.రాష్ట్ర మంత్రివర్గంలో నిష్పత్తి ప్రకారం సభ్యులు ఉండాలి. ముఖ్యమంత్రి కోస్తా, రాయలసీమ నుండి ఉంటే ఉపముఖ్యమంత్రి తెలంగాణా నుండి, ముఖ్యమంత్రి తెలంగాణ వ్యక్తి అయితే ఉపముఖ్యమంత్రి ఇతర ప్రాంతాల నుండి ఉండాలి. ఈ ప్రాంత అభివృద్ధి బాధ్యత తెలంగాణ అభివృద్ధి మండలికి ఉండాలి. మండలి సభ్యులు తెలంగాణ ప్రాంతం నుండి ఎన్నికైన శాసన సభ్యులు ఉండాలి.తెలంగాణాలో మధ్యపాన నిషేధాన్ని తెలంగాణ శాసన సభ్యులు కోరిన విధంగా అమలు చెయ్యాలి. తెలంగాణ ప్రాంతంలోని ఉద్యోగాల్లో చేరేందుకు ఆ ప్రాంతంలో కనీసం 12 ఏళ్ళపాటు నివసించి ఉండాలని నిబంధన రూపొందించాలి. కాబినెట్ మంత్రులలో 40 శాతం తెలంగాణ ప్రాంతానికి చెందిన వారే ఉండాలి.ఈ ఒప్పందం తరువాత తెలంగాణా నాయకులలో ఉన్న సందేహాలు తొలగి, ఆంధ్ర ప్రదేశ్ ఏర్పాటుకు మార్గం సుగమమైంది. ఆ ఒప్పందాన్ని అనుసరించి 1956 నవంబర్ 1 న ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడినాక, ఆంధ్ర ప్రాంతానికి చెందిన నీలం సంజీవరెడ్డి ముఖ్యమంత్రి పదవి చేపట్టాడు. పెద్ద మనుషుల ఒప్పందం అమలులో ఆంధ్రనాయకులు చిత్తశుద్ధి ప్రదర్శించ లేదు. విలీనానికి మార్గం కనిపించక ఒప్పందం చేసుకున్నారే గాని, అమలు చర్యలు చేపట్టనే లేదు. పెద్దమనుషుల ఒప్పందం ప్రకారం తెలంగాణకు విస్తృతమైన అధికారాలుగల ప్రాంతీయ మండలి ఏర్పాటు చేయాల్సి ఉండగా, కేవలం సలహాలు మాత్రమే ఇవ్వగల, అధికారాలు ఏ మాత్రం లేని కమిటీని వేశారు. తెలంగాణకు సంబంధించిన హక్కుల ఉల్లంఘన మొదటిదిగా ఇలా మొదలైంది. ఒప్పందం ప్రకారం ముఖ్యమంత్రి ఆంధ్రకు చెందిన వ్యక్తి ముఖ్య మంత్రి అయిన నీలం సంజీవరెడ్డి తెలంగాణ వారికి ఉపముఖ్యమంత్రి పదవి ఇవ్వటానికి సుతరామూ అంగీకరించ లేదు. పెద్దమనుషుల ఒప్పందం ప్రకారం 1962 వరకు తెలంగాణ ప్రాంతానికి విడిగా కాంగ్రెస్ కమిటీ ఉండాలి. కానీ 1957లోనే తెలంగాణకు ఉన్న కాంగ్రెస్ కమిటీనికి రద్దుచేసి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీలో విలీనం చేశారు. తెలంగాణ నాయకత్వం ముందుకు వెళ్ళకుండా చేశారు.సాగునీటి విషయంలో రెండో పంచవర్ష ప్రణాళిక (1961-66) కాలంలో ఆంధ్రప్రాంతంలో సాగునీటి సౌకర్యాలకు రూ.93.67 కోట్లు ఖర్చుచేయగా తెలంగాణలో కేవలం రూ.56.76 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. హైదరాబాద్ రాష్ట్రంలో ప్రతిపాదించిన ప్రాజెక్టుల విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దేవునూరు, ఇచ్చంపల్లి ప్రాజెక్టులను పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. పోచంపాడు, నాగార్జున సాగర్ ప్రాజెక్టులలో తెలంగాణకు తీరని అన్యాయం చేసింది. ముల్కీ నియమాలకు విరుద్ధంగా ఆంధ్రలో అవసరానికి మించి ఉద్యోగులు ఉన్నారని వారిని తెలంగాణకు కేటాయించారు. స్థానికత నిబంధనలను మార్చి స్థానికేతరులను వందలాదిగా నియమించారు.పెద్దమనుషుల ఒప్పందం ప్రకారం రాష్ట్ర, కేంద్ర, సాధారణ పరిపాలనా వ్యయానికి అయ్యే ఖర్చును ఆంధ్ర, తెలంగాణ ప్రాంతాలు నిష్పత్తి ప్రకారం భరించాలి. ఈ ఖర్చుపోగా తెలంగాణ ఆదాయంలో మిగులును ఈ ప్రాంత అభివృద్ధి కోసమే ఖర్చు చేయాల్సి ఉండగా ఆంధ్ర పాలకులు తెలంగాణ మిగులు నిధులను పక్షపాతం తో దుర్వినియోగం చేశారు.ఇలా ఈవిధంగా తెలంగాణ రక్షణల ఉల్లంఘన కారణంగా తెలంగాణ మనుగడ, అస్తిత్వం సంక్షోభంలో పడి జరుగుతున్న అన్యాయానికి వ్యతిరేకంగా 1969 తెలంగాణ ఉద్యమానికి దారితీసింది.

**-రామ కిష్టయ్య సంగన భట్ల**
**9440595494**

## వివక్షత నిర్మూలన ద్వారానే
# సామాజిక న్యాయం

**ఫిబ్రవరి 20...ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం**




ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 20న నిర్వహించ బడుతుంది. చట్టపరంగా ఎలాంటి వివక్షత, తారతమ్యం లేకుండా ప్రజలందరికి సమన్యాయం జరగాలని ఐక్యరాజ్య సమితి పిలుపు నిచ్చిన రోజుకు గుర్తుగా ఈ దినోత్సవం జరుపుకుంటారు. పేద రికం, నిరుద్యోగం వంటి సమస్యల ను అధిగమించడానికి చేయవలసిన కృషికోసం ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం జరుపు కోవాలన్న ప్రతిపాదనను 2007, నవంబరు 26న జరిగిన ఐక్యరాజ్య సమితి ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశం, ఎ/ఆర్ఈఎస్/62/10 ద్వారా తీర్మానించగా 2009, ఫిబ్రవరి 20న తొలిసారిగా ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం జరుప బడింది. ఐక్య రాజ్య సమితి, 2007 నవంబర్ 26నాటి సర్వ సభ్య సమావేశంలో ప్రధానంగా పేదరిక నిర్మూలన, అందరికీ పని, ప్రజలం దరి పూర్తి సమానత్వం, సంక్షేమ స్థాపన ప్రధానాంశాలుగా సమావేశం చర్చించింది. సామాజిక న్యాయాన్ని ప్రోత్సహించ వలసిన అవసరాన్ని గుర్తించి పేదరికం, లింగ సమానత్వం, నిరుద్యోగం, మానవ హక్కు లు, సామాజిక రక్షణ వంటి అనేక సమస్యలను పరిష్కరించేందుకు ప్రయత్నించడం, అంతర్జాతీయంగా వివిధ దేశాల మధ్య స్నేహ బాంధ వ్యాలు ఏర్పాటుచేయడం, సామరస్య వాతావరణం సాధించడం, వివిధ దేశాలమధ్య సమాన ప్రాతిపదికపై సంబంధాలు నెలకొల్ప డంబీ విలువలు, స్వేచ్ఛ, వ్యక్తి గౌరవం, భద్రత, ఆర్థిక సామాజిక పురోభివృద్ధి వంటి ప్రాథమిక అంశాల విషయంలో ఎటువంటి వివక్షత పాటించకుండా సామాజిక న్యాయం అమలయ్యేలా చూడడం తదితర అంశాలపై విస్తృత స్థాయిలో చర్చించారు. ఫలితంగా ఆ సమావేశంలో మొదటిసారిగా సామాజిక న్యాయంకు సంబంధించి సూత్రాలను రూపొందించింది. అన్ని సభ్య దేశాలు ఖచ్చితంగా వాటిని అమలు చేస్తామని ప్రతిజ్ఞ చేశాయి. సామాజిక న్యాయం అనేది కేవలం నైతిక ఆవశ్యకత మాత్రమే కాదు, అది జాతీయ స్థిరత్వం, ప్రపంచ శ్రేయస్సుకు ఆధారం. మానవుడు నాగరికతకు అలవాటు పడే అవకాశాలు కలిగిన నాటి నుండి సామాజిక న్యాయ పాలన గురించి కలలు కంటున్నాడు. ప్రజలంతా సమాన అవకాశాలు కలిగి ఉండడం వారి జన్మ హక్కు. అయితే అలాంటి హక్కును అధిక శాతం పొందలేక పోతున్నారు.ప్రపంచ జనాభాలో 80 శాతం మందికి సామాజిక భద్రత వర్తింపు లేదు. ముఖ్యంగా మహిళలను తమ శక్తి యుక్తులను వినియో గించుకుని, ఆర్థిక అభివృద్ధికి సమాన స్థాయిలో దోహద పడేందుకు అనేక రూపాల్లో వున్న వివక్షత అవరోధంగా మారుతు న్నది. పర్యవసానంగా అధిక సంఖ్యలో స్త్రీ పురుషులు నిరుద్యో గులుగా ఉంటున్నారు. శ్రామిక జనాభాలో ఆశించిన స్థాయిలో శ్రమిస్తున్నప్పటికీ చాలీ చాలని ఆదాయం ద్వారా దారిద్ర్య రేఖకు ఎగువకు తమ కుటుంబాలను తీసుకెళ్ళలేక పోతున్నారు.అత్యధిక సంఖ్యాకులైన యువ జన, స్త్రీ, పురుషులకు ఎలాంటి ఉపాధులు లేవు. నిరుద్యోగ వ్యవస్థ అసాధారణ స్థాయికి పెరిగి పోతు న్నది. యువత పని లేకుండా ఉంటూ అవాంఛిత అలవాట్లకు లోనై తమ బంగారు జీవితాలను బలి పెడుతున్నారు. సామాజిక న్యాయం మానవ హక్కులు మరియు సమానత్వం అనే భావనలపై ఆధారపడింది. సామాజిక న్యాయం సాధించాలంటే మానవ హక్కులను పరిరక్షించి, వాటికి విలువను ఇచ్చి, ప్రతి మనిషి గౌరవాన్ని గుర్తించి, సమాన త్వం మరియు ఐకమత్యం అనే సూత్రాల ఆధారంగా సాంఘిక సమానత్వ సమాజ స్థాపన జరగాలి. అన్ని రకాల మానవ దోపిడీ వ్యక్తీకరణలను అణచి వేయాలి. యువజన స్త్రీ పురుషుల ఉపాధి లేమితో పాటు నానాటికీ పెరిగిపోతున్న బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించే చర్యలు గై కొనాలి. అలాగే బలవంతపు చాకిరీ, ఉపాధి లేమి, స్త్రీ పురుషులు మానవ అక్రమ రవాణా, దారి ద్ర్యం, ఉచ్చులనుండి విముక్తి కలిగించాలి. ప్రతి పౌరునికి జీవనాధారం అంటే సముచిత ఉపాధి కల్పించాలి. ఉపాధి అవకాశాలు కల్పించాలి. పని ప్రదేశాల్లో మౌలిక హక్కులను పరిరక్షించాలి..సామాజిక న్యాయం సాకారం కావాలంటే... పేదరిక నిర్మూలనకు, ప్రజలకు పూర్తి ఉపాధి మరియు మంచి పనిని అందించడానికి, స్త్రీ పురుషులకు సమాన హక్కులను సాధించడానికి, అలాగే అందరికీ సామాజిక సంక్షేమం మరియు సామాజిక న్యాయాన్ని అందించ డానికి పాలక వర్గాలు కృషి సల్పాలి.

**-రామ కిష్టయ్య సంగన భట్ల**
**9440595494**

# చత్రపతి శివాజీ దార్శనిక ఆదర్శ పురుషుడు

- చత్రపతి శివాజీ విగ్రహ ఆవిష్కరణ..
- జయంతి వేడుకల్లో పాల్గొన్న కొలను హనుమంత రెడ్డి, సొంటిరెడ్డి పున్నారెడ్డి





**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 19 (నినాదం న్యూస్)** చత్రపతి శివాజీ దార్శనిక ఆదర్శ పురుషుడని సమాజంలోని ప్రతి వ్యక్తి శివాజీని ఆదర్శంగా తీసుకోవాలని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజక కాంగ్రెస్ పార్టీ నాయకులు సొంటి రెడ్డి పున్నారెడ్డి తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం 125 డివిజన్ మహదేవపురం చౌరస్తాలో మహదేవపురం కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కోలన్ హనుమంత్‌రెడ్డితో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఆవిష్కరణ చేసి జయంతి వేడుకలలో పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ చత్రపతి శివాజీ చూపిన ధైర్యసహాసాలు, బుద్ధి కుశలత, సాహసోపేత నిర్ణయాలు, దేశభక్తి నీ నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో మహాదేవపురం కమిటీ సభ్యులు , 125 డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు సంజీవరెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భారీ బందోబస్తు మధ్య బస్సులో వచ్చిన కార్పొరేటర్లు




**జవహర్‌నగర్ ఫిబ్రవరి 19 నినాదం న్యూస్)** జవహర్ నగర్ కార్పొరేషన్ లో మేయర్ కావ్యపై పెట్టిన అవిశ్వాసం నెగ్గింది. భారీ బందో బస్తు నడుమ కార్పొరేటర్లు బస్సులో వచ్చి నేరుగాకార్పొరేషన్ కార్యాలయంలోకి వెళ్ళి అవిశ్వాస ప్రక్రియలో పాల్గొన్నారు.సోమవారం జవహర్‌నగర్ మున్సిపల్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి వెంకట ఉపేందర్ రెడ్డి సమక్షంలో అవిశ్వాస కార్యక్రమం నిర్వహించారు. 20మంది కార్పొరేటర్లు మేయర్‌కావ్యకు వ్యతిరేకంగా చేతులెత్తి బలనిరూపణ చేశారు. మేయర్ కావ్యకు అనుకూలంగాఉన్న 7మంది కార్పొరేటర్లు అవిశ్వాసంలో పాల్గొనకుండ బయటకు వచ్చారు. దీనికిఆమోదం తెలిపిన అధికారి ఎన్నిక ప్రక్రియనంతటిని కలెక్టర్కు విన్నవిస్తానని తెలిపారు.అవిశ్వాసం అనంతరం కార్పొరేటర్లు అదే బస్సులో బయలుదేరి వెళ్ళారు. కార్యక్రమంలో కమిషనర్ తాజ్ మోహన్ రెడ్డి , కాప్రా తహశీల్దార్ సుచరిత, ఆర్వో ప్రభాకర్ యాదవ్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ రెడ్డి, జవహర్ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సీతారాం, ఎస్సైలు అనిల్ కుమార్ యాదవ్ , అనిల్ కుమార్ రెడ్డి , లక్ష్మణ్, మున్సిపల్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవ వేడుకలు..
# మేయర్‌కు ఆహ్వానం



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 19 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి ని సీనియర్ నాయకులు రవికాంత్ తో కలిసి 9వ డివిజన్ భవ్యాస్ ఆనందం వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారి ఆధ్వర్యంలో నిర్వహించే శ్రీశ్రీదేవీ భూదేవి సమేత శ్రీ వేంక టేశ్వర స్వామివారి దేవస్థానం వింశతితమ వార్షిక బ్రహ్మోత్స వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరు కావాలని మేయర్‌కు శాలువా కప్పి ఆహ్వాన పత్రిక అందజేశారు.

## శివాజీ జయంతి వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 19 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని మహాదేవపురం, శ్రీరామ్ నగర్, చంద్రగిరినగర్ కాలనీల్లో శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా నిర్వహించిన శివాజీ జయంతి వేడుకలకు మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ పాల్గొని, శివాజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని, ప్రజా సంక్షేమం కోసం నిరంతరం తపించే గొప్ప నాయకుడని అన్నారు. శివాజీ ఆలోచనా విధానాలు, పాలన వ్యవస్థ భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆలోచనల్లో, పాలనలో ప్రతిబింబిస్తాయని అభివర్ణించారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ 400 పైగా సీట్లు గెలుస్తుందని, మూడోసారి నరేంద్ర మోడీ ప్రధాని అవుతారని ధీమా వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ బుచ్చిరెడ్డి, పలువురు బీజేపీ నాయకులు, శివాజీ జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు, బీజేపీ అనుబంధ సంఘాల సభ్యులు, హిందూ బంధువులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శివ పడిపూజ పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 19 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం నల్లగుట్ట శ్రీభ్రమరాంభ మల్లికార్జున స్వామి దేవస్థానం ఆవరణలో ఈనెల 24న జరుగ నున్న ద్వాదశ జ్యోతిర్లింగ శివ పడిపూజ మహోత్సవ పోస్టర్ ను ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు సోమవారం శంభీపూర్ కార్యాలయంలో ఆవిష్కరించారు.కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, శివ స్వాములు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజాప్రతినిధులు, ప్రజలు, పార్టీ కుటుంబ సభ్యులు ఎమ్మెల్సీ శంబిపూర్ రాజును మర్యాదపూర్వకంగా కలిశారు. సమస్యలను పరిష్కరించాలని కోరగా సానుకూలంగా స్పందించారు. కొంపల్లికి చెందిన సాయికిరణ్ గౌడ్ తన పుట్టినరోజు సందర్భంగా ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ను మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రజా సమస్యల పరిష్కార ధ్యేయమే ప్రజావాణి



**అల్వాల్ ,ఫిబ్రవరి 19 (నినాదం న్యూస్)** ప్రజా సమస్యల పరిష్కారానికి ఒక వేదిక ప్రజావాణి కార్యక్రమాన్ని డిసి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రజావాణిలో పలు సమస్యలపై దరఖాస్తులను స్వీకరించిన డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసరెడ్డి స్వీకరించారు. గంగ ఎంక్లేవ్ కాలనీ వారు పార్కు అభివృద్ధి డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరచుటకు జేఏసీ నాయకుడు సురేందర్ రెడ్డి, జేఏసీ ప్రాంగణంలో వాటర్ క్యాంపు నకు రోజు మంచి నీటి ట్యాంకరు సరఫరా చేయాలని ప్రజావాణిలో దరఖాస్తులు విన్నవించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ రెడ్డి, సురేందర్ రెడ్డి, సురేష్, రెహమాన్, విష్ణు, తదితరులు పాల్గొన్నారు .

## శివాజీ జన్మదిన వేడుకలు




**మహేశ్వరం ఫిబ్రవరి 19 (నినాదం న్యూస్):** మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బడంగ్ పేట్ చౌరస్తాలో యూత్ సభ్యులు చిగిరింత దయా సాగర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శివాజీ మహారాజ్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అనంతరం చిన్నారులకు మజ్జిక పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, కార్పొరేటర్లు పెద్దబావి సుదర్శన్ రెడ్డి, నాయకులు పోరెడ్డి భాస్కర్ రెడ్డి, రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, బాలింగని జంగయ్య, బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, గట్టు బాలకృష్ణ, అమృత నాయుడు, సామ వరుణ్, వంగేటి ప్రణయ్ రెడ్డి, రంజిత్, దీక్షిత్ తదితరులు పాల్గొన్నారు.

## బాలాపూర్‌లో శివాజీ జయంతి వేడుకలు



**మహేశ్వరం, ఫిబ్రవరి 19 (నినాదం న్యూస్):** ఛత్రపతి శివాజీ 395 వ జయంతిని పురస్కరించుకుని మహేశ్వరం నియోజకవర్గం ఆర్సిఐ రోడ్ బాలాపూర్‌లో ఛత్రపతి చత్రపతి శివాజీ జయంతి వేడుకలు పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. బిజెపి రాష్ట్ర నేత కోలన్ శంకర్ రెడ్డి మాట్లాడుతూ.. దేశంలో శివాజీ పుట్టాక పోతే హిందూత్వమే ఉండేది కాదన్నారు. ,తల్లి స్ఫూర్తి తోనే శివాజీలో దేశభక్తి , పోరాట పటిమ ను వంట పరుచుకుని ఆతి చిన్న వయసులో ఎన్నో యుద్ధాలను సాధించాం అందరికి శివాజి స్ఫూర్తి ఆన్నారు. రాబోయే తరాలకు గుర్తింపు ఉం దేలా ప్రతి సంవత్సరం చత్రపతి శివాజీ వేడుకలు ఆశయ సాధనకు ప్రతిఒక్కరు ముందుకు రావాలని యువతకు కోరారు.కార్యక్రమములో రాజు, రాదేశ్యం, రాజు జాదవ్, ఉత్తమ్, విశాల్, కృష్ణ , శ్రీఖర్ , సీతారామ్, శేఖర్, మహిళ నాయకులు అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిటీ కళాశాలలో సేవాలాల్ జయంతి వేడుకలు



**మహేశ్వరం, ఫిబ్రవరి 19 ( నినాదం న్యూస్):** 285వ సేవాలాల్ మహారాజ్ జయంతి గవర్నమెంట్ సిటీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇటీవల కాలంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత కేతావత్ సోమలాల్ నాయక్ , ఇన్కమ్ టాక్స్ కమిషనర్ జీవన్ లాల్ ఐఆర్ఎస్, లైవ్ అధ్యక్షుడు రాజ్ కుమార్ జదవ్, సంజీవ్ నాయక్, బాలాజీ , సిటీ కళాశాల బంజారా విద్యార్థులు ప్రొఫెసర్లు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమానికి కళాశాల సీనియర్ అధ్యాపకుడు డాక్టర్ ఏలూరు యాదయ్య అధ్యక్షత వహించారు బంజారా సంస్కృతి సంప్రదాయాలను ఎంతో గొప్పదైనయని దాన్ని పరిరక్షించే బాధ్యత చదువుకున్న విద్యార్థుల పైన ఉంటుందని పేర్కొన్నారు. జీవన్ లాల్ సేవాలాల్ మహారాజ్ నీ మన ఒక ఆధ్యాత్మిక గురువుగా చూడకూడదని ఆయన ఒక తాత్వవేత్త, సంఘసంస్కర్త అని కొనియాడారు ఏ కళాశాల విద్యార్థికి చదువుకు ఇబ్బంది కలిగినట్లయితే గ్లోబల్ బంజారా అసోసియేషన్ తో సహా సహకారాలు అందిస్తామని పేద చదువుకున్న విద్యార్థులు మంచి విద్యార్థులకు సాయం చేస్తామని పేర్కొన్నారు. లైవ్ అధ్యక్షుడు డాక్టర్ రాజ్ కుమార్ యాదవ్ బంజారా జాతి పోరాట జాతి ఎన్నో పోరాటాలు చేసి ఈరోజు జాతికి దక్కుతున్న ఫలాలకు బంజారా ప్రముఖులను కొనియాడారు వారి పోరాట స్ఫూర్తితో విద్యార్థులు మంచిగా చదివి మంచి పౌరుడిగా ఎదగాలని పేర్కొన్నారు. బాలాజీ నాయక్ సేవాలాల్ మహారాజ్ చరిత్ర బ్రిటిష్ వారి కాలంలో, మొఘల్ను వ్యతిరేకించడంలో సేవాలాల్ చేసిన పోరాటాన్ని కొనియాడారు. ముఖ్య అతిథిగా వచ్చిన పద్మశ్రీ సోమలాల్ నాయక్ గారు తను పడిన బాధను తను రాసిన భాషను దాని యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఏ జాత్ ఏక్వాత్ ఏక్ సాత్ రామ్ రామ్ పఢో పడావో, లడాయి మత్కరో అంటూ బంజారా పదాలకు భాష్యం చెబుతూ పేద ప్రజలు చదువుకుంటేనే తమ భవిష్యత్తు బాగుంటుందని తమ భవిష్యత్తుతోనే జాతి పునర్ నిర్మాణం జరుగుతుందని కొనియాడారు నేను రాసిన పుస్తకాలను మీరు చదవండి 1990 నాటి పరిస్థితులలో మేము చదువుకున్న చదువుకి ఇప్పుడు మీరు అనుభవిస్తున్న చదివికి చాలా తేడా నేను రాసిన భగవద్గీత అనువాదం అచ్చు వేయడానికి సుమారు 20 సంవత్సరాల కాలం పట్టింది కాబట్టి విద్యార్థులు చెడు అలవాట్లకు దూరం ఉండి విద్యనే తమ జీవనంగా గడపాలని కొనియాడారు. డాక్టర్ శంకర్ నాయక్ సమన్వయకర్తగా నిర్వహించిన కార్యక్రమంలో పేద విద్యార్థులు భవిష్యత్తులో చదువు ఒక్కటే పేదరికం నుండి బయటపడే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు డాక్టర్ తిరుపతి, డాక్టర్ సుజాత, డాక్టర్ భాస్కర్ డాక్టర్ వరల శ్రీదేవి రత్న ప్రభాకర్ కోయ కోటేశ్వరరావు మల్లికార్జున్ చిత్తరంజన్ రవికుమార్, కళ్యాణ్ నాయక్ పూర్వ విద్యార్థి రవి నాయక్ జైపాల్ నాయక్ ప్రవీణ్ నాయక్ ఎంతో కష్టపడి కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమం పూర్తిగా రవి నాయక్ తన భుజాన వేసుకొని నిర్వహించడం జరిగింది. భోగి బండారు కార్యక్రమం తర్వాత సేవాలాల్ మహారాజ్ ప్రబోధించిన ప్రబోధాలను వాటి ఆచరణ పై విద్యార్థులు తెలుసుకోవడం జరిగింది.

## ధ్వజస్తంభం పున: ప్రతిష్ఠ



**అల్వాల్ ,ఫిబ్రవరి19 ( నినాదం న్యూస్):** శ్రీ బాలాజీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం నూతన ధ్వజస్తంభం పునః ప్రతిష్ఠ కార్యక్రమం చివరిరోజు ఋత్విక్కులు విజయ సారథిగ ఆధ్వర్యంలో హోమం తదుపరి నూతన ధ్వజస్తంభ ప్రతిష్ఠ ఘనంగా వేయించారు. అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ రాజా సంజయ్ గోపాల్ సైంచెర్, కార్య నిర్వాహణా ధికారి మఠం వీరేశం, మాజీ కార్యనిర్వాహణాధికారి నరేందర్ దాతలు మూగ మధుసూధన్, మాధవి దంపతులు, యశస్విని, తేజస్విని, రాం మోహన్, శ్రీనివాస్, దేవేంద్రనాథ్, కేశవ రావు వారి కుటుంబ సభ్యులు, వెంకట్ రామ్ రెడ్డి, రాజ నర్సింహ రెడ్డి, బి.వి.రాంచందర్ రావు అల్వాల్ జేఏసీ నాయకులు సురేందర్ రెడ్డి, శివరామ క్రిష్ణ, నరసయ్య, నరేష్, దేవస్థాన అర్చక సిబ్బంది, స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నరు.

## సమస్యలపై కార్పొరేటర్ వినతి



**అల్వాల్, ఫిబ్రవరి 19 (నినాదం న్యూస్)** : గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ కౌన్సిల్ సమావేశంలో మల్కాజ్ గిరి నియోజకవర్గం పరిధి అల్వాల్ సర్కిల్ అల్వాల్ డివిజన్ లోని పలు ప్రజా సమస్యలను జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ కు నియోజకవర్గ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డితో కలిసి అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి వినతి పత్రం అందజేశారు.

## ఘనంగాశివాజీ జయంతి వేడుకలు



**అల్వాల్, ఫిబ్రవరి 19(నినాదం న్యూస్):** శివాజీ సేవా సమితి ఆధ్వర్యంలో ఇందిరానగర్ కానాజిగూడలో 395వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. భారత మాత ముద్దుబిడ్డ ధైర్యానికి దేశభక్తికి ధీరత్వానికి దైవభక్తికి మారుపేరు చత్రపతి శివాజీ అని కొనియాడారు. కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, కల్లేపల్లి సంపత్ గుండు అశోక్,వివిఎన్ రాజు, గోపాల్, లక్ష్మణ్, శివరాం, రవి నాయక్ పుణ్య నాయక్,యుగంధర్, ముత్యాలు, షరీఫ్, మురళి, సుభాష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చత్రపతి శివాజీ జన్మదిన వేడుకలు



**మహేశ్వరం ఫిబ్రవరి 19 (నినాదం న్యూస్):** జై శ్రీరాం యూత్–తలకొండపల్లి ఆధ్వర్యంలో తలకొండపల్లి మండల కేంద్రంలో ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ 394 వ జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో యూత్ గౌరవ అధ్యక్షులు పద్మ అనిల్ ముదిరాజ్ అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్ ప్రధాన కార్యదర్శులు పద్మ గణేష్ ముదిరాజ్, నూకం రమేష్ ముదిరాజ్ , కార్యదర్శి ఈసారి బాలకృష్ణ ముదిరాజ్ పెద్దలు, నాయకులు తిరుపతయ్య,శేఖర్ రెడ్డి శ్రీనివాసచారి,ప్రసాద్, సత్యం, లక్షణ్ రావు,వినోద్,విజయమ్మ ,యాదయ్య శ్రీశైలం కృష్ణ వేణి, నరసింహ వినోద్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్రవేత్త నికోలస్ కోపర్నికస్ జయంతి

## విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం ఆవశ్యకతపై సదస్సు నిర్వహణ



**కాప్రా, ఫిబ్రవరి 19(నినాదం న్యూస్):** తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో చర్లపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ ఆవరణలో ప్రముఖ శాస్త్రవేత్త నికోలస్ కోపర్నికస్ జయంతి సందర్భంగా సోమవారం విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం ఆవశ్యకతపై సదస్సు ను స్కూలు కార్యక్రమాల నిర్వహకులు విజయ్ కుమార్ అధ్యక్షతన విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం ఆవశ్యకత సదస్సు ను నిర్వహించారు. కోపర్నికస్ చిత్రపటానికి హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు శోభ పూల మాలను వేసి నివాళులర్పించారు. విజయ్ కుమార్ మాట్లాడుతూ అనేకమంది శాస్త్రజ్ఞుల కృషి ఫలితం మనకందరకు అనేక సౌకర్యాలు వచ్చాయని అటువంటి వారిలో కోపర్నికస్ గారు ఎంతో కృషి చేశారని, విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం పెంపొందించటానికి స్ఫూర్తి గ్రూపు ఎంతో కృషి చేస్తుందని, స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొనటానికి ఆహ్వానిస్తున్నామన్నారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రజాతంత్ర ఉద్యమ నాయకులు కేకే ప్రసాద్ బాబు పాల్గొని మాట్లాడుతూ కోపర్నికస్ 550 సంవత్సరాల క్రితం భూమి బల్లపరుపుగా ఉంటుందని, మొత్తం విశ్వం భూమిని కేంద్రంగానే తిరుగుతున్నాయని భావించి, దానిని బైబిల్ లో పొందుపరిచారు. దానికి భిన్నంగా భూమి గుండ్రంగా ఉందని, భూమి తన చుట్టూ తాను తిరుగుతూ, సూర్యుని చుట్టూ తిరుగుతున్నదని సత్యం బోధించారు. దానికి ఆనాటి చర్చి మత పెద్దలు ఆయను తీవ్రమైన నిర్బంధాలు గురి చేశారు. ఆయన సత్యం కోసం నిలిచి శాస్త్ర విద్యానాన్ని ప్రజలకు అందించడంలో ముందున్నారు. ఆ తర్వాత కాలంలో గెలీలియో బ్రూనో లాంటి శాస్త్రవేత్తలు ఈ సిద్ధాంతాన్ని రుజువులతో నిరూపించడం జరిగింది. అలాగే ప్రతి విద్యార్థి దేనిని గుడ్డిగా నమ్మకుండా ప్రశ్నించడం ద్వారా దాని లోతుల్లోకి వెళ్లి నూతన ఆవిష్కారాలు చేయాలన్నారు. చర్లపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ లో మంచి శిక్షణ గలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని, పిల్లలు సృజనాత్మకతతో ఆలోచించి ముందుకు వెళ్లినట్లయితే మీలో కూడా చాలామంది శాస్త్రవేత్తలు కాగలుగుతారని అభిలషించారు.ప్రధానోపాధ్యాయురాలు శోభ మాట్లాడుతూ అనేక మంది శాస్త్రవేత్తల కృషి ఫలితం ప్రపంచం ముందుకు వెళుతుందని, ముఖ్యంగా విద్యార్థులు చక్కగా చదువుకొని వారి బాటలో ముందుకు సాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు గొడుగు యాదగిరిరావు, కర్రె మల్లేశం, రాజమల్లు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అక్షర శ్రీ ఒకేషనల్ కాలేజీలో వార్షికోత్సవ వేడుకలు

- విద్యార్థుల అభ్యున్నతికి కృషి
- ప్రిన్సిపల్ అండ్ డైరెక్టర్ కీసరి రమేష్




**ఆళ్లపల్లి ఫిబ్రవరి 19 నినాదం న్యూస్:** ఏజెన్సీ ప్రాంతాల్లో నిరుపేద విద్యార్థులకు విద్యను అభ్యసించే వారిని తీర్చిదిద్దడమే అక్షర శ్రీ ఒకేషనల్ జూనియర్ కళాశాల లక్ష్యమని కాలేజీ ప్రిన్సిపల్ అండ్ డైరెక్టర్ కీసరి రమేష్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని మర్కోడు అక్షర శ్రీ ఒకేషనల్ జూనియర్ కాలేజిలో 12వ యానివర్స్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా చీఫ్ గెస్ట్ గుండాల వివేక వర్ధిని డిగ్రీ కాలశాల డైరెక్టర్ కటకం వెంకటేశ్వర్లు హాజరైనారు. వివేకవర్ధిని డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కటకం వరలక్ష్మి మాట్లాడుతూ.. నూతనంగా కాలేజీలో ప్రవేశించిన మొదటి సంవత్సర ఇంటర్మీడియట్ విద్యార్థులను సావధానంగా స్వాగతం పలుకుతూ కాలేజీకి ఆహ్వానిస్తూ సెకండ్ ఇయర్ విద్యార్థులకు వీడ్కోలు పలికామని అన్నారు. ఏజెన్సీ గిరిజన ప్రాంతంలోని అనేకమంది విద్యార్థులకు అక్షర ఒకేషనల్ కాలేజి ఆదర్శంగా నిలిచిందనడానికి కాలేజీలోని ప్రవేశాలే నిదర్శనం అన్నారు. గ్రామాల్లో నిరుపేద కుటుంబాలకు చెందిన గిరిజన గిరిజనేతర విద్యార్థులకు వృత్తి విద్య కోర్సులను అందిస్తూ ఉపాధి దారి చూపిస్తున్నా రని వారి అభ్యున్నతికి ప్రిన్సిపల్ అండ్ డైరెక్టర్ కీసరి రమేష్ ఎంతగానో కృషి చేస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు కొమరం రాంబాబు, కాలేజీ స్టాఫ్ లెక్చరర్స్ పాయం రమేష్, రామయ్య, కృష్ణ, కరుణ, కంప్యూటర్ ఆపరేటర్ చందు, విద్యార్థి విభాగం అధ్యక్షుడు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

### బస్టాండ్‌కి మోక్షం
## ఎప్పుడు మహాప్రభో?
### మారిశెట్టి వెంకటేశ్వరరావు




**పాలేరు జనవరి 19(నినాదం న్యూస్):** నేలకొండపల్లి మండలం నేలకొండపల్లి పట్టణంలో గల బస్టాండ్ సిధిలావస్తలో కొట్టు మిట్టాతున్నా పట్టించుకొనే పాలకులు కరువయ్యారని నేలకొండపల్లి మండల సిపిఐ సహాయ కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు అన్నారు. నేలకొండపల్లి సెంటర్ లో బస్ షెల్టర్ లేక, ఉన్న బస్ స్టాండ్ వినియోగంలో లేకపోవడంతో మండలం లోని అన్ని గ్రామాల ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురి అవుతున్నారని మారిశెట్టి వెంకటేశ్వరరావు అన్నారు. పాలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని నేలకొండపల్లి మండల ప్రజలకు అందుబాటులోకి తీసుక రావాలని, అదేవిధంగా నేలకొండపల్లి సెంటర్లో ప్రజల అవసరాల రీత్యా బస్ షెల్టర్ నిర్మించాలని మారిశెట్టి వెంకటేశ్వరరావు కోరారు.

### నేడు రాయికోడు మండలానికి
## మంత్రి దామోదర్ రాక



**రాయికోడు ఫిబ్రవరి 19 (నినాదం న్యూస్):** రాయికోడు మండలంలోని వివిధ గ్రామాలలో అభివృద్ధి పనులు శంకు స్థాపనలు ప్రారంభోత్సవాలు కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖమంత్రి దామోదర్ రాజనర్సింహ మంగళవారం హాజరవుతున్నట్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు న్యాయవాది జి అంజయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలాజీ నర్సింలు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఏ ప్రభాకర్‌లు తెలిపారు ఉదయం 11 గంటలకు సింగీతం గ్రామంలోని ప్రైమరీ హెల్త్ సెంటర్కు శంకుస్థాపన చేసిన అనంతరం 12 గంటలకు బొగులపల్లి ఎత్తిపోతల పథకం నుండి నీటిని విడుదల, అనంతరం మధ్యాహ్నం ఒంటిగంటకు యూసుఫ్ నుండి ధర్మపూర్ వరకు మెటల్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన, మధ్యాహ్నం ఒకటిన్నర గంటలకు ధర్మపూర్ నుండి రైకోడ్ వరకు ఫార్మేషన్ అండ్ మెటల్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన, అనంతరం రైకోడ్ లోని మోడల్ స్కూల్ వద్ద సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన, అనంతరం కుసునూర్ గ్రామ పంచాయతీ పరిధిలో చిమ్నపూర్ శివారులో నూతనంగా నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణానికి శంకుస్థాపన గావిస్తారన్నారు. మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా వారు కోరారు.

## పంచముఖ ఆలయంలో పడిపూజ



**సదాశివపేట ఫిబ్రవరి 19(నినాదం న్యూస్):** సదాశివాపేట పట్టణంలోని గంజి వెనుక శివ పంచముఖి హనుమాన్ మందిర్ లో ద్వాదశ జ్యోతిరిలింగం పూజ గురుస్వామి రచ్చన స్వామి ఆధ్వర్యంలో శివపార్వతి పూజ ఘనంగా నిర్వహించారు. శివనామ స్వరంతో ఆలయ ప్రాంగణం భక్తి పరవశంలో మునిగింది. శివ పూజలో 200 మంది శివస్వాములు, భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు సురేష్, యాదగిరి, సంతు, వీరేశం, సతీష్ కుమార్, శ్రీకాంత్, శేఖర్, రాము, శివ,అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ జయంతి కరపత్రాలను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

- కారేపల్లిలో 21న సేవాలాల్ జయంతి వేడుకలు
- బంజారాల ఆరాధ్య దైవం సేవాలాల్ మహరాజ్ : వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్



**కారేపల్లి, ఫిబ్రవరి 19 (నినాదం న్యూస్):** కారేపల్లి మండల కేంద్రంలో లంబాడీల సంఘం ఆధ్వర్యంలో 21వ తారీకు బుధవారం సేవాలాల్ జయంతి వేడుకలను ఘనంగా ఏర్పాటు చేసేందుకు ముమ్మరంగా చర్యలు చేపట్టారు. సేవాలాల్ జయంతి కార్యక్రమాన్ని పురస్కరించుకుని కరపత్రాలను ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సేవాలాల్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ..సంత్ సేవాలాల్ మహారాజ్‌ను లంబాడీలు దేవుడిగా భావించి కొలుస్తారని, ఆయన జయంతిని పండుగల జరుపుకొంటారు అని అన్నారు. బంజార జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి దాటేలా అహింస సిద్దాంతానికి పునాదులు వేసి, సంత్ సేవాలాల్ ఇతర కులాల వారికి కూడా ఆదర్శ మూర్తిగా నిలిచారని, లంబాడీలకు సంస్కృతి సాంప్రదాయాలను కాపాడడంలో నిలువెత్తు నిదర్శనం సేవాలాల్ మహారాజ్ అని కొనియాడారు. గిరిజనులకు చైతన్య%శీ% కలిగించి, వారికి దశ, దిశను చూపి హైందవ ధర్మం గొప్పతనం విశిష్టతను తెలియజేయడానికి సేవాలాల్ మహారాజ్ జన్మించారని తెలిపారు. అలాంటి పరిస్థితులలో బంజారాలను మంచి మార్గంలో నడిపించడానికి సేవాలాల్ అంతరించారని అన్నారు. లిపిలేని బంజారాల భాషను ఒక పద్ధతిగా మార్చిన మహానుభావుడు సేవాలాల్ అని కొనియాడారు.సన్మార్గంలో తన జాతిని నడిపించి భారత దేశంలోని దాదాపు పది కోట్లకు పైగా బంజారాలకు ఆరాధ్య దైవంగా ఆయన నిలిచారని, సేవాలాల్ మహరాజ్ ప్రజల మేలు కోసం అనేక ఉద్యమాలు చేశారని అన్నారు. అదేవిధంగా ధర్మ ప్రచారం, ఆర్థిక సంస్కరణలు, మత మార్పిడులు అరికట్టడం, క్షేత ధర్మాన్ని రక్షించడం మొదలైనవి ముఖ్యమైనవి అని, అహింస మహా పాపమని, మద్యం, ధూమపానం శాపమని హితవు పలికాడు తన గొప్పతనాన్ని తెలియజేశారు. తరతరాలుగా జాతి వివక్షకు గురవుతూ ఆర్థిక, సామాజిక, రాజకీయ అభివృద్ధిలో వెనుకుండి ఉన్న లంబాడీ లను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందిని తెలియజేశారు.కార్యక్రమంలో బంజారా సంఘం నాయకులు వాంకుడోత్ గోపాల్ నాయక్,గూగులోత్ భీముడు నాయక్, బానోత్ హీరాలాల్ నాయక్, బాలు నాయక్, రాములు చౌహన్, రవి ఠాగూర్, అజ్మీర వీరియా నాయక్ తదితరులు పాల్గొన్నారు..

### ప్రభుత్వ భూమిని కబ్జా చేయాలని చూస్తున్న గిరిజనేతరులపై
## అట్రాసిటీ కేసు నమోదు చేయాలి
### ఎఎన్ఎస్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కోర్స నర్సింహమూర్తి



**నూగూరు వెంకటాపురం ఫిబ్రవరి 19 (నినాదం న్యూస్):** 1/70 చట్టాన్ని యదేచ్చగా ఉల్లంఘిస్తూ గిరిజనేతరులు ప్రభుత్వ భూములను కబ్జా చేస్తున్నారని ఆదివాసీ నవనిర్మాణ సేన వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కోర్స నర్సింహమూర్తి ఆరోపించారు.నాయకుల గూడెం గ్రామ సమీపాన ప్రభుత్వ భూమిలో గిరిజనులు, ఆదివాసీలు నివాసాలు ఏర్పాటు చేసుకున్నారని అన్నారు. అందుకు గిరిజనులకు ఇంటి పట్టాలు మంజూరు చేయాలని కోరుతూ తాసిల్దార్ కార్యాలయంలో యూడిసి ఎంఙ సమ్మయ్యకు నర్సింహమూర్తి ఆదివాసీలతో కలిసి సోమవారం మెమోరాండం అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఐదవ షెడ్యూల్డ్ భూభాగంలో ప్రతి సెంట్ ప్రభుత్వ భూమి ఆదివాసీలకు చెందుతుందని1/70 చట్టం చెప్తోందనీ రెవెన్యూ అధికారికి తెలియజేశారు. భూమికి సంబంధించిన కాగితాలు చూపెట్టాలనీ ఆదివాసీలను అధికా రులు అడిగి బెదిరింపు చర్యలకు పాల్పడటం నేరం అవుతుందని అన్నారు. గిరిజనేతరులను మాత్రమే ఆధారాలు అడగాలని చట్టం చెప్తున్నట్లు ఆయన రెవెన్యూ అధికారులకు సూచించారు.ఎన్నో ఏళ్లుగా నాయకులగూడెం గిరిజనులు ఇంటి స్థలాలు లేక ఒకే ఇంట్లో రెండు మూడు కుటుంబాలు జీవనం సాగిస్తున్నారని ఇసం ఇంటి స్థలాలు లేక ఆదివాసులు ఇబ్బంది పడుతున్నారని వాపోయారు.ఇంటి స్థలాలు కేటాయించి ఇల్లు నిర్మించి ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అని మెమోరాండంలో తెలిపారు. 1/70 చట్టం అమల్లో ఉన్నప్పటికీ నేటికీ ప్రభుత్వ భూములను గిరిజనేతరులు కబ్జా చేస్తున్నప్పటికీ రెవెన్యూ అధికా రులు చోద్యం చూస్తున్నారని విమర్శలు గుప్పించారు.సంబంధం లేని గిరిజనేతరులు తమ భూమి అని నివాసాలు ఖాళీ చేయాలని బెదిరింపు చర్యలకు పాల్పడటం పైన ఆయన మండిపడ్డారు. రెవెన్యూ రికార్డ్ ల ప్రకారం వెంకటాపురం జీ సర్వే నంబర్54,55,56 లోని భూమి ప్రభుత్వ భూమిగా ఉన్నదని అన్నారు.కానీ కొంతమంది అక్రమార్కులు తప్పుడు పత్రాలు సృష్టించి కబ్జా చేసే ప్రయత్నం జరుగుతోందని అన్నారు. రెవెన్యూ అధికారులు అక్రమార్కులకు అండగా నిలబడితే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని హెచ్చరించారు.నాయకుల గూడెం ఆదివాసీల పక్షాన ఏ ఒక్క రాజకీయ పార్టీ నిలడకపోయినా ఆదివాసీ నవ నిర్మాణ సేన ఖచ్చితంగా అండగా నిలబడుతుంది అన్నారు.సర్వే నంబర్ 54,55, 56 లోని ప్రభుత్వ భూమిని ఎవరు కబ్జా చేయకుండ చూడాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులకు ఉన్నదని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కుంజ మహేష్,ఉమ్మడి యేసు, రాంబాబు ఆదివాసీలు పాల్గొన్నారు.

## ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు



**మహేశ్వరం, ఫిబ్రవరి 19 (నినాదం న్యూస్):** ఛత్రపతి శివాజీ మహారాజ్ 394వ జయంతి సందర్భంగా ఇమ్లీబన్ శివాజీ బ్రిడ్జి వద్ద ఉన్న శివాజీ విగ్రహానికి బిఆర్ఎస్ నాయకుడు ఎస్.పి. క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు.క్రాంతి కుమార్ మాట్లాడుతూ.. శివాజీ తన సామ్రాజ్యంలోని అన్ని మతాలను సమానంగా చూసిన పాలకుడని, ప్రజలకోసమే ప్రభువు అన్న సూత్రం పాటించి, ప్రజల సంక్షేమం కోసమే పాటు పడ్డాడు అని గుర్తుచేశారు. కార్యక్రమంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ మరాఠా నవయువక్ మండలి ప్రతినిదులు వినయ్ షిండే, దినేష్ అంబ్రే, జి.ప్రణీత్, వికాస్ జాదవ్, వినోద్ ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## బొగ్గుటలో ఎండలు.. ఎప్రిల్‌ను మరిపిస్తున్న ఫిబ్రవరి !

- సోమవారం 36 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు
- వారం వ్యవధిలో 4 డిగ్రీల పెరుగుదల
- భవిష్యత్‌లో ప్రమాద గటికలు
- మధ్యాహ్నం బయటకు రాని జనం



**ఇల్లందు,ఫిబ్రవరి19(నినాదం న్యూస్):** రాష్ట్రంతో పాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు(బొగ్గుట్ట) లో ఎండలు ముదురుతున్నాయి.అప్పుడే వేడిగాలులు ప్రారంభమయ్యాయి.దీంతో జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.మధ్యాహ్నం వేళ బయటకు రావాలంటే జంకుతున్నారు.వారం రోజులుగా పగటి గరిష్ఠ ఉష్ణోగ్రతలు అనూహ్యంగా పెరుగుతున్నాయి.ఫిబ్రవరిలోనే ఎండలు తీవ్రరూపం దాల్చడంతో ప్రజలు అల్లాడిపోతున్నారు.ఈ సీజన్‌లో అత్యధికంగా సోమవారం 38 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.ఈనెల మొదటి వారం నుంచి నిన్నటి వరకు సుమారు 4 డిగ్రీల వరకు ఉష్ణోగ్రత పెరిగింది.ఉదయం 9 గంటల నుంచి వాతావరణం వెడెక్కుతోంది.ఫిబ్రవరిలోనే ఎండలు ఇలా ఉంటే మార్చిలో ఇంకెలా ఉంటాయోనని జనాలు ఆందోళన చెందుతున్నారు.ఈ నెలలో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందని అంటున్నారు వాతావరణ నిపుణులు.ఇక ఎండల తీవ్రతతో బయటకు వెళ్లేవారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.మరోవైపు వేసవి తాపంతో క్రమంగా విద్యుత్ డిమాండ్ కూడా పెరిగిపోతోంది.రాను రాను పగటి ఉష్ణోగ్రతలు పెరిగి ఎండలు మండిపోతుండడంతో కూలర్లు,ఏసీల మెకానిక్‌లకు చేతినిండా పనిదొరుకుతోంది.కూలర్లు,ఏసీల విక్రయాలు కూడా పెరిగాయని వ్యాపారులు చెబుతున్నారు.

**ఎండల ప్రభావం**

మండే ఎండల ప్రభావం ఇతర రంగాల మీదా ఉంటుంది.పగటి ఉష్ణోగ్రతలు పెరిగితే విద్యుత్ వినియోగం పెరుగుతుంది.ఆ మేరకు విద్యుత్ ఉత్పత్తి పెరగాల్సి ఉంటుంది.వృద్ధులు వడదెబ్బ వల్ల మరణాలు వంటివి కూడా పెరగవచ్చు.అనారోగ్య సమస్యలు, గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులు,పశువుల మేత,పంటల దిగుబడి తగ్గడం లాంటి అనేక సమస్యలు దీనితో ముడిపడి ఉన్నాయి. ఈసారి వస్తున్న వేసవి ప్రజలతో పాటు పాలకులకు కూడా అగ్ని పరీక్ష లాంటిదే అని చెప్పుకోవచ్చు.

### మొగల్ సామ్రాజ్యాన్ని కూల్చి మరాఠా
## సామ్రాజ్యాన్ని నిర్మించిన చక్రవర్తి చత్రపతి
### విజయ్ రామ్‌రెడ్డి



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 19 (నినాదం న్యూస్):** మొగల్ సామ్రాజ్యాన్ని కూల్చి మరాఠా సామ్రాజ్యాన్ని నిర్మించిన మహా చక్రవర్తి చత్రపతి శివాజీ మహారాజ్ అని గాజులరామారం డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు విజయ్ రామ్ రెడ్డి తెలిపారు.శివాజీ మహారాజ్ జయంతి వేడుకల సంధర్బంగా గాజులరామారం 125 డివిజన్ పరిధిలోని వివిధ బస్తీలు, కాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్థానిక పార్టీ ముఖ్య నేతలతో కలిసి ఆయన పాల్గొని శివాజీ విగ్రహాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ అజయ్ ప్రసాద్ గుప్తా నాగేష్ మాదేపురం అధ్యక్షులవెంకటరెడ్డి ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్ శేఖర్ గౌడ్ ఎన్టీఆర్ నగర్ బస్తి అధ్యక్షులు శివ శెట్టి నర్సింగ్ యాదవ్ కృష్ణ వెంకటేశ్ గౌడ్ రవికిరణ్ శంకర్ సుమన్ ప్రవీణ్ చిన్న శ్యామ్ ప్రతాప్ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చౌడేశ్వరి మందిరం వార్షికోత్సవ ఉత్సవాలు



**సదాశివపేట ఫిబ్రవరి 19(నినాదం న్యూస్):** సదాశివపేట పట్టణం హట్కర్ పేట్ లోని శ్రీ రామలింగ చౌడేశ్వరి మందిరం 25 వార్షికోత్సవ వారోత్సవాల ఘనంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా సోమవారం మందిరం ఆవరణలో 1008 బిల్వపత్రాలతో బిల్వార్చన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు భక్తులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శివాజీ జయంతి వేడుకల్లో పులిమామిడి రాజు



**సదాశివపేట ఫిబ్రవరి 19(నినాదం న్యూస్):** సదాశివపేట పట్టణంలోని పిఎస్ యంఎల్ కాలనీలో శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ 394 వ జయంతి వేడుకలకు ముఖ్య అతిథిగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు పులి మామిడి రాజు పాల్గొని శివాజీ మహారాజ్ కు పూజాకార్యక్రమం నిర్వహించి,జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పులిమామిడి రాజు మాట్లాడుతూ ముందుగా సదాశివపేట పట్టణ మరియు మండల మరియు సంగారెడ్డి జిల్లా ప్రజలందరికి శివాజి జయంతి శుభాకాంక్షలు తెలియ జేశారు. పులిమామిడి రాజు మాట్లాడుతూ భారత దేశాన మరాఠా సామ్రాజ్యాన్ని నెలకొల్పి, మొగల్ సామ్రాజ్యాన్ని ఎదిరించి మరాఠా వీరుడిగా పేరుగాంచిన భరతమాత ముద్దుబిడ్డ స్త్రీని గౌరవించి, హిందూ ధర్మానికి వన్నెతెచ్చిన వీరుడని తెలియజేశారు. నేటి యువత శివాజి మహారాజ్ సూచించిన బాటలో నడవాలని, తన పరిపాలనలో మహిళలకు పెద్ద పీఠ వేశారని, రైతులకు మంచి సుసంపన్నమైన పరిపాలన అందించారని పజలందరు కూడా వారి సూచనలను ఆచరణలో పెట్టాలని ప్రజలను కోరడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో శివాజి యూత్ అధ్యక్షులు ఆపిల్, కార్యదర్శి సాయి కుమార్, శివ, కార్యకర్తలు ప్రీతం, ఓంకార్, సుధీర్, విజయ్ కుమార్, వీరేశం, దత్తు, శీతల్ కుమార్ మరియు పీఎంర్ యువసేన నాయకులు అనిల్, గుణాకర్, చిన్న, వెంకట్, తాలెల్మ రమేష్, నల్ల సాయి కిరణ్, సోమశంకర్ మొదలగువారు పాల్గొన్నారు.

### అధికారుల నిర్లక్ష్యం వల్లనే
## అభివృద్ధి పనులు జరగట్లేదు
### శివాజీ చిత్ర పటానికి నివాళులర్పించిన కార్పొరేటర్ శ్రవణ్






**మల్కాజిగిరి, ఫిబ్రవరి 19 (నినాదం న్యూస్):** జిహెచ్ఎంసి కౌన్సిల్ సమావేశానికి కార్పొరేటర్ శ్రవణ్ సోమవారం జరిగిన కౌన్సిల్ సమావేశానికి చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా చిత్రపటాన్ని పట్టుకొని హాజరయ్యారు. అనంతరం శివాజీ చిత్రపటానికి నివాళులర్పించారు. పివి నర్సింహారావు కు భారతరత్న ఇవ్వడం సంతోష కరమణి, కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేసారు. ఈ సంధర్భంగా కార్పొరేటర్ శ్రవణ్ మాట్లాడుతూ లాంగ్ స్టాండింగ్, డిప్యూటేషన్, ఎక్స్ టెన్షన్ లో ఉన్న కొంతమంది అధికారుల నిర్లక్ష్యం వల్లనే అభివృద్ధి పనులు జరగట్లేదని, వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. ఔట్ సోర్సింగ్ లో ఇరవై సంవత్సరాలుగా కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని కోరారు.

# మేడారం జాతరకు సర్వం సిద్ధం

**ఈసారి ఎన్నో ప్రత్యేకతలు**



**వరంగల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 19 (నినాదం న్యూస్)**
వనదేవతలను భక్తులు ప్రశాంతంగా దర్శించుకునేలా క్యూ లైన్లు, జంపన్న వాగులో భక్తులు స్నానాలు చేసేందుకు పెద్ద ఎత్తున షవర్లు, పారిశుద్ధ్య నిర్వహణకు 4000 మంది కార్మికుల నియామకం.జాతర కోసం రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి 6 వేల బస్సులను మేడారానికి నడుపుతుంది. జాతరకు ముందు నుంచే పెద్ద సంఖ్యలో మేడారానికి భక్తులు తరలివస్తున్నారు. వీకెండ్ కావడంతో ఇవాళ మేడారంకు భక్తులు పోటెత్తారు. జాతరకు దేశంలోని వివిద ప్రాంతాల నుంచి మొత్తం సుమారు రెండు కోట్ల మంది వస్తారని ప్రభుత్వం అంచనా వేస్తోంది.వనదేవతలను భక్తులు ప్రశాంతంగా దర్శించుకునేలా క్యూ లైన్లు పెంచారు.జంపన్న వాగులో భక్తులు స్నానాలు చేసేందుకు పెద్ద ఎత్తున షవర్లు ఏర్పాటు చేశారు. పారిశుద్ధ్య నిర్వహణకు 4000 మంది కార్మికులను నియమించారు.జాతర కోసం రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి 6 వేల బస్సులను మేడారానికి నడుపుతుంది ప్రభుత్వం.ఈబస్సులను ఈ నెల 18 నుంచి 26 వరకు బస్సులను నడుపుతున్నారు.ఇందుకు 9 వేల మంది సిబ్బందిని నియమించారు. మేడారంలో 55 ఎకరాల విస్తీర్ణంలో తాతాలిక బస్‌స్టేషన్ ఏర్పాటు చేశారు. మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు వచ్చే భక్తుల కోసం దక్షిణ మధ్య రైల్వే 30 ప్రత్యేక రైళ్లను నడుపుతుంది.ఇక మేడారం జాతరకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు. జాతరకు వెళ్లే దారులన్నింటిని పోలీసులు పహారా కాస్తున్నారు.4,800 సీసీ కెమెరాలతో నిఘా పెట్టారు. ఐదుగురు ఐపీఎస్‌ల పర్యవేక్షణలో మావోయిస్టు యాక్షన్ టీం పై స్పెషల్ ఫోకస్ పెట్టారు పోలీసులు. విఐపి, వివిఐపిలకు ఎలాంటి ఢోకా లేదంటున్నారు పోలీసులు. ఇక జాతర కోసం అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకూడదనే ఉద్దేశంతో పోలీసులు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు.

## సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 19 (నినాదం న్యూస్)**
ఇమాంపేట ఎస్సీ గురుకుల పాఠశాల విద్యార్థినిలు వైష్ణవి, అస్మిత ఆత్మహత్యలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలెబోయిన కిరణ్ డిమాండ్ చేశారు .సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ భోజనం లో పురుగులు వస్తున్నాయని, నాణ్యత లేదని ప్రశ్నించిన విద్యార్థులను టార్గెట్ చేయడం వల్లనే విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నట్లుగా అనుమానాలు వినిపిస్తున్నాయని తెలిపారు. చనిపోయిన విద్యార్థినిల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## ప్రజల సమస్యల పరిష్కారం కొరకే ప్రజావాణి



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 19 (నినాదం న్యూస్)**
ప్రజల సమస్యల శాశ్వత పరిష్కారం కొరకే ప్రజావాణి కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం చేపడుతుందని జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమానికి అదనపు కలెక్టర్ వెంకటరెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా మండల స్థాయి అధికారులు ప్రజావాణి కార్యక్రమంలో తప్పనిసరిగా పాల్గొనాలని సూచించారు. వర్ష భావ పరిస్థితుల వలన వచ్చే వేసవి దృశ్య గ్రామీణ పట్టణ ప్రాంతాలలో త్రాగునీరు సమస్య ఉత్పన్నం కాకుంట అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన 319 దరఖాస్తులకు 215 దరఖాస్తులను పరిష్కరించామని, 104 దరఖాస్తులు పరిష్కార దిశలో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సీఈఓ అప్పారావు ,పిడి మధుసూదన్ రాజు ,డి ఎఫ్ ఓ సతీష్ కుమార్, మోహన్ బాబు, డిటిడిఓ శంకర్, ఇతరులు పాల్గొన్నారు.

## కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలి

**కోదాడ టౌన్, ఫిబ్రవరి 19 (నినాదం న్యూస్)**
వివిధ రంగాలలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఎం. ముత్యాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కోదాడ పట్టణంలో సోమవారం సిఐటియు కార్యాలయంలో సామిల్ వర్కర్స్ యూనియన్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా కోదాడ పట్టణంలో వివిధ సామిల్ లో పనిచేస్తున్న సా మిల్లు కార్మికులకులు అతి తక్కువ వేతనంతో పనిచేస్తున్నారని దేశంలో రాష్ట్రంలో రోజు రోజుకు నిత్యవసర వస్తువుల ధరలు కూరగాయలు ధరలు పెరుగుచున్న ,కానీ వారికి కనీస వేతనం పెరగడం లేదని,, వారితో పాటు వివిధ కార్మిక రంగాలలో పనిచేస్తున్న కార్మికులకు నెలకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని,, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని వారన్నారు..కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని, వారన్నారు. కార్మికులకు పిఎఫ్ ఎస్ఐ గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం, తోపాటు రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీ పథకాలలో సామిల్లు కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ పథకం అందించాలని



వారన్నారు.అనంతరం నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది నూతన అధ్యక్షులుగా నాగేల్ల రాములు, కార్యదర్శిగా వాంకుడోత్ శీను, ఉపాధ్యక్షులుగా కొరివి పిచ్చయ్య, సహాయ కార్యదర్శిగా పంది రాంబ్రహ్మం ,కోశాధికారిగా బానోత్ బాబు , తో పాటు పదిమంది కమిటీ సభ్యులతో కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ ఈ యొక్క సమావేశంలో గంటెల శ్రీనుపిడతల కొండయ్య ఎస్ రమేష్ జి వెంకటేష్ రాంకోటి. చంద్రశేఖర్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ద్వారా స్వీకరించిన ఆర్జీలను జాప్యం లేకుండా పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి

**నల్గొండ బ్యూరో, ఫిబ్రవరి 19 (నినాదం న్యూస్)**
ప్రజావాణి ద్వారా స్వీకరించిన ఆర్జీలను జాప్యం లేకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి వారి సమస్యలపై ఆర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు ఆర్జీదారులు సమర్పించిన ఆర్జీల పై జిల్లా కలెక్టర్ ఆయా శాఖల అధికారులను తన వద్దకు పిలిపించుకొని వారి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకొన్నారు. అలాగే మరి కొన్ని



ఆర్జిల పరిష్కారానికి పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమానికి రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీనివాస్,జిల్లా అధికారులు హాజరై ప్రజలవద్దనుండి ఆర్జీలను స్వీకరించారు.

## అందరి సహకారంతోనే శాంతి భద్రతల పరిరక్షణ సాధ్యం

- పెద్దవంగర స్టేషన్ హౌస్ ఆఫీసర్ బానోత్ మహేష్
- నూతన ఎస్ఐని మర్యాదపూర్వకంగా కలిసిన జర్నలిస్టులు

**తొర్రూరు, ఫిబ్రవరి 19 (నినాదం న్యూస్)**
అందరి సహకారంతోనే శాంతి భద్రతల పరిరక్షణ సాధ్యపడుతుందని పెద్దవంగర స్టేషన్ హౌస్ ఆఫీసర్ బానోత్ మహేష్ అన్నారు. సోమవారం పెద్దవంగర మండల స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా స్థానిక వర్కింగ్ జర్నలిస్టులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మహేష్ మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో పత్రికలు, పాత్రికేయుల పాత్ర ఎనలేనిదని అధికారులు ప్రజా ప్రతినిధులు నాయకులు ప్రజలు పాత్రికేయుల సమిష్టి కృషితోనే శాంతి భద్రతల పరిరక్షణ సాధ్యపడుతుందని అన్నారు. మండలంలో శాంతి



భద్రత ల పరిరక్షణకు అహర్నిశలు కృషి చేస్తానని, మండలంలో ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు జరిగితే ప్రజలు పోలీసుల దృష్టికి తీసుకురావాలని కోరారు. మర్యాదపూర్వకంగా కలిసిన వారిలో జర్నలిస్టులు సదానందం, శ్రీనివాస్, బాలాజీ, యాకన్న, వేణు, రాజు, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 19 (నినాదం న్యూస్)**
ప్రజల సమస్యలను తక్షణం స్పందించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ జిల్లా అధికారులని ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలోని సమావేశమందిరంలో ప్రజావాణి నిర్వహించి 84 విజ్ఞప్తులు స్వీకరించారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన సుతారపు సరళ సర్వే నెంబర్ 551/12సి లో 3ఎకరాలు అసైన్డ్ భూమి కొనుగోలు చేసి 25 సంవత్సరాలు అయ్యిందని పట్టా ఇవ్వాలని, మరిపెడకు చెందిన మారం రాజు వెంకట అప్పారావు దరఖాస్తు ఇస్తూ 405, 406లలోని 5 ఎకరాలు తనకు విక్రయించిన కొమ్ము సత్యనారాయణనే తన పేరుపై పట్టా చేయించు కున్నారని, జిల్లాలోని చెరువులు, కుంటలలోని అక్రమ కట్టడాలు తొలగించాలని తోట యాదగిరి, శ్రీను, గురుమూర్తి దరఖాస్తు అందించారు. సీరోలులోని 65, 66లలో సర్వేయర్



కొందరితో కుమ్ముక్కయి ఇబ్బందులకు గురిచేస్తున్నారని, కురవి మండలం రాజోలులో ఎస్.కే.సైదులు ముస్లిం మైనారిటీలమని, వచ్చే రంజాన్ కు ఆర్థిక సహాయం అందించాలని దరఖాస్తులు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణిలో అందించిన ప్రతి దరఖాస్తుకు తప్పనిసరిగా సమాధానం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టొప్పో, డేవిడ్, జడ్పి సిఈఓ రమాదేవి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# వేతనాలు లేక అవస్థలు పడుతున్న జర్నలిస్టులను ప్రభుత్వం ఆదుకోవాలి

- 60 సంవత్సరాలు నిండిన జర్నలిస్టులకు 10వేల రూపాయల పెన్షన్ అందజేయాలి
- టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా నాయకులు కొమ్మనబోయిన యాకయ్య
- పక్షవాతం వచ్చిన సీనియర్ జర్నలిస్టు దాసుకు టిడబ్ల్యూజేఎఫ్ నాయకుల పరామర్శ

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 19 (నినాదం న్యూస్)
వేతనాలు లేక పూట గడవని పరిస్థితుల్లో అవస్థలు పడుతూ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేద వర్కింగ్ జర్నలిస్టులను ప్రభుత్వం ఆదుకొని, 60 సంవత్సరాలు నిండిన జర్నలిస్టులకు 10వేల రూపాయల



పెన్షన్ అందజేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) జిల్లా నాయకులు కొమ్మనబోయిన యాకయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వారం రోజుల క్రితం సీనియర్ జర్నలిస్టు గులగట్టు దాసుకు పెరాలసిస్ (పక్షవాతం) రాగా సోమవారం తన స్వగ్రామం దాట్లలోని వారి స్వగృహానికి వెళ్లి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా యాకయ్య మాట్లాడుతూ, ప్రజలకు సేవ చేయాలని భావంతో జర్నలిజం వృత్తిలో కొనసాగుతూ వేతనాలు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేద వర్కింగ్ జర్నలిస్టులను ప్రభుత్వాలు వాడుకుంటున్నాయి తప్ప జర్నలిస్టులకు సహకారం అందించిన దాఖలాలు లేవని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎలక్షన్లు వచ్చిన ప్రతిసారి పార్టీలు, నాయకులు జర్నలిస్టులకు అది చేస్తాం ఇది చేస్తాం అని హామీలు ఇవ్వడం తప్ప ఏ ఒక్క హామీని నెరవేర్చిన దాఖలాలు లేవని విమర్శించారు. ఇప్పటికైనా వేతనాలు లేకుండా వర్కింగ్ జర్నలిస్టులుగా కొనసాగుతున్న వారికి ప్రభుత్వం స్పందించి వేతనాలు అందించే దిశగా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. పరామర్శించిన వారిలో టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు చేను రామకృష్ణ, ఉడుగుల ఐలయ్య, భూతం రమేష్ తదితరులు ఉన్నారు.

## తీదేడులో అండర్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బాలు నాయక్



**చింతపల్లి, ఫిబ్రవరి 19 (నినాదం న్యూస్)**
మండలంలోని తీదేడు గ్రామంలో అండర్ డ్రైనేజి పనుల నిర్మాణం కోసం స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో కనీస వసతులు ఏర్పాటు చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో ఎం పి పి కొండూరు భవాని పవన్ కుమార్,ఎం పిడిఓ సుజాత, తీదేడు మాజీ సర్పంచ్ కాయితి జితేందర్ రెడ్డి, డిఇ ఇ జీవన్ సింగ్,ప్రత్యేక ఆఫీసర్ గోవిందా రెడ్డి,పంచాయితీ కార్యదర్శి అశోక్ కుమార్,మాజీ సర్పంచ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్ యాదవ్, మాజీ ఉప సర్పంచ్ ధరణిపతి రమణ రావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం,డి సి సి ఉపాధ్యక్షులు దొంతం సంజీవ రెడ్డి, అంగిరేకుల గోవర్ధన్, గుండ్లపల్లి నర్సింహ రెడ్డి,అశోక్, బుడిగా మల్లేష్, దాసరి మారయ్య,శివర్ల శంకర్ యాదవ్,కొరివి యాదగిరి,గునమోని శ్రీనివాస్ ముదిరాజ్, ఈడమోని శ్రీనివాస్ యాదవ్, చికిలం శ్రీను,గునమోని వెంకటేష్,ఐతమోని వెంకటయ్య, మల్లిగారి యాదయ్య,సందే బిక్షం,వెంకటయ్య,బలగొని శ్రీనివాస్,నర్సింహ,దాసరి మల్లేష్, ఉడుత లింగయ్య,శివర్ల అంజయ్య,పల్లా వెంకటయ్య,దాసరి రాజు యాదవ్,దాసరి యాదయ్య, మెరిక లచ్చయ్య ,బెక్కం శ్రీను,కాయితి వెంకట్ రెడ్డి,రాశిక వెంకటేష్, గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రానున్న లోక్ సభ సాధారణ ఎన్నికలలో నోడల్ అధికారుల పాత్ర ముఖ్యం

- జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి



**నల్గొండ బ్యూరో, ఫిబ్రవరి 19 (నినాదం న్యూస్)**
రానున్న లోక్ సభ సాధారణ ఎన్నికలలో నోడల్ అధికారుల పాత్ర ముఖ్యమని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అన్నారు.నోడల్ అధికారులందరు వారి బాధ్యతలను ,వారి పాత్రను తెలుసుకొని ఎన్నికల నిబంధనల ప్రకారం విధులు నిర్వర్తించాలని తెలిపారు. సోమవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ని సమావేశ మందిరంలో పార్లమెంట్ ఎన్నికలకు నియమించబడిన నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు సుమారు 20 మంది జిల్లా అధికారులను నోడల్ అధికారులుగా నియమించినట్లు తెలిపారు. సీనియర్ సిటీజన్లు,ట్రాన్స్ జెండర్లు, దివ్యంగ ఓటర్ల హోమ్ వోటింగ్ విధానం ఓటు హక్కు,ఓటు ప్రాధాన్యత పై డిగ్రీ కళాశాలలు, ఉన్నత విద్య సంస్థలలో అవగాహన కార్యక్రమాల నిర్వహన, మాడల్ పోలింగ్ కేంద్రాలను మంచి డిజైన్లతో రూపందించడం,ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు,సి -విజిల్,ఫిర్యాదుల స్వీకరణ,పోస్టల్ బ్యాలెట్,పోలింగ్ కేంద్రాలలో సౌకర్యాలు తదితర అంశాలపై నియమించబడిన నోడల్ అధికారులు వారి విధులు జాగ్రత్తగా నిర్వహించాలన్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీనివాస్,అదనపు ఎస్ పి రాములు నాయక్,పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ కోటేశ్వర రావు,జెడ్ పి సి ఈ ఓ ప్రేమ్ కరణ్ రెడ్డి,నోడల్ అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## సమయపాలన పాటించని వార్డెన్ల పైన చర్యలు తీసుకోవాలి

- స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షులు పట్ల మధు



**తొర్రూరు, ఫిబ్రవరి 19 (నినాదం న్యూస్)**
సమయపాలన పాటించడం లేదు సంక్షేమ హస్టల్ల వార్డెన్ల పైన చర్యలు తీసుకోవాలని స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఎఫ్ఐ) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు పట్ల మధు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్.ఎఫ్.ఐ తొర్రూరు మండల కమిటీ ఆద్వర్యంలో ఎ.వో నారాయణ మూర్తికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ వార్డన్లు తమ ఇష్టారీతిగా వ్యవహరిస్తూ.. హజరు కాకున్న అంటెడెన్స్ వేసుకుంటున్నారని తెలిపారు. చాలా హస్టల్లో సరిగ్గా మోను చార్ట్ కూడా లేదని అన్నారు. వీరికి జిల్లా అధికారులు అండదండాలతో ఉండడంలతో రెచ్చిపోతున్నారన్నారు. మండలంలోని హస్టల్లో ఆకస్మిక తనిఖీలు కూడా నిర్వహించడం లేదని అన్నారు. మోను ప్రకారం భోజనం పెట్టకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. తక్షణమే అలాంటి వారి పై చర్యలు తీసుకోవాలని, లేని యెడల పేద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చారించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు సమంత్ నాయకులు చరణ్, మహేష్,సోని, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి

- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



**నల్గొండ బ్యూరో, ఫిబ్రవరి 19 (నినాదం న్యూస్)**
ఈ నెల 26వ తేదిన ఉదయం 9 గంటలకు.. నల్గొండ మహాత్మాగాంధీ యూనివర్సిటీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నల్గొండ యువతకు పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రభుత్వానికి చెందిన టాస్క్ మరియు తెలంగాణ ఫెసిలిటీ మేనేజ్ మెంట్ కౌన్సిల్ సహకారంతో నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళా పోస్టర్ ను ఇవ్వాల బంజరాహిల్స్ లోని మంత్రుల నివాస సముదాయంలో ఆయన విడుదల చేశారు. అనంతరం మాట్లాడిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నల్గొండలో ప్రతీ యువతీ, యువకుడికి ఉద్యోగ ఉపాధి కలిగించేలా కృషి చేస్తానని తెలిపారు. అందుకోసం ప్రతీరోజు వివిధ సంస్థలతో సమావేశాలు జరుపుతూ.. నిజమైన సంస్థల్ని గుర్తిస్తున్నామని, వాటిలో ఉన్న ఉద్యోగ ఖాళీలను గుర్తించి జాబ్ మేళాను నిర్వహిస్తున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో ఏర్పాటు చేయబోయే నల్గొండ స్కిల్ సెంటర్ ద్వారా ఒక్కో సెషన్ లో పదివేల మందికి ట్రైనింగ్ ఇచ్చి ఉద్యోగ కల్పన చేస్తామని మంత్రి కోమటిరెడ్డి ప్రకటించారు.ఈ కార్యక్రమంలో కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ సీఈఓ గోనారెడ్డి,టాస్క్ సీఈఓ శ్రీకాంత్ సిన్హా, సిఎఫ్ఎమ్సీ సీఈఓ సత్యనారాయణ, ప్లేస్ మెంట్ డైరెక్టర్ ప్రదీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డిండి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేయడమే ప్రభుత్వ లక్ష్యం



**చింతపల్లి, ఫిబ్రవరి 19 (నినాదం న్యూస్)**
డిండి ఎత్తిపోతల పథకాన్ని పూర్తిచేసి సాగు తాగునీరు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. మండలంలోని మల్లారెడ్డి పల్లి గ్రామంలోని రైతు వేదిక లో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలోని డిండి ఎత్తిపోతల పథకం, ఎస్ ఎల్ బి సి సొరంగం మార్గం ద్వారా నీరు అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు . మల్లారెడ్డి పల్లి గ్రామానికి సబ్ స్టేషన్ మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో ప్రతి కార్యకర్త పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, పార్టీ నాయకులు దంతం సంజీవరెడ్డి, ఎరుకల వెంకటయ్య గౌడ్ ,ఏ నాగభూషణం, పవన్ కుమార్, ఎంపీడీవో సుజాత, పంచాయతీ రాజ్ డి ఇ ఇ జీవన్ సింగ్, తదితరులు పాల్గొన్నారు

## సరిహద్దు వాగు సమస్యను పరిష్కరించండి

- నిజామాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో జాన్కంపేట్ గ్రామస్తుల ఆందోళన



**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 19 (నినాదం న్యూస్)**
గత ఏళ్ల తరబడిగా ఉన్న తమ ఇరు గ్రామాల సమస్య పరిష్కరించాలంటూ వేల్పూర్ మండలం జానకంపేట గ్రామస్తులు నూతన కలెక్టరేట్ లోని ప్రజావాణిలో బైటాయించారు. సోమవారం ప్రజావాణి పురస్కరించుకుని గ్రామస్తులు కలెక్టరేట్ ఎదుట బైటాయించి నిరసన తెలిపారు. పచ్చల నదుకుడ గ్రామస్తులు కావాలని సమస్యను సృష్టిస్తున్నారని జానకంపేటకు చెందిన గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. తమ ఇరు గ్రామాలకు సంబంధించిన ఈ సరిహద్దు వాగు విషయంలో ఆర్మూర్ ఆర్డీవో నిర్లక్ష్యంగా వ్యవహరించడమే కాకుండా పచ్చల నడుకుడా గ్రామస్తులకు ఏకపక్షంగా మద్దతునిస్తూ తమను తమ గ్రామస్తులను ఇబ్బంది పెడుతున్నారని జానకంపేట గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే తమ ఇరు గ్రామాల మధ్య ఉన్న ఈ వాగు సమస్యను అధికారులు తక్షణమే పరిష్కరించి గ్రామాల మధ్య శాంతిభద్రతలు నెలకొల్పోయిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. అదేవిధంగా పచ్చల నడుకుడా గ్రామానికి చెందిన ఓ ప్రజా ప్రతినిధి కావాలని తమ గ్రామం ఐ కక్షపూరితంగా వ్యవహరిస్తూ అధికారులకు ఒత్తిడి తెస్తూ తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే సంబంధిత ఆర్డిఓ ప్రజావాణిలోకి వచ్చి తమ సమస్యను పరిష్కరించే విధంగా స్పష్టమైన హామీ ఇవ్వాలని గ్రామస్తులు బైఠాయించారు.

# పదో తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్

**వనపర్తి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 19 (నినాదం న్యూస్)**
మార్చి, 18 నుండి ప్రారంభం కానున్న పదవ తరగతి పరీక్షలు, ఫిబ్రవరి, 28 నుండి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ పరీక్షలను వనపర్తి జిల్లాలో పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆదేశించారు. సోమవారం ఉదయం ప్రజావాణి హాల్లో పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహణ పై జిల్లా స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫిబ్రవరి, 28 నుండి మార్చి 16వ తేదీ వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు ఉంటాయని, మార్చి, 18వ తేది నుండి పదవ తరగతి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు లైన్ డిపార్ట్మెంట్ లు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లో అన్ని మౌలిక వసతులు సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. సరిపడా బెంచీలు, సిసి కెమెరాలు, తాగు నీరు, విద్యుత్, లైట్లు, మరుగుదొడ్లు శుభ్రంగా ఉంచటం, పరిసరాలు పరిశుభ్రంగా చేయించుకోవటం, ప్రథమ చికిత్స వంటి అన్ని మౌలిక వసతులు ఉండాలని ఆదేశించారు. ప్రశ్న పత్రాల కస్టడీ సెక్యూరిటీ రూమ్, ఉదయం నిబంధనల మేరకు ప్రశ్న పత్రాల తరలింపు, సిసి కెమెరాల ముందు మాత్రమే ప్రశ్న పత్రాలు తెరవడం వంటి జాగ్రత్తలు ముందస్తు గా చేపట్టాలని సూచించారు. పరీక్షలు నిర్వహించే సమయంలో జిరాక్స్ సెంటర్ లు మూసి ఉంచాలని, 144 సెక్షన్ అమలు చేయాలని సూచించారు. పరీక్షల సమయంలో విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా సమయానికి ఆర్టీసి బస్సు లు నడపాలని సూచించారు. పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని, ఎట్టిపరిస్థితుల్లో చిట్టిలు, మాల్ ప్రాక్టీస్ నడవటానికి వీలు లేదన్నారు. నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. మున్సిపాలిటీ, గ్రామ పంచాయితీ అధికారులు పరీక్ష కేంద్రాల వద్ద పారిశుధ్యం పై బాధ్యతలు తీసుకోవాలని ఆదేశించారు. ఫిబ్రవరి 28 నుండి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ పరీక్షకు వనపర్తి జిల్లాలో మొదటి సంవత్సరం 6576 మంది విద్యార్థులు, 5881 ద్వితీయ సంవత్సరం విద్యార్థులు వెరసి 12,457 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు 25 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఇద్దరు సిట్టింగ్ స్క్వాడ్, ఒక ఫ్లయింగ్ స్క్వాడ్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మార్చి 18 నుండి ప్రారంభం కానున్న పదవ తరగతి పరీక్షలకు 6906 మంది రెగ్యులర్ విద్యార్థులు, 63 మంది ప్రైవేట్ విద్యార్థులు ఈసారి పరీక్ష రాయనున్నట్లు తెలిపారు. పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు 35 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం



జరిగింది. ముగ్గురు ఫ్లయింగ్ స్క్వాడ్ లను నియమించనున్నట్లు తెలిపారు. విద్యార్థులకు చెకింగ్ పకడ్బందీగా చేయటం, మాల్ ప్రాక్టీస్ జరుగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వేసవి కాలంలో పరీక్షలు జరుగుచున్నందున తాగునీరు, ప్రథమ చికిత్సలో సరిపడా ఒ.ఆర్.ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచటం జరగాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విశ్వకర్మ పథకానికి అర్హులైన వారందరూ నమోదు చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి

**నల్గొండ బ్యూరో, ఫిబ్రవరి 19 (నినాదం న్యూస్)**
ప్రధాన మంత్రి విశ్వకర్మ పథకం కింద అర్హులైన వృత్తుల వారందరు నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి కోరారు.సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఉన్న ఉదయాదిత్య భవన్ లో ప్రదాన మంత్రి విశ్వకర్మ పథకం పై జిల్లా పరిశ్రమల శాఖ నిర్వహించిన ఒక రోజు సెమినార్,అవగాహన సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ పథకం మంచి ఉపయోగకరమైనదని, ముఖ్యంగా కులవృత్తి చేసుకునే వారికి ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ పథకం కింద కేవలం 5 శాతం తక్కువ వడ్డీకి రుణం పొందవచ్చని, సబ్సిడీ సైతం ఉంటుందని, వివిధ వృత్తులు చేసుకునే వారికి శిక్షణ ఇవ్వడం ,మార్కెటింగ్ తో పాటు, నైపుణ్యాలను అభివృద్ధి చేసుకునేందుకు చక్కగా ఉపయోగపడుతుందని తెలిపారు. ఇదివరకే కులవృత్తి చేసుకునేవారు వారి వృత్తిలో నిరంతరం కొనసాగడమే కాకుండా వారి నైపుణ్యాలను ఇంకా పెంపొందించుకోవచ్చని అన్నారు. ఇప్పటివరకు ఈ పథకం కింద జిల్లాలో సుమారు 11,000 మంది నమోదు చేసుకున్నారని, జిల్లా, మండలం, గ్రామీణ స్థాయిలో ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం కింద యూనిట్లను ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. నల్గొండ జిల్లాలో టెక్స్ టైల్ కు మంచి అవకాశం ఉన్నందున దానిపై నేత కార్మికులు దృష్టి




సారించవచ్చని అన్నారు. మొదటిసారి లక్ష రూపాయల వరకుఎలాంటి గ్యారెంటీ లేకుండా రుణం పొందవచ్చని,తీసుకున్న రుణాన్ని సక్రమంగా చెల్లిస్తే తిరిగి ఎక్కువ మొత్తంలో రుణం తీసుకొనే అవకాశం ఉందని, అందువల్ల అర్హులైన వృత్తుల వారందరూ ఈ పథకం కింద నమోదు చేసుకోవాలని కోరారు. ముఖ్యంగా మహిళ ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ముందుకు వచ్చి నమోదు చేసుకోవాలని చెప్పారు.జిల్లా పరిశ్రమల మేనేజర్ కోటేశ్వరరావు, ఎం ఎస్ ఎం ఈ కో-ఆర్డినేటర్ నవీన్ ,మెప్మా పీడీ కరుణాకర్, మహిళాశిశు సంక్షేమ అధికారిని కృష్ణవేణి, 18 కులవృత్తుల సంఘాల అధ్యక్షులు, తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

## విద్యాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట



**చింతపల్లి, ఫిబ్రవరి 19 (నినాదం న్యూస్)**
విద్యాభివృద్ధి కోసం తమ ప్రభుత్వం పెద్దపీట వేసినట్లు స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ తెలిపారు. మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను ఆయన సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా చిన్నారుల చేత కొద్దిసేపు పిచ్చా పాటి మాట్లాడారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచడానికి కృషి చేయాలని ఉపాధ్యాయులు ఆయన కోరారు. పాఠశాల భవన దుస్థితిని ఆయన గమనించి , పాఠశాల భవన నిర్మాణం కోసం నిధులు మంజూరు చేస్తున్నట్లు ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, జిల్లా నాయకుడు డి .సంజీవరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం, పల్లా వెంకటయ్య తదితరులు ఉన్నారు.

## వరంగల్ పోలీస్‌కు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలి

- వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ

**వరంగల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 19 (నినాదం న్యూస్)**
వరంగల్ పోలీస్ కమిషనరేట్‌కు కీర్తి ప్రతిష్టలు తీసుకవచ్చే రీతిలో విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ట్రైనీ కానిస్టేబుళ్ళకు పోలీస్ కమిషనర్ సూచించారు. పోలీస్ కానిస్టేబుళ్ళ నియామకంలో భాగంగా స్టయిఫండరీ ట్రైనీ పోలీస్ కానిస్టేబుళ్ళగా ఎంపికై తొమ్మిది నెలల శిక్షణకు వెళ్ళుతున్న ట్రైనీ కానిస్టేబుళ్లతో వరంగల్ పోలీస్ కమిషనర్ సోమవారం సమావేశమయ్యారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నిర్వహించిన పోలీస్ కానిస్టేబుళ్ళ నియామాకాల్లో మొత్తం 658 అభ్యర్థులు ట్రైనీ కానిస్టేబుళ్లుగా ఎంపిక కాగా ఇందులో 472 మంది పురుషుల్లో 291 మంది సివిల్ ట్రైనీ కానిస్టేబుళ్ళు, 181 మంది ఆర్మ్డ్ రిజర్వ్ ట్రైనీ కానిస్టేబుళ్ళు వున్నారు. అలాగే 196 మంది మహిళా ట్రైనీ కానిస్టేబుళ్ళల్లో141 మంది మహిళలు సివిల్ ట్రైనీ కానిస్టేబుళ్ళు, 45 మంది మహిళా ఆర్మ్డ్ రిజర్వ్ ట్రైనీ కానిస్టేబుళ్ళు వున్నారు. వీరందరికి తెలంగాణ రాష్ట్ర పోలీస్ అకాడమీతో పాటు పిటిసి అంబర్ పేట, మేడ్చల్ పిటిసి, యూసుఫ్‌గూడ బెటాలియన్‌ల్లో తొమ్మిది నెలల శిక్షణ అందజేయబడుతుందని. నేటి పరిస్థితులకు తగ్గట్లుగా ప్రజలకు



సేవలందించే రీతిలో ట్రైనీ కానిస్టేబుళ్ళకు శిక్షణ సమయంలో మానసికంగా, శారీరకంగా, అలాగే వివిధ అంశాలపై అవగాహన కల్పించే తరహాలో శిక్షణ అందజేయబడుతుందని. మీరు ఎలాంటి పరిస్థితులోన్కైనా విజయంగా సాధించే తరహాలో శిక్షణ అందించబడుతుందని, మీరూ పొందే శిక్షణతో మీరు పదవీవిరమణ పోందే వరకు ఎలాంటి సమస్య వచ్చిన ఎదుర్కొనే పోలీస్ అధికారిగా రూపాంతరం చెందుతారని పోలీస్ కమిషనర్ తెలిపారు. అనంతరం శిక్షణకు తరలివెళ్తున్న ట్రైనీ కానిస్టేబుళ్ళకు అందిస్తున్న కిట్ ఆర్టికల్స్ పోలీస్ కమిషనర్ అధికారులతో కల్సి పరిశీలించారు. ఈ సమావేశంలో అదనపు డిసిపి రాగ్యానాయక్, ఎసిపి అనంతయ్య, ఆర్ ఐలు స్పర్జన్, శ్రీధర్, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గోన్నారు.

## పెద్దమ్మతల్లి గుడి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**వరంగల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 19 (నినాదం న్యూస్)**
గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్ 43వ డివిజన్ తిమ్మాపూర్ గ్రామం లో ముదిరాజ్ సంఘం వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న పెదమ్మతల్లి గుడి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొని కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే, మాజీ ఐపీఎస్ అధికారి కె ఆర్ నాగరాజు. అనంతరం ఆయన మాట్లాడుతూ నా సిడిఎఫ్ నిధుల నుంచి గుడికి నిధులు కేటాయిస్తానని, ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు, 43వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల, తదితరులు పాల్గొన్నారు.

## వర్ధన్నపేట ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపిడిఓ

**వరంగల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 19 (నినాదం న్యూస్)**
వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు, మాజీ ఐపీఎస్ అధికారిని హనుమకొండ లోని సుబేదారి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు పర్వతగిరి మండల నూతన ఎంపిడివో గా నియమితులైన శంకర్ నాయక్ మర్యాదపూర్వకంగా కలిసి బొకే ఇచ్చి, శాలువాతో ఘనంగా సన్మానించినారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్, పర్వతగిరి ఎంపిటిసి బొట్ల మహేంద్ర, వడ్లకొండ ఎంపిటిసి అత్తి రేవతి కుమార్, సరోజన, ఎంపీటీసీ



సోమవారం లచ్చు నాయక్, కుందూరు వెంకటరెడ్డి, రాష్ట్ర నాయకులు మోహన్ నాయక్, బూత్ కన్వీనర్ ఇనగంటి సాంబశివరావు పాల్గొన్నారు.

## జడ్పీ చైర్మెన్ సీఈఓలను మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపీడీఓలు

**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 19 (నినాదం న్యూస్)**



ఇటీవల వివిధ జిల్లాల నుండి జిల్లాకు బదిలీపై వచ్చి వివిధ మండలాలలో బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీఓలు సోమవారం జెడ్పి కార్యాలయంలో జెడ్పి చైర్మన్, సీఈఓ ని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. అనంతరం 15వ ఆర్థిక సంఘం 2024-25 పనుల ప్రణాళికలు తయారుచేసి ఆన్లైన్ లో నమోదు చేయు విషయమై ఎంపీడీఓ లతో సమావేశం నిర్వహించిన జెడ్పి చైర్మన్ దాదన్నగారి విట్టల్ రావు, సీఈఓ బి. ఉషా లు అధికారులను ఆదేశించారు.

# 29న జరిగే మోటార్ సైకిల్ ర్యాలీ విజయవంతం చేయండి

- సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య

**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 19 (నినాదం న్యూస్)**
జిల్లాలో గల చక్కెర ఫ్యాక్టరీలను తెరిపించాలని ,ఎన్సీఎస్ఎఫ్ సారంగపూర్ చక్కెర ఫ్యాక్టరీని సబ్ కమిటీలో చేర్చి తెరిపించి నడిపించాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఎన్ఆర్ భవన్ లో నీలం రామచంద్రయ్య భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆకుల పాపయ్య ఎఐకెఎంఎస్ జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్యతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే చక్కెర ఫ్యాక్టరీలను తెరిపిస్తామని ఇచ్చిన హామీ మేరకు నిజాం షుగర్ ఫ్యాక్టరీలపై పరిశ్రమల శాఖ మంత్రి డి శ్రీధర్ బాబు నాయకత్వంలో సబ్ కమిటీ వేశారని దానిని మేము స్వాగిస్తున్నామని, ఇదే సందర్భంలో సబ్ కమిటీలో ఎన్సిఎస్ఎఫ్ ఫ్యాక్టరీ లేకపోవడాన్ని తాము విబేధిస్తున్నామన్నారు. ఎన్సిఎస్ఎఫ్ సారంగాపూర్ కూడా ఈ ప్రాంత రైతులు కూడా తెలంగాణలో భాగమైన అని మేం తెలియజేస్తున్నామని దీనిని కూడా సబ్ కమిటీల్లో చేర్చాలని మేము కోరుతున్నామన్నారు. ఎన్సిఎస్ఎఫ్ సారంగపూర్ చక్కెర ఫ్యాక్టరీ 1962 సంవత్సరంలో 23 వేలమంది రైతులు సభ్యులుగా 290 కోట్ల ములదనంతో 99 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పడిందని, నిత్యం ప్రజలతో కళకళలడుతూ నాలుగు నియోజకవర్గాల పరిధిలో వేలాదిమంది కార్మికులు వ్యవసాయ కూలీలతో కుటుంబాలతో 5000 మంది రైతు కుటుంబాలతో జీవితాలతో వెలుగు నింపిందన్నారు. గత పాలకులు తప్పుడు విధానాలు అవినీతి అధికారుల మూలంగా లాభాల బాటలో నడిపిన ఈ ఫ్యాక్టరీ 2008లో మూతపడిందని, గత టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే 100 రోజులు తెరిపిస్తామని రైతులకు హామీ ఇచ్చి మోసం చేశారన్నారు. ఈ చక్కెర ఫ్యాక్టరీలను ప్రభుత్వమే తెరిపించి నడిపించాలని డిమాండ్ తో సిపిఐ ఎంఎల్ ఆధ్వర్యంలో ఈనెల 29న భారీ బైక్ ర్యాలీని ఈ ఫ్యాక్టరీ పరిధిలోని నాలుగు శాసనసభ నియోజకవర్గంలో నిర్వహిస్తున్నామన్నారు.




ఈ బైక్ ర్యాలీలో రైతులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలి సంఘం పార్టీ నాయకులు నీలం సాయిబాబా, జెల్ల మురళి. సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# పసికందు కిడ్నాప్‌ను చేధించిన పోలీస్‌లు

- నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపిన పోలీస్‌లు

**కరీంనగర్, ఫిబ్రవరి 19 (నినాదం న్యూస్)**
కరీంనగర్ మాతశిషు హాస్పిటల్ నందు 3 రోజుల పాపను ఆదివారం రోజున ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు కిడ్నాప్ చేసారని హాస్పిటల్ సిబ్బంది సమాచారం ఇవ్వగా కరీంనగర్ టౌన్ ఎసిపి గోపతి నరేందర్ , 2 టౌన్ పీస్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ వెంకటేష్ తన సిబ్బంది తో సంయుక్తఅంగ సంగటన స్థలానికి చేరుకొని సీసీటీవీ కెమెరా లను పరిశీలించి అట్టి పాపను ఎవరు తీసుకేల్లరో అని గుర్తించుటకు పీస్ కరీంనగర్ 2 టౌన్ సిబ్బంది టాస్కోర్స్ సిబ్బంది, ఎస్ బి సిబ్బంది ప్రత్యేక బృందాలుగా నిర్మల మనోహ్రామ్ , 24 ఇయర్స్ , అసిఫ్నగర్ కొత్తపల్లి , కరీంనగర్ , నేటివ్ అఫ్ బీహార్ స్టేట్ ఈ నెల 16న కరీంనగర్ మాతశిషు హాస్పిటల్ నందు తనకు ఒక ఆడ శిశువు పుట్టగా తన 3 రోజుల పాపను ఆదివారం రోజున ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు కిడ్నాప్ చేసారని పీస్ కరీంనగర్ 2 టౌన్ నందు ఫిర్యాదు ఇవ్వగా 2 టౌన్ పీస్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ ఓ వెంకటేష్ కేసు నమోదు చేసి కరీంనగర్ టౌన్ ఏసీపీ ఆధ్వర్యములో పీస్ కరీంనగర్ 2 టౌన్



సిబ్బంది టాస్కోర్స్ సిబ్బంది. ఎస్ బి సిబ్బంది ప్రత్యేక బృందాలుగా ఏర్పడి సీసీటీవీ లను పరిక్షించుతూ టెక్నికల్ ఎవిడెన్స్ ల ద్వార పాపను తీసుకెళ్ళిన వ్యక్తిని గుర్తించి తక్కళ్ళపల్లి గ్రామం పెద్దపల్లి జిల్లా లో బొమ్మ ముక్కెర కవిత పద్మ అశోక్, 35 సామ్ లు. కులం గౌడ్, తక్కళ్ళపల్లి అను ఆమెను పట్టుకొని విచారించగా ఆమెకు పిల్లలు లేనందున జమ్మికుంట లోని ఎర్రమరాజు జగ్గంరాజు నరసింహరాజు, 75,సం కులం బర్రాజు, జమ్మికుంట అను డాక్టర్ సలహా మేరకు కరీంనగర్ కి వచ్చి కరీంనగర్ మాతశిషు హాస్పిటల్ నందు ఎవరినైనా కిడ్నాప్ చేద్దామని పాప గురించి వెతుకుచుండగా ఒక బాబు వద్ద ఒక పాప కనిపించగా అతనికి తెలుగు సరిగ్గా రానందున నేను పాపకి వాక్సిన్ వేసుకొని వస్తానని మాయమాటలు చెప్పి అతని వధ నుండి అట్టి పాపను తీసుకొని నడుచుకుంటూ ఆటో వద్దకి వెల్లి ఆటో లో కరీంనగర్ బస్టాండ్ కి వెల్లి అక్కడి నుండి జమ్మికుంట బస్సు లో వెల్లి అక్కడ ఎర్రమరాజు జగ్గంరాజు అను డాక్టర్ కి చూపించగా అతను చూసి పాపకి పాలు తెప్పించి త్రాగించి పాపా భాగుందని చెప్పగా అక్కడి నుండి పాపను తీసుకొని బస్ లో తన స్వగ్రామం తక్కళ్ళపల్లి కి వేల్లినానని, పాపను నా వద్దనే ఉంచుకొని పాపను నా స్వంత పనులకు, అవసరాల నిమ్మితం వాడుకొని డబ్బులు సంపాదించాలనే దురుద్దేశంతో అట్టి పాపను ఎతుకొని వేల్లినానని ఆమె తెలిపినది. ఇట్టి అపహరణకు గురి అయిన పాపను గుర్తించడములో కరీంనగర్ టౌన్ ఎసిపి -జి . నరేందర్ , -2 టౌన్ పి ఎస్ ఓ వెంకటేష్ , టౌన్ పిఎస్ -సి ఐ వి .82 సిబ్బంది, సి ఐ - కిరణ్ రెడ్డి సిబ్బంది చాకచక్యముగా వ్యవహరించి సీసీటీవీ టెక్నికల్ ఎవిడెన్సెస్ ల ద్వార పాపను తీసుకెళ్ళిన వ్యక్తిని గుర్తించి అట్టి పాపను తన ఒడికి చేర్చినారు.

## ఎమ్మెల్యేను కలిసిన సంక్షేమ అధికారిణి



**జగిత్యాల, ఫిబ్రవరి 19 (నినాదం న్యూస్)**
జగిత్యాల జిల్లా సంక్షేమ శాఖ అధికారిగా నూతనంగా నియామకమైన వాణిశ్రీ సోమవారం జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ను ఎమ్మెల్యే క్వార్టర్స్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చం అందజేయగా, ఎమ్మెల్యే సంజయ్ వాణిశ్రీకి శుభాకాంక్షలు తెలిపారు. వారి వెంట కౌన్సిలర్ లు కూతురు రాజేష్ ,కప్పల శ్రీకాంత్, పిట్ట ధర్మరాజు తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్సీని కలిసిన సంక్షేమ అధికారిణి వాణిశ్రీ

**జగిత్యాల, ఫిబ్రవరి 19 (నినాదం న్యూస్)**
జగిత్యాల జిల్లా సంక్షేమ శాఖ అధికారిగా నూతనంగా నియామితులైన వాణిశ్రీ సోమవారం కరీంనగర్ పట్టభద్రులు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని వారి నివాసం ఇంద్రభవన్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చం అందజేయగా, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వాణిశ్రీకి శుభాకాంక్షలు తెలిపారు. వారి వెంట స్థానిక పిఎంపి వైద్యులు నాగరాజు ఉన్నారు.



## ఆలయ చైర్మన్ కొండ విజయ్‌ని సన్మానించిన మిత్ర బృందం...



**జమ్మికుంట, ఫిబ్రవరి 19 (నినాదం న్యూస్)**
ఇటీవల ఇల్లందకుంట మండలం సిరిసేడు గ్రామ శ్రీ అపర్ణ సోమేశ్వర స్వామి దేవాలయం నూతన చైర్మన్ గా ఎన్నికైన కొండ విజయ్ కి శుభాకాంక్షలు తెలుపుతూ సోమవారం జమ్మికుంట స్రవంతి కళాశాలలో మిత్రబృందం శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మిత్రులు మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అదిరోహించాలని గ్రామానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకు రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్రవంతి కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రావు, మిత్రులు రహమాన్, మహమ్మద్ అంకూస్, ఉదయ్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంట పట్టణ సీఐని ప్రశంసించిన సీపీ

- కరీంనగర్‌లో పాప మిస్సింగ్ కేసు పురోగతిలో జమ్మికుంట సిఐ పాత్ర కీలకం
- జమ్మికుంటలోని ఓ ప్రైవేట్ డాక్టర్ సూచన మేరకే పాప కిడ్నాప్
- పాపను సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు

**జమ్మికుంట, ఫిబ్రవరి 19 (నినాదం న్యూస్)**
కరీంనగర్ మాతా శిశు ఆస్పటల్ నుండి ఈనెల 16న అప్పుడే పుట్టిన ఆడ శిశువును ఎత్తుకెళ్లిన కేసులో జమ్మికుంట పట్టణ సీఐ వరగంటి రవి స్పందించి కేసులో కీలక ముద్దాయి నీ పట్టుకునేందుకు ప్రయత్నం చేసి సఫలీకృతులయ్యారు. గత మూడు రోజుల క్రితం కరీంనగర్ మాతా శిశు ఆస్పటల్ నుండి మూడు రోజుల ఆర్డర్ శిశువును ఒక గుర్తు తెలియని మహిళ ఎత్తుకొని కరీంనగర్ నుండి జమ్మికుంట బస్సు లో జమ్మికుంటకు వచ్చి పట్టణంలోని ఒక డాక్టర్ వద్దకు వెళ్లి చూపించి అక్కడ నుండి ఆ పాపను తీసుకుని కాల్వ శ్రీరాంపూర్ మండలం తంగళ్ళపల్లి గ్రామానికి తీసుకెళ్లినట్లు పోలీసులు సీసీ కెమెరాల ద్వారా గుర్తించి ఆమెను అరెస్టు చేసి



పాపను సురక్షితంగా పాప తల్లిదండ్రులకు అప్పగించారు. ఈ కేసులో కీలకంగా వ్యవహరించిన జమ్మికుంట పట్టణ వరగంటి రవిని కరీంనగర్ సిటీ అభిషేక్ మహంతి అభినందించారు. కరీంనగర్ ఏసిపి జి నరేందర్ ఆదేశాల మేరకు కరీంనగర్టాస్క్ ఫోర్స్ పోలీసులు స్పెషల్ బ్రాంచ్ సిఐ సృజన్ రెడ్డి జమ్మికుంట సిఐ రవి ఒక బృందంగా ఏర్పడి పాప ఆచూకీ కనుగొనడంలో విశేష కృషి చేశారు. జమ్మికుంట పట్టణ సీఐ గా బాధ్యతలు స్వీకరించిన వరగంటి రవి తనదైన శైలిలో అధికారుల ఆదేశాల మేరకు వెంటనే స్పందించి పాప జాడను కనుకోవడంలో సఫలీకృతం కావడంతో పట్టణ ప్రజలు సిఐని ప్రశంసిస్తున్నారు.

## కేవీకేలో పురుగుమందుల వినియోగంపై రైతులకు అవగాహన

**జమ్మికుంట, ఫిబ్రవరి 19 (నినాదం న్యూస్)**
జమ్మికుంట కృష విజ్ఞాన కేంద్రంలో సోమవారం పురుగుమందుల వినియోగంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. గత రెండు రోజులుగా ఎన్ఐపిహెచ్ఎం శాస్త్రవేత్త డాక్టర్ ఉదయబాను నిర్వహించిన శిక్షణా కార్యకమంలో బాగంగా 50 మంది రైతులకు డీలర్లకు గ్లైపోసెట్ అనే కలుపు మందు వల్ల కలిగే నష్టాల గూర్చి, వివిద రకాల స్ప్రేయర్లు వాడే విదానం వీటి యొక్క వినియోగం రైతులు పురుగు మందులు, కలుపు మందులు పిచికారీ చేసేటప్పుడి పిచికారి చేసిన తర్వాత తీసుకోవల్సిని జాగ్రత్తలు గూర్చి శిక్షణా కార్యక్రమంలో క్లుప్తంగా వివరించారు. శిక్షణ




తీసుకున్ని రైతులకు ప్రాక్టికల్ నిర్వహించి వీరికి సర్టిఫికెట్లను అందజేశారు.ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం ప్రదాన శాస్త్రవేత్త డాఎం ఎన్ వెంకటేశ్వర్ రావు, డి శ్రీనివాసరెడ్డి డీలర్లు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీలను పరిష్కరించండి

- ప్రజావాణి ఫిర్యాదులు 16..
- జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా

**జగిత్యాల, ఫిబ్రవరి 19 (నినాదం న్యూస్)**
ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు అధిక ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులకు సత్వరమే పరిష్కార మార్గం చూపాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్ దివాకర తో కలిసి జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయప్రయాలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన



జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 16 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దివాకర, కోరుట్ల, మెట్ పల్లి ఆర్డిఒలు, రాజేశ్వర్, శ్రీనివాస్, స్పెషల్ డిప్యూటి కలెక్టర్ శ్రీనివాస్, డిఆర్డిఓ సంపత్ రావు, జెడ్పి సి.ఈ.ఓ గౌతమ్ రెడ్డి, కలెక్టరేట్ ఏ.ఓ. హన్మంతరావు, వివిధ జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# టెన్త్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

- జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష

**జగిత్యాల, ఫిబ్రవరి 19 (నినాదం న్యూస్)**
మార్చి 18 నుండి ఏప్రిల్ 2 వరకు జరుగనున్న పదవ తరగతి వార్షిక పరీక్షలు పకడ్బందీగా, ఎలాంటి సంఘటనలు తావివ్వకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు.సోమవారం రోజున ప్రజావాణి అనంతరం పదవ తరగతి వార్షిక పరీక్షలపై జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పదవ తరగతి వార్షిక పరీక్షలలో విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాయడానికి భరోసా కల్పించాలని అన్నారు. మార్చి 18 నుండి ఏప్రిల్ 2 వరకు జరిగే వార్షిక పరీక్షలు ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 67 కేంద్రాలలో 11,365 మంది విద్యార్థులు పరీక్షా హాజరు కానున్నారని, 435 పాఠశాలలోని 5602 బాలురు, 5763 బాలికలు పరీక్ష రాయనున్నారని తెలిపారు. పరీక్షల నిర్వహణకు 67 మంది చీఫ్ సూపరింటెండెంట్ లు, 67 డిపార్ట్ మెంటల్ ఆఫీసర్లు, 6 గురు అదనపు డిపార్ట్ మెంటల్ అధికారులు, 4 గురు ఫ్లైయింగ్ స్క్వాడ్ లు, 22



మంది వాహన ఇంచార్జ్ లు, కస్టోడియన్లు, 702 మంది ఇన్విజిలేటర్లను నియమించడం జరిగిందని తెలిపారు. 67 కేంద్రాలలో 144 సెక్షన్ విధించడంతో పాటు జిరాక్స్ సెంటర్లను మూసి వేయాలని అన్నారు. ఫ్లైయింగ్ స్క్వాడ్ ఏర్పాటుకు 4 గురు డిప్యూటి తహశీల్దార్లను డిప్యూట్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అవసరమైన పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ప్రతీ పరీక్ష కేంద్రం లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని ఆదేశించారు. పరీక్షలు నిర్వహించే సమయంలో విద్యుత్ సరఫలో అంతరాయం కలుగాకుండా ఏర్పాట్లు చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. గ్రామీణ ప్రాంతం నుండి వచ్చే విద్యార్థులకు సమయానికి ముందే బస్సుల సమయాలను రీ షెడ్యుల్ చేయాలని ఆర్టీసి అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జవాబు పాత్రలను పార్శిల్ చేయడానికి పోస్టల్ అధికారులు సహకరించాలని, ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని అన్నారు. విద్యార్థులు పరీక్షల సందర్భంలో ఎలాంటి భయాందోళనలు, ఒత్తిడులకు లోనవకుండా పాఠశాల యాజమాన్యాలు, అధికారులు వారి పర్యటన సందర్భంలో వివరించాలని తెలిపారు. మండల, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు వారి పర్యటన సందర్భంలో పాఠశాలలోకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడాలని మనోధైర్యాన్ని కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దివాకర, జిల్లా విద్యాశాఖ అధికారి జగన్ మోహన్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## లంచం డిమాండ్ చేస్తున్నారని ఎంపీడీఓకు ఫిర్యాదు

**మల్యాల, ఫిబ్రవరి 19 (నినాదం న్యూస్)**
మల్యాల మండలం లంబాడిపల్లి పంచాయతీ కార్యదర్శి ఎల్. సౌర్య, ఎంపీవో వాసవి తన వద్ద లంచం డిమాండ్ చేస్తున్నారని మల్యాల కు చెందిన గుత్తెదారు హరినాథ్ సోమవారం ఎంపీడీఓకు శ్వేతకు ఫిర్యాదు చేశాడు. మండలంలోని ముత్యంపేటకు చెందిన హరినాథ్ లంబాడిపల్లి గ్రామంలో ఏడాదిన్నర క్రితం రూపాయలు 3 లక్షలతో పైపులైన్ పనులు చేశాడు. అయితే పనులకు సంబందించి బిల్లు మంజూరుకు ఇదివరకే పంచాయతీ కార్యదర్శి కి 15 వేలు లంచం ఇవ్వగా, కేవలం లక్ష రూపాయలు మాత్రమే తనకు బిల్లు చేసినట్లు హరినాథ్ ఫిర్యాదులో పేర్కొన్నాడు. అయితే మిగతా డబ్బుల చెల్లింపుకు సెక్రటరీ తనతో పాటు ఎంపీవో కు 20 వేలు ఇవ్వాలని కోరినట్లు పిర్యాదు లో పేర్కొన్నాడు.ఈ విషయంలో కార్యదర్శి,ఎంపీవోపై చర్యలు తీసుకోవాలని హరినాథ్ ఎంపీడీఓను కోరాడు. ఇది ఇలా ఉండగా, హరినాథ్ తనను ఫోన్ లో ఇష్టం వచ్చినట్లు దుర్భాషలాడిండని కార్యదర్శి మల్యాల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ అబ్దుల్ రహీం తెలిపారు.

## హిందూ ధర్మానికి వన్నెతెచ్చిన వీరుడు చత్రపతి శివాజీ మహారాజ్

**జమ్మికుంట, ఫిబ్రవరి 19(నినాదం న్యూస్)**



హిందూ ధర్మానికి వన్నెతెచ్చిన వీరుడు చత్రపతి శివాజీ మహారాజ్ అని ఆరే సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఇంగిలే రామారావు అన్నారు. చత్రపతి శివాజీ మహారాజు జయంతి కార్యక్రమాన్ని ఆరే సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఇంగిలే రామారావు, జమ్మికుంట ఆరే సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు కాట్మండి మహేందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జమ్మికుంట పట్టణంలోని శివాజీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు శివన్న, బాబురావు, నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్షుడు ఇంగిలే రామారావు కిషన్ రావు ప్రభాకర్ షాకర్మన్ రాములు మండల నాయకులు భుజంగరావు తిరుపతి అన్ని గ్రామాల ఆరె సంక్షేమ సంఘం నాయకులు కుల బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## ఛత్రపతి శివాజీ పాత్రను పాఠాలుగా నేర్చుకోవచ్చు



**కరీంనగర్, ఫిబ్రవరి 19 (నినాదం న్యూస్)**
యువకులు అందరూ మరాఠ యోధుడు పశ్చిమ భారత ఉపఖండంలో విదేశీ దండయాత్రను తిప్పికొట్టడంలో ఛత్రపతి శివాజీ పాత్రను పాఠాలుగా నేర్చుకోవచ్చుని కరీంనగర్ మాజీ పార్లమెంటు సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు.వీణవంక మండలం చల్లూర్, గంగాధర మండలంలోని గట్టు భూత్కూర్ గ్రామాల్లో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాలలో పాల్గొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి రామరామకృష్ణ రావు, చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, వీణవంక ఎంపీపీ రేణుక తిరుపతి రెడ్డి, జడ్పీటీసి వనమాల మాధవరెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ బాలకిషన్ రావు, మాజీ సర్పంచ్ జ్యోతి, బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

## మాతా శిశు కేంద్రంలో పాప మిస్సింగ్ వైద్య సిబ్బందిపై చర్యలు తీసుకోవాలి




**కరీంనగర్, ఫిబ్రవరి 19 (నినాదం న్యూస్)**
మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో శిశువు మిస్సింగ్ సిబ్బంది నిర్లక్ష్యం మూలంగానే జరిగిందని, వెంటనే వైద్య సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ఏఐవైఎఫ్ ప్రధాన కార్యదర్శి బ్రామండ్లపల్లి యుగేందర్, అధ్యక్షులు బోనగిరి మహేందర్ కోరారు.ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా యుగేందర్, మహేందర్ మాట్లాడుతూ, గతంలో కూడా పలుమార్లు శిశువు ల మిస్సింగ్లు జరిగినా సిబ్బంది పని విధానంలో మార్పు రావడం లేదని, సూపరింటెండెంట్ చర్యలు తీసుకోకపోవడం మూలంగానే ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృతం అవుతున్నాయనిఅన్నారు. సిబ్బంది నిర్లక్ష్యం మూలంగా శిశువులు మరణిస్తున్న సంఘటనలు కూడా జరుగుతున్నాయని, వెంటనే శిశువు మిస్సింగ్ సమయంలో డ్యూటీలో ఉన్న సెక్యూరిటీ గార్డు, జీఎన్ఎం, ఏఎన్ఎం, వైద్యులు, అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. మాతా శిశు కేంద్రంలో ఎలాంటి ఔట్ పోస్టు లేదని ఆసుపత్రిలో ఔట్సోర్సింగ్ సెక్యూరిటీ పైనే ఆధారపడడంతో భద్రతపై నీలి నీడలు కమ్ముకుంటున్నాయని తల్లి పక్కలోని శిశువుని మహిళ ఎత్తుకొని బయటకు పోతున్న అక్కడ విధులు నిర్వహిస్తున్న వైద్య సిబ్బందికి బయట ఉన్న సెక్యూరిటీకి బాధితులు చెప్పే వరకు తెలియడం లేదంటే పరిస్థితి ఎలా ఉంది అనేది అర్థం చేసుకోవచ్చున్నారు.గతంలో పలుమార్లు శిశువుల అపహరణ,తారుమారు తదితర సంఘటన జరుగుతున్న ఆస్పత్రి యజమాన్యం భద్రత విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు చెంచల మురళితదితరులు పాల్గొన్నారు.



## ఈ జ్యూస్ తాగితే.. కీళ్ల నొప్పులు తగ్గడమే కాదు..

# గుండెకు మంచిది..!

టార్ట్ చెర్రీస్.. వీటిని మోంట్‌మోరెన్సీ, డ్వార్ఫ్, సోర్ చెర్రీస్ అని కూడా పిలుస్తుంటారు. ఇవి చూడటానికి సాధారణ చెర్రీలలానే కనిపిస్తుంటాయి, కానీ రుచిలో మాత్రం కొంచెం పుల్లగా ఉంటాయి. వీటిని పచ్చిగా ఉన్నప్పుడే ఎక్కువగా తింటూ ఉంటారు. టార్ట్ చెర్రీలను.. ప్రోజ్ చేసిన, ఎండబెట్టిన, పొడి, జ్యూస్ రూపంలోనూ తీసుకోవచ్చు. టార్ట్ చెర్రీ జ్యూస్ తరచు తీసుకుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలు సొంతం చేసుకోవచ్చని నిపుణులు అంటున్నారు. వీటిలో మన శరీరానికి మేలు చేసే మినరల్స్, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. టార్ట్ చెర్రీ జ్యూస్ తరచు తీసుకుంటే.. ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయో ఈ స్టోరీలో చూద్దాం.



**ఇన్ఫ్లమేషన్ తగ్గిస్తాయి...** టార్ట్ చెర్రీస్‌లో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు ఉండే.. అంథోసైనిన్స్, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయని న్యూట్రి యెట్స్ జర్నల్ ప్రచురించిన ఒక అధ్యయనం స్పష్టం చేసింది. ఇవి శరీరంలో వాపును తగ్గిస్తాయి. కీళ్లనొప్పులు, కండరాల నొప్పులతో బాధపడేవారు టార్ట్ చెర్రీస్ జ్యూస్ తరచు తీసుకుంటే కొంత ఉపశమనం లభిస్తుందని నిపుణులు అంటున్నారు.

**నిద్రను ప్రేరేపిస్తుంది...** టార్ట్ చెర్రీ జ్యూస్ మెలటోనిన్ సహజ మూలం. ఇది నిద్ర-మేల్కొనే చక్రాలను నియంత్రించే హార్మోన్. టార్ట్ చెర్రీ జ్యూస్ తరచు తీసుకుంటే.. నిద్ర నాణ్యత, స్లీప్ సైకిల్‌ను మెరుగుపరచడానికి సహాయపడుతుంది. ఇది నిద్రలేమి సమస్య ఉన్నవారికి మేలు చేస్తుంది.

**ఎక్సర్‌సైజ్ రికవరీని మెరుగుపరుస్తుంది...** వ్యాయామం ఎక్కువగా చేసేవారు.. కండరాల నొప్పులతో ఇబ్బంది పడుతూ ఉంటారు. ఈ సమస్యను పరిష్కరించడానికి.. తరచు టార్ట్ చెర్రీ జ్యూస్ తాగండి. విలే స్కాండినేవియన్ జర్నల్ ఆఫ్ మెడికల్ అండ్ సైన్స్ ఇన్ స్పోర్ట్స్‌లో ప్రచురించిన ఒక అధ్యయనంలో.. టార్ట్ చెర్రీ జ్యూస్ కండరాల నొప్పిని తగ్గించడానికి సహాయపడుతుంది. టార్ట్ చెర్రీస్‌లో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్ గుణాలు ఉంటాయి. ఇది వ్యాయమం వల్ల కండరాల నొప్పిని తగ్గించడానికి తోడ్పడుతుంది.

**గుండె ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుంది...** టార్ట్ చెర్రీస్‌లో ఉండే యాంటీఆక్సిడెంట్లు ఆక్సీకరణ ఒత్తిడిని , శరీరంలో వాపును తగ్గిస్తాయి. తద్వారా గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. టార్ట్ చెర్రీస్‌లోని పోషకాలు.. హైపర్‌టెన్షన్ తగ్గిస్తాయి, మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను మెరుగుపరచడానికి తోడ్పడతాయని నిపుణులు అంటున్నారు.

**కీళ్ల నొప్పులను దూరం చేస్తాయి...** కీళ్ల నొప్పులు ఉన్నవారు టార్ట్ చెర్రీ జ్యూస్ తాగితే మంచిది. కరెంట్ న్యూట్రియంట్ డెవలప్‌మెంట్ జర్నల్‌లో ప్రచురించిన ఒక అధ్యయనం ప్రకారం, టార్ట్ చెర్రీ జ్యూస్ ఆస్టియో ఆర్థరైటిస్, గౌట్ లక్షణాలను సమర్థవంతంగా తగ్గిస్తుంది.

**యాంటీ ఆక్సిడెంట్ గుణాలు సమృద్ధిగా ఉంటాయి...** టార్ట్ చెర్రీస్‌లోని యాంటీఆక్సిడెంట్ లక్షణాలు శరీరంలోని హానికరమైన ఫ్రీ రాడికల్స్‌ను తటస్థం చేయడానికి సహాయపడతాయి. ఆక్సీకరణ ఒత్తిడి వల్ల కలిగే నష్టాన్ని తగ్గిస్తాయి. ఇది గుండె జబ్బులు, కొన్ని క్యాన్సర్ల వంటి వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

**మెదడుకు మంచిది...** టార్ట్ చెర్రీస్ జ్యూస్ మీ మెదడు ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. జర్నల్‌లో ప్రచురించిన ఒక అధ్యయనం.. టార్ట్ చెర్రీస్‌లోని యాంటీఆక్సిడెంట్లు న్యూరోప్రొటెక్టివ్ ప్రభావాలు ఉంటాయని పేర్కొంది. ఇది వయస్సు-సంబంధిత అభిజ్ఞా క్షీణత, అల్జీమర్స్ వంటి న్యూరోడెజెనరేటివ్ వ్యాధుల ప్రమాదాన్ని సమర్థవంతంగా తగ్గిస్తుంది.

**గమనిక:** ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.



అవని

## ముల్లంగి పరోటా తయారీ విధానం



**కావలసిన పదార్థాలు...** గోధుమపిండి: రెండు కప్పులు, ముల్లంగి తురుము: ఒక కప్పు, పచ్చిమిర్చి: రెండు, అల్లం: అంగుళం ముక్క, ఆమ్‌చూర్, గరం మసాలా, ధనియాల పొడి, జీలకర్ర పొడి, కారం, చాట్ మసాలా: ఒక టీస్పూన్ చొప్పున, ఉప్పు: తగినంత, కొత్తిమీర తురుము: కొద్దిగా, నూనె: సరిపడా.

**తయారీ విధానం...** ముందుగా గోధుమపిండిలో ఉప్పు, ఒక టేబుల్‌స్పూన్ నూనె వేసి తగినన్ని నీళ్లుపోసి చపాతీ పిండిలా కలిపి అరగంటపాటు నానబెట్టుకోవాలి. ముల్లంగి తురుములోని నీళ్లను గట్టిగా పిండి పెట్టుకోవాలి. ఒక గిన్నెలో ముల్లంగి తురుము, సన్నగా తరిగిన పచ్చిమిర్చి, అల్లం, ఆమ్‌చూర్, గరం మసాలా, ధనియాల పొడి, జీలకర్ర పొడి, కారం, చాట్ మసాలా, తగినంత ఉప్పు, కొత్తిమీర వేసి బాగా కలుపుకోవాలి. ఇప్పుడు గోధుమపిండిని కొద్దిగా ఒత్తుకుని.. మధ్యలో ముల్లంగి తురుము పెట్టి అంచులు మూసి పరోటాలా చేసుకోవాలి. పెనం మీద రెండువైపులా నూనెవేసి కాల్చుకుంటే ముల్లంగి పరోటా సిద్ధం.

## పొటాటో ఫింగర్స్



**కావలసిన పదార్థాలు..** ఆలుగడ్డలు: రెండు (పెద్దవి), చీజ్ తురుము: ఒక కప్పు, బియ్యపుపిండి: పావు కప్పు, కార్న్‌ఫ్లోర్: రెండు టేబుల్ స్పూన్లు, ఉప్పు: తగినంత, కొత్తిమీర తురుము: కొద్దిగా, రెడ్‌చిల్లీ ఫ్లేక్స్: ఒక టీస్పూన్, మిరియాల పొడి: అర టీస్పూన్, నూనె: వేయించడానికి సరిపడా.

**తయారీ విధానం...** ఆలుగడ్డలను ఉడికించి తొక్కతీసి మెత్తగా మెదపాలి. ఒక గిన్నెలో ఆలుగడ్డ ముద్ద, చీజ్ తురుము, బియ్యపుపిండి, కార్న్‌ఫ్లోర్, ఉప్పు, చిల్లీ ఫ్లేక్స్, మిరియాల పొడి, కొత్తిమీర వేసి బాగా కలపాలి. అవసరమైతే కొద్దిగా నీళ్లు చల్లుకుని ముద్దగా చేసుకోవాలి. స్టవ్‌మీద కడాయి పెట్టి, వేయించడానికి సరిపడా నూనెపోసి.. ఆలుగడ్డ మిశ్రమాన్ని కొద్దికొద్దిగా తీసుకుని అరచేత్తో పొడవుగా చేస్తూ కాగిన నూనెలో వేసి దోరగా వేయిస్తే నోరూరించే పొటాటో ఫింగర్స్ సిద్ధం. ఇవి టమాట కెచప్‌తో బాగుంటాయి.

# వెల్లుల్లి సలాడ్.. బీపీ పరార్..!

అధిక రక్తపోటు.. సరికొత్త సమస్య కానేకాదు. కాకపోతే, నానాటికీ పెరుగుతున్న అనారోగ్యకర ధోరణి. శారీరక శ్రమలేని జీవన విధానం చెడు కొవ్వును పెంచేస్తుంటే.. ఒత్తిడి మనసులను చిత్తుచేస్తున్నది. పోషకాలు కరువైన ఆహారం సరేసరి. ఇవన్నీ రక్తపోటుకు రాచమార్గాలే. వెల్లుల్లి, దోస సలాడ్‌తో హైబీపీని అడ్డుకోవచ్చంటారు ఆహార నిపుణులు. వెల్లుల్లిని చిదిమి, అందులో దోసకాయ ముక్కలు వేసి నాలుగు చుక్కల యాపిల్ సిడార్ వెనిగర్ జోడించి కలియతిప్పితే సలాడ్ సిద్ధం. దీనివల్ల ఎన్నో ఉపయోగాలు. దోసలో మెగ్నీషియం, పొటాషియంతో పాటు తగినంత నీరు ఉంటుంది. ఒంట్లోని సోడియం నిల్వలను అదుపు చేసే సామర్థ్యం పొటాషియంకు ఉంది. దీనివల్ల రక్తపోటు అదుపులో ఉంటుంది. దోసకాయలోని పీచుపదార్థం దెబ్బకు చెడుకొవ్వు తగ్గుతుంది. ఊబకాయాన్ని ఎదుర్కొనేందుకు, మధుమేహాన్ని దూరం చేసేందుకు ఇది ఎంతో సాయపడుతుంది. వెల్లుల్లిలోని అలిసిన్ అనే రసాయనం చెడు కొవ్వును తగ్గించడంలో, రక్తపోటును నియంత్రించడంలో సాయపడుతుంది. రక్తాన్ని శుద్ధిచేసే గుణం వెల్లుల్లిలో అపారం. రక్తపోటును తగ్గించడమే కాకుండా, గుండెకూ బలాన్నిస్తుంది. దోసలోని నీరు రక్తపోటును అదుపు చేస్తుంది. వారానికి అయిదు సార్లు ఈ వెల్లుల్లి దోస సలాడ్ తీసుకుంటే రక్తపోటు అదుపులో ఉంటుందనీ భరోసా ఇస్తున్నారు నిపుణులు. కాకపోతే, దీనికి ఆరోగ్యకర జీవనశైలి తోడు కావాలి.



## సహజసిద్ధమైన మౌత్ ఫ్రెషనర్స్‌తో తాజా శ్వాస..!

శారీరక ఆరోగ్యానికి నోటి పరిశుభ్రత కీలకంగా చెబుతుంటారు. నోటి నుంచి దుర్వాసన సమస్యతో మనలో చాలా మంది తరచూ మౌత్ ఫ్రెషనర్స్‌ను ఆశ్రయిస్తుంటారు. అయితే మన కిచెన్‌లోనే తాజా శ్వాసను అందించి నోటిని సహజంగా శుభ్రపరిచే ఔషధ పదార్థాలు ఉన్నాయనే విషయం పట్టించుకోరు. పలు ఔషధాల నుంచి మసాలా దినుసుల వరకూ సహజసిద్ధమైన మౌత్ ఫ్రెషనర్స్‌గా ఉపయోగపడటమే కాకుండా మన వంటింట్లో సిద్ధంగా అందుబాటులో ఉంటాయి. ఇవి శ్వాసను తాజాగా ఉంచడంతో పాటు మెరుగైన నోటి పరిశుభ్రతకు ఉపయోగపడతాయి. ఇక సహజసిద్ధమైన తొమ్మిది మౌత్ ఫ్రెషనర్స్‌ను పరిశీలిస్తే.. పుదీనా, ధనియాలు, నిమ్మ, ఆరెంజ్, లవంగం, సోంప్, యాలకులు, క్యారెట్స్, బేకింగ్ సోడా,




---

నినాదం మార్కెట్

## జీవితకాల గరిష్ఠానికి నిఫ్టీ..!

### లాభాల్లో ముగిసిన సూచీలు..!



దేశీయ బెంచ్ మార్క్ సూచీలు సోమవారం లాభాల్లో ముగిశాయి. నిఫ్టీ తొలిసారి జీవిత కాల గరిష్ఠానికి చేరుకున్నది. దాంతో సూచీలు లాభాల్లో ట్రేడయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్లో ప్రతికూల సంకేతాలు ఉన్నా.. మార్కెట్లు సోమవారం లాభాల్లో మొదలై చివరి వరకు అదే ఊపును కొనసాగించాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 72,627.60 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది. ఆ తర్వాత స్వల్పంగా తగ్గినా.. ఆ తర్వాత తేరుకున్నాయి. ఇంట్రాడేలో 72,308.68 పాయింట్ల కనిష్ఠానికి చేరిన సెనెక్స్.. ఒక దశలో 72,881.93 పాయింట్ల గరిష్ఠాన్ని నమోదు చేసింది. చివరకు 281.52 పాయింట్ల లాభంతో 72,708.16 వద్ద స్థిరపడింది. నిఫ్టీ క్రితం పోలిస్తే లాభాల్లోనే 22,103.45 పాయింట్ల వద్ద ట్రేడింగ్ మొదలైంది. ఒక దశలో 22,021.05 పాయింట్ల కనిష్ఠానికి చేరుకున్న నిఫ్టీ.. ఆ తర్వాత తేరుకొని 22,186.65 పాయింట్ల వద్ద ఆల్‌టైమ్ హైకి చేరుకున్నది. చివరకు 81.55 పాయింట్ల లాభంతో 22,122.25 వద్ద ముగిసింది. సోమవారం మార్కెట్‌లో దాదాపు 2,184 షేర్లు పురోగమించగా.. 1,243 షేర్లు పతనమయ్యాయి. 123 షేర్లు మాత్రం మారలేదు. నిఫ్టీలో గ్రాసిమ్ ఇండస్ట్రీస్, బజాజ్ ఫిన్‌సర్వ్, బజాజ్ ఆటో, ఐసీఐసీఐ బ్యాంక్, సిప్లా టాప్ గెయినర్లు నిలిచాయి. కోల్ ఇండియా, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, ఎల్ అండ్ టీ, విప్రో, హెచ్ డీఎఫ్‌సీ లైఫ్ నష్టపోయాయి. సెక్టార్లలో, క్యాపిటల్ గూడ్స్, ఐటీ మెటల్, రియల్టీ నష్టపోగా.. ఆటో, బ్యాంక్, ఎఫ్ఎంసీజీ, హెల్త్‌కేర్, ఆయిల్ అండ్ గ్యాస్, పవర్ 0.3 నుంచి ఒకశాతం వరకు పెరిగాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.3 శాతం, స్మాల్ క్యాప్ ఇండెక్స్ 0.7 శాతం చొప్పున పెరిగాయి.

# టాటానా మజాకా..!

### కంపెనీ మార్కెట్ విలువ పాక్ జీడీపీనే మించిపోయిందిగా..!




టాటా గ్రూప్ కంపెనీల మార్కెట్ విలువ పాక్ జీడీపీని మించిపోయింది. ఉప్పు నుంచి సాఫ్ట్‌వేర్ వరకు గ్రూప్‌లోని లిస్టెడ్ కంపెనీలు ఏడాదిలో స్టాక్ మార్కెట్‌లో భారీగా రాబడిని ఆర్జించాయి. దాంతో టాటా గ్రూప్ ఉమ్మడి మార్కెట్ విలువ పాక్ ఆర్థిక వ్యవస్థను దాటింది. దాయాది దేశం ప్రస్తుతం రాజకీయ అస్థిరత, రుణ సంక్షోభం, ద్రవ్యోల్బణంతో పోరాడుతున్న విషయం తెలిసిందే. టాటా గ్రూప్ మొత్తం మార్కెట్ క్యాపిటలైజేషన్ సుమారుగా 365 బిలియన్ డాలర్లు. భారతీయ కరెన్సీలో రూ.30లక్షలకోట్ల కంటే ఎక్కువ. ఇది పాక్ జీడీపీ కంటే ఎక్కువగా. ఐఎంఎఫ్ అంచనా ప్రకారం పాక్ జీడీపీ 341 బిలియన్ డాలర్లు. టాటా గ్రూప్‌నకు చెందిన అన్ని లిస్టెడ్ బిజినెస్‌లలో ఐటీ సెక్టార్ లీడర్ టీసీఎస్ మార్కెట్ క్యాపిటలైజేషన్ దాదాపు 170 బిలియన్ డాలర్లు లేదంటే రూ.15లక్షల కోట్లు. నగదు కొరత, అప్పుల ఊబిలో కూరుకుపోయిన పొరుగు దేశం ఆర్థిక వ్యవస్థలో టీసీఎస్ సగం విలువైంది. టాటా గ్రూప్ కంపెనీలన్నీ మొత్తం గ్రూప్ మార్కెట్ విలువ వృద్ధికి దోహదపడ్డాయి.

**200శాతం పెరిగిన టాటా ట్రెంట్**

అయితే, టాటామోటార్స్, ట్రెంట్ భారీ సహకారాన్ని అందించాయి. కేవలం ఏడాది సమయంలోనే టాటా మోటార్స్ షేర్లు 110శాతం పెరగ్గా.. ట్రెంట్ షేర్లు 200శాతం వృద్ధిని నమోదు చేసింది. దీంతో పాటు టాటా టెక్నాలజీస్, టీఆర్ఎఫ్, బెనారస్ హొటల్స్, టాటా ఇన్వెస్ట్‌మెంట్ కార్పొరేషన్, టాటా మోటార్స్, ఆటోమొబైల్ కార్పొరేషన్ ఆఫ్ గోవా, ఆర్ట్‌సన్ ఇంజినీరింగ్ తదితర షేర్లు సైతం మంచి వృద్ధిని నమోదు చేశాయి. మీడియా నివేదికల ప్రకారం టాటా గ్రూప్‌లోని కనీసం 25 కంపెనీలు స్టాక్ ఎక్స్ఛేంజ్‌లలో లిస్ట్ అయ్యాయి. వాటిలో ఒకటైన టాటా కెమికల్స్ మాత్రమే ఏడాదిలో 5శాతం మేర పతనమైంది. టాటా గ్రూప్‌లో టాటా సన్స్, టాటా క్యాపిటల్, టాటా ప్లే, టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్, ఎయిర్ ఇండియాతో సహా అనేక అన్‌లిస్టెడ్ కంపెనీలు ఉన్నాయి. వీటన్నింటిని పరిగణలోకి తీసుకుంటే టాటా గ్రూప్ మార్కెట్ క్యాపిటలైజేషన్‌లో గణనీయమైన పెరుగుదల ఉన్నది. వచ్చే ఏడాది ఐపీఓను ప్రారంభించాలని యోచిస్తున్న టాటా క్యాపిటల్ అన్ లిస్టెడ్ మార్కెట్‌లో సుమారు రూ.2.7 లక్షల కోట్ల మార్కెట్ విలువను కలిగి ఉంది. టాటా గ్రూప్ ఎక్కువగా ట్రస్టుల యాజమాన్యంలో నడుస్తుండగా.. వ్యక్తిగతంగా ప్రమోటర్స్ ఎవరూ లేరు. టాటా సన్స్‌లో రతన్ టాటాకు ఒకశాతం కంటే తక్కువ ఉండడం గమనార్హం.

**ఆర్థిక సంక్షోభంలో పాక్.. ఐదో ఆర్థిక వ్యవస్థగా భారత్..**

పాకిస్థాన్ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. పొరుగు దేశం 125 బిలియన్ డాలర్ల రుణాలు చెల్లించేందుకు పోరాడుతున్నది. జులైలో ప్రారంభమయ్యే 25 డాలర్ల విదేశీ రుణాన్ని చెల్లించేందుకు ఆ దేశం నిధుల సమీకరణకు సిద్ధమవుతున్నది. దాంతో పాటు పాక్ 3 బిలియన్ ఐఎంఎఫ్ కార్యక్రమం వచ్చే నెలలో ముగియబోతున్నది. దాంతో సవాళ్లు మరింత తీవ్రం కానున్నాయి. పాక్ విదేశీ మారకద్రవ్యం నిలువలు 8 బిలియన్ డాలర్లకు పడిపోయాయి. రెండు నెలలపాటు అవసరమైన వస్తువులను దిగుమతి చేసుకునేందుకు మాత్రమే ఆ ద్రవ్యం సరిపోతున్నది. మరో వైపు భారత ఆర్థిక వ్యవస్థ 3.7 ట్రిలియన్ డాలర్లకు పెరిగింది. పాక్ ఆర్థిక వ్యవస్థ కంటే 11 రెట్లు ఎక్కువ. 2028 ఆర్థిక సంవత్సరం నాటికి భారతదేశం ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించాలని లక్ష్యంగా పెట్టుకున్నది. ప్రస్తుతం భారత్ ప్రపంచంలోనే ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్నది.

### వర్క్ మీటింగ్స్‌కు రానున్న

# ఏఐ అవతార్స్

మనుషుల తరహాలో అన్ని పనులనూ చక్కబెట్టేలా కసరత్తు




ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రాకతో పని ప్రదేశాల్లోనూ సమూల మార్పులు చోటుచేసుకుంటున్నాయి. ఇక ఈ ఏడాది చివరి నాటికి ఉద్యోగుల తరపున ఏఐ అవతార్స్ వర్క్ మీటంగ్స్‌కు హాజరవుతాయని ఓ టెక్ సీఈవో పేర్కొన్నారు. ఈ ఏఐ అవతార్స్ ఉద్యోగుల తరహాలోనే మాట్లాడటం, పనిచేయడం, సమస్యలను చక్కదిద్దడం వంటివి చేస్తాయని ఓట్టర్ సీఈవో సాం లియాంగ్ చెబుతున్నారు. తాను రోజుకు కనీసం పది సమావేశాలకు హాజరవుతానని, అందుకే ఈ సమస్యకు సాంకేతిక పరిష్కారంతో ముందుకొచ్చానని అన్నారు. ఈ ఏడాది చివరి నాటికి ఈ దిశగా ప్రొటోటైప్ పనిచేస్తుందని వెల్లడించారు. మనిషి తరహాలో పనిచేసేలా ఏఐ మోడల్స్‌కు డేటాను వాడుతూ శిక్షణ ఇస్తారని చెప్పుకొచ్చారు. అయితే ఏఐ అవతార్స్‌కు రికార్డెడ్ మీటింగ్ నోట్స్, ఎవరినైతే ప్రతిబింబించాలో నిర్ధిష్ట వ్యక్తుల వాయిస్ డేటాపై శిక్షణ ఇవ్వాలని లియాంగ్ పేర్కొన్నారు. దీంతో అవి ఆయా వ్యక్తుల తరహాలో పనిచేస్తాయని, సంభాషణలు జరుపుతాయని వివరించారు. ఇక ఏఐ అవతార్స్‌ను లియాంగ్ కంపెనీ ప్రయోగాత్మకంగా పరీక్షించగా సమావేశంలో తమకు ఎదురైన ప్రశ్నల్లో 90 శాతం ప్రశ్నలకు ఇవి దీటుగా బదులిచ్చాయని వెల్లడైంది. మిగిలిన పది శాతం ప్రశ్నలను మానవ కార్మికుడికి నోట్‌తో పంపాయి. ఈ ప్రశ్నకు ఎలా సమాధానం చెప్పాలో నాకు తెలియడం లేదు..మీరు సాయం చేయగలరా అని ఏఐ అవతార్ కార్మికుడిని ఆ నోట్‌లో కోరిందని లియాంగ్ వివరించారు. ఏఐ అవతార్స్ ఉద్యోగుల సమయాన్ని ఆదా చేయడంతో పాటు ఉత్పాదకతను కూడా పెంచుతాయని చెప్పారు. ఈ బాట్స్‌ను కస్టమర్ సపోర్ట్, సేల్స్, టీం స్టేటస్ అప్‌డేట్స్ వంటి సమావేశాలకు పంపడం ద్వారా ఉద్యోగులు అదనపు గంటలను సృజనాత్మక టాస్క్‌పై వెచ్చించడం ద్వారా కంపెనీలు మెరుగైన రాబడి ఆర్జించగలవని లియాంగ్ వివరించారు. అయితే ఏఐ అవతార్స్‌లో ఉద్వేగ నియంత్రణ జోడించడం ద్వారా మరింత ఉత్పాదకత రాబట్టేలా కసరత్తు సాగిస్తున్నామని ఆయన వెల్లడించారు.

## విదేశీ బానిసత్వం నుండి హిందూ జాతిని కాపాడిన వీరుడు శివాజీ

- చత్రపతి శివాజీ యువసేన అధ్యక్షులు ఎనగందుల సతీష్
- ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు



**సుల్తానాబాద్, ఫిబ్రవరి 19 (నినాదం న్యూస్):**
విదేశీ బానిసత్వం నుండి హిందూ జాతిని కాపాడిన వీరుడు చత్రపతి శివాజీ అని చత్రపతి శివాజీ యువసేన అధ్యక్షులు ఎనగందుల సతీష్ కొనియాడారు. ఈ మేరకు మున్సిపల్ కేంద్రాల్లోని పూసల రోడ్డు చత్రపతి శి వాజీ మహారాజ్ 394వ జయంతి వేడుకలు చ త్రపతి శివాజీ మహారాజ్ యువసేన ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివాజీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివా ళులు అర్పించి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్య క్రమంలో సుల్తానాబాద్ బిజెపి అధ్యక్షులు కూక ట్ల నాగరాజు,స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ముస్త్యాల రవీందర్, ప్రధాన కార్యదర్శిలు గజభింకర్ పవ న్,గుడ్ల వెంకటేష్, సీనియర్ నాయకులు ఏగోల పు సదయ్య గౌడ్,దాసరి వెంకటేష్,బీజేవైఎం జి ల్లా కన్వీనర్ బుర్ర సతీష్ గౌడ్, కరీంనగర్ విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ రాసూరి ప్రవీణ్,మారేడు కొం డ సదయ్య,పోచంపల్లి ఈశ్వర్,వల్స సాయి కిర ణ్,కోయ్యడ శ్రీకాంత్, కందునూరి కుమార్, కొల్లూరి సంతోష్, శంకర్, అరవింద్, సదయ్య, అభిమానులు అంతటి సంతోష్, తిరుపతి, ఎల్ల మల్లేశం, ఆర్ సి ఎం రాజన్న, శ్రీనివాస్, నిశాంత్, శ్రీనివాస్, రమేష్, ప్రసాద్, హరిహరన్, అఖిల్ పాల్గొన్నారు.

## గంజాయికి బానిసై భవిష్యత్తు చిన్నాభిన్నం చేసుకోవద్దు

- జూలపల్లి ఎస్ఐ ఎన్ శ్రీదర్
- విద్యార్థులకు నిషేధిత గంజాయి మత్తు పదార్థాలపై అవగాహన



**సుల్తానాబాద్, ఫిబ్రవరి 19 (నినాదం న్యూస్):**
గంజాయి కి బానిసై భవిష్యత్తు చిన్నాభిన్నం చే సుకోవద్దు అని జూలపల్లి ఎస్ఐ ఎన్ శ్రీదర్ వి ద్యార్థులకు సూచించారు.ఈ మేరకు జూలపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశా ల నందు నిషేధిత గంజాయి మత్తు పదార్థాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యా ర్థులు నిషేధిత గంజాయి మత్తు మాదక ద్రవ్యాల కు అలవాటై బంగారు భవిష్యత్తు చిన్న భిన్నం చేసుకోవద్దని, విద్యా ర్థులు భవిష్యత్తులో ఉన్న త చదువులు చదివి దేశానికి మార్గదర్శకులు కా వాలని పిలుపునిచ్చారు.ఎలాంటి చెడు అలవా ట్లకు దూరంగా ఉండాలి అని,తల్లిదండ్రులను గురువులను గౌరవిస్తూ కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థుల భవిష్యత్తు గురించి వారికి సలహాలు సూచనలు ఇచ్చారు. అంతేకా కుండా ట్రాఫిక్ నిబంధనలు,షీ టీం, డయల్ 10 0, ర్యాగింగ్ పై అవగాహన కల్పించారు. శ్రద్ధతో చదివి వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని అ న్నారు. ఈ కార్యక్రమంలో జూలపల్లి ఎస్ఐ శ్రీధ ర్ తో పాటు సిబ్బంది రాజేష్,శ్రీనివాస్,పవన్ క ళాశాల ప్రిన్సిపల్ లెక్చరర్లు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ



**పెద్దపల్లి, ఫిబ్రవరి 19 (నినాదం న్యూస్):**
ప్రజలు ప్రజావాణిలో సమర్పించిన దరఖాస్తులను అధికారులు త్వరితగతిన పరిష్కరించాలని స్థానిక సంస్థల కలెక్టర్ అరుణశ్రీ పేర్కొన్నారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ ప్రజల అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత నిచ్చి ప్రజలు ఇచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి సమస్యలను సకాలంలో పరిష్కరించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ధర్మారం మండలం ఖిలావనపర్తి గ్రామానికి చెందిన జక్కుల సంతోష్ తాను దివ్యాంగుడినని , కంప్యూటర్ పరిజ్ఞానం ఉందని, మీసేవ కేంద్రంలో 5 సంవత్సరాలు పనిచేసిన అనుభవం ఉందని, ఏదైనా ప్రభుత్వ శాఖలో ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, వారధీ సొసైటీకి రాస్తూ అవకాశం మేరకు పరిశీలించాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. ఎలిగేడు మండలం ముప్పిరితోట గ్రామానికి చెందిన ఎండి మౌలాన కటికనపల్లి గ్రామ శివారులో సర్వే నెంబర్ 1266బి/2/1/1/2/2 లో గల 125 చదరపు గజాల భూమి నాలా కన్వర్జేన్ కోసం దరఖాస్తు చేసి నెలలు గడుస్తున్నప్పటికీ ఆమోదం పొందలేదని, తన దరఖాస్తును త్వరగా పరిశీలించి పరిష్కరించగలరని కోరుతూ దరఖాస్తు చేసుకోగా సంబంధిత అధికారులకు రాస్తూ వెంటనే చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించిన ఎంపీటీసీ

**మంథని ఫిబ్రవరి 19(నినాదం న్యూస్):**
అడవి శ్రీరాంపూర్ గ్రామంలో మెయిన్ రోడ్డు నుండి ఎడ్ల రవీందర్ ఇంటి వరకు మంజూరు చేసిన సి సి రోడ్డు ను కొబ్బరికాయ కొట్టి సోమవారం ఎంపిటిసి దొడ్డగీతా రాణి బాలాజీ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ కృషి వల్ల గ్రామాలు అభివృద్ధి చెందుతాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి చొప్పరి రాకేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చాంద్ పాషా జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ ఉపాధ్యక్షులు మద్దెలరాజయ్య ముత్తారం మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు వాజీద్ పాషా మాజీ వార్డు సభ్యులు లక్కం ప్రభాకర్, ఆకోజ్ అశోక్, నాంసాని సదయ్య, మూగ రవి, బైరీ రాజు, మండల రవీందర్ ,కాంగ్రెస్ నాయకులు ఉప్పు శంకర్, దొడ్ల మల్లయ్య. తదితరులు పాల్గొన్నారు



# పార్లమెంట్ ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ సిద్ధం

- బిఆర్ఎస్‌కు పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క సీటు దక్కదు
- కాంగ్రెస్ పార్టీ సీనియర్ అధికార ప్రతినిధి చీటీ ఉమేష్

**మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 19 (నినాదం న్యూస్):**
పార్లమెంట్ ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని,ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి ఒక్క సీటు కూడా దక్కదని,అదేవిధంగా బిజెపి పార్టీ సైతం ఒక సీటు కూడా దక్కించుకోలేదని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ అధికార ప్రతినిధి చీటి ఉమేష్ అన్నారు.సోమవారం మంచిర్యాలకు వచ్చిన సందర్భంగా ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేం సాగర్ రావు నివాస గృహంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ అభ్యర్థులే విజయకేతనం



ఎగురవేస్తారని అన్నారు.అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన 6గ్యారంటీ పథకాలను పూర్తిస్థాయిలో అమలు చేసి తీరుతామని తెలిపారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అనేక అవినీతి అక్రమాలు విపరీతంగా జరిగాయని ఆరోపించారు.ముఖ్యంగా కాళేశ్వరం ప్రాజెక్టులో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని,నాణ్యత లోపంతో నిర్మాణం జరపడం వల్లనే మెడిగడ్డ కుంగిపోవడం,అదేవిధంగా అన్నారంలో బుంగపడిందని విమర్శించారు.అసెంబ్లీలో నిస్సుగ్గుగా చేసిన తప్పులను కప్పిపుచ్చుకుంటు కాంగ్రెస్ పై ఎదురుదాడి చేస్తుండడం సిగ్గుచేటని ఆయన అన్నారు.వైఎస్ రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన ఎల్లంపల్లి ప్రాజెక్టు ఎంత నాణ్యత,పటిష్టంగా ఉందో చూడాలని వారికి హితవు పలికారు.ప్రజాపాలన అంటే అవినీతి పాలన అనే చందంగా బిఆర్ఎస్ ప్రభుత్వం వ్యవహరించిందని ఆయన ఆరోపించారు. అందుకే రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి ఒక్క సీటు కూడా దక్కదని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో పలు వురు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వంద పడకల ఆసుపత్రి నిర్మాణానికి స్థల పరిశీలన

**మంథని ఫిబ్రవరి 19 (నినాదం న్యూస్):**
మంథని పట్టణంలో వంద పడకల ఆసుపత్రి నిర్మించేందుకు సోమవారం అనువైన స్థలాన్ని పరిశీలిస్తున్నామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు .ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వంద పడకల ఆసుపత్రి ఏర్పాటుకు అనువైన స్థలాన్ని ఎంపిక చేయాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి ఆదేశాల మేరకు ఆస్పత్రి నిర్మాణం కోసం స్థలాన్ని పరిశీలిస్తున్నామని అన్నారు. మంథని ప్రభుత్వ ఆసుపత్రి భవనం పాతదై, ఎక్కువ మరమ్మత్తులు చేసే స్థితిలో ఉన్నందున, అలాగే ఆసుపత్రిలో ఎక్కువ ఖాళీ స్థలం అందుబాటులో ఉందని, మంథని ప్రభుత్వ ఆసుపత్రిని కూల్చివేసి, ఖాళీ స్థలం కలిపి అదే స్థలంలో వంద పడకల ఆసుపత్రి నిర్మాణం చేపట్టేందుకు గల అవకాశాలను పరిశీలించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. వంద పడకల ఆసుపత్రి నిర్మాణానికి అనువైన స్థలాన్ని ఎంపిక చేసి, పక్కా కార్యాచరణ రూపొందించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ




కార్యక్రమం లో పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమాకాంత్, మంథని ఆసుపత్రి ఇంచార్జీ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు!

**ఎస్పీ సురేష్ కుమార్**

**కొమరం భీమ్ ఆసిఫాబాద్ ఫిబ్రవరి 19 (నినాదం న్యూస్):**
శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజల సమస్యల పరిష్కారానికి బాధితులకు అండగా ఉంటామని జిల్లా ఎస్పీ సురేష్ కుమార్ అన్నారు. సోమవారం రోజున జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజావాణిలో ఆయన పాల్గొన్నారు. ప్రజల ఫిర్యాదులపై వెంటనే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వివిధ సమస్యలపై వచ్చిన బాధితుల నుండి అర్జీలను జిల్లా ఎస్పీ స్వీకరించారు. ఆయా ప్రాంతాల నుండి వచ్చిన వారి సమస్యలపై సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడుతూ, పోలీస్ పరిధిలోని ప్రతి అంశాన్ని చట్టపరిధిలో పరిష్కరించాలని సూచించారు. బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని, పోలీసు అధికారులను ఎస్పీ ఆదేశించారు.



బాధితులకు కచ్చితంగా న్యాయం జరుగుతుందని భరోసా కల్పించారు. అదేవిధంగా చట్టా వ్యతిరేకంగా వ్యవహరిస్తూ శాంతిభద్రతలకు భంగం, కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని తెలిపారు. మహిళలపై జరిగే నేరాలు పట్ల కూడా కఠినంగా వ్యవహరించాలని పోలీసులను ఆదేశించారు.

## సమ్మక్క సారలమ్మ జాతర బస్సులు ప్రారంభం

**మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 19 (నినాదం న్యూస్):**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని ఆర్ టి సి బస్ స్టాండ్ ఆవరణలో జెండా ఊపి సమ్మక్క,సారలమ్మ మహజాతర స్పెషల్ బస్సులను బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు మేడారం జాతర తరలి వెళ్లే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి ఏర్పాట్లు చేసిందని ఆయన తెలిపారు.అదేవిధంగా వరంగల్ జిల్లా ఏటూరునాగారం మండలంలోని మేడారంలో జరగబోయే మహా జాతరలో సమ్మక్క,సారలమ్మ అమ్మవార్ల ను దర్శించుకోవడానికి గద్దెల వరకు ఆర్ టి సి సంస్థ కల్పించిన ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం మహిళలు సాధ్యమైనంత వరకు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.బెల్లంపల్లి నుండి టి ఎస్ ఆర్ టి సి ఆధ్వర్యంలో భక్తుల సౌకర్యార్థం 85స్పెషల్ బస్సులను నడుపుతున్నట్లు ఆయన తెలిపారు.అదేవిధంగా ఈ నెల 23నుండి25 వరకు జరగబోయే గాంధారి మైసమ్మ జాతర వాల్ పోస్టర్ లను విడుదల చేశారు.మండలంలోని లింగాపూర్ శివాలయం ఆలయాన్ని దర్శించుకుని బెల్లంపల్లి నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో విరాజిల్లాలని ప్రత్యేక పూజలు నిర్వహిం



చారు.అనంతరం బెల్లంపల్లి క్యాంపు కార్యాలయాన్ని అయిన ప్రత్యక్షంగా పర్యవేక్షించారు.అనంతరం పెరకపల్లి,బట్వాన్ పల్లి మన్నెగూడెంలలో పలు సిసి రోడ్ల పనులను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత,ఎంపిటిసి మహేందర్,నాయకులు కారుకూరి రాంచందర్, సూరిబాబు,నాతరి స్వామి,చిలుముల శంకర్,దావ రమేష్,మునిమంద రమేష్,సింగతి సత్యనారాయణ,బత్తుల రవి,రత్నం ప్రదీప్,రాంటెంకి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఖర్జీలో ఇసుక రవాణా అడ్డుకున్న గ్రామస్తులు

**మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 19 (నినాదం న్యూస్):**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండలంలోని ఖర్జీ వాగు ఇసుక రీచ్ అనుమతికి మించి ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయని ఈ ఇసుక తవ్వకాలు వెంటనే ఆపివేయాలని ఖర్జీ(జంగాల్ పేట్) గ్రామస్తులు స్థానిక తహసిల్దార్ కు ఫిర్యాదు చేశారు.సోమవారం ఖర్జి నుండి ఇసుక రవాణకు వచ్చిన పలు ట్రాక్టర్లను గ్రామస్తులు1గంట పాటు ఆపివేసి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు గ్రామపంచాయితీలోని ఇసుక రీచ్ కి గత 5సంవత్సరాల క్రితం ఇసుక తవ్వకాలకు జిల్లా మైనింగ్ అధికారులు అనుమతులు ఇచ్చారని,ఈ అనుమతులు మంజూరు అయిన నాటికి కేవలం 2ఎకరాలకు మాత్రమే అనుమతులు ఇవ్వగా,ప్రస్తుతం ఇసుక ట్రాక్టర్ ల యజమానులు తమ ఇష్టారీతిన తమ నివాస గృహాల సమీపంలో నుండి అక్రమంగా ఇసుక తవ్వకాలు జరుపుతున్నారని ఆరోపించారు.ఈ అక్రమ ఇసుక తవ్వకాల వలన ఖర్జి వాగును అనుకుని ఉన్న ఖర్జీ,జంగాల్ పేట్ గ్రామాల ప్రజలు వేసవి కాలం తీవ్ర నీటి ఇబ్బందిని ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ అక్రమ ఇసుక తవ్వకాల వలన భవిష్యత్తులో భూగర్భ జలాలు తగ్గిపోయి కరువు ఏర్పడే అవకాశాలు ఉన్నందున సంబంధిత ప్రభుత్వ అధికారులు ఖర్జి వాగు ఇసుక రీచ్ అనుమతులు వెంటనే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు.ఇసుక ట్రాక్టర్ల యజమానులు ఒక ట్రిప్పు పేరుతో 4ట్రిప్పులు అక్రమంగా తరలిస్తున్నారని,ఈ ఇసుక ట్రాక్టర్ల వలన తమ గ్రామాలకు చెందిన ప్రధాన రోడ్లు పూర్తిగా పాడైపోయి తమ రవాణా వ్యవస్థ కూడా పూర్తిస్థాయిలో దెబ్బతింటుందని వారు ఆరోపించారు.5కోట్ల డి ఎం ఎఫ్ టి నిధులతో తమ గ్రామాల్లో కమిటీ హాల్లు నిర్మించి,ప్రధాన రోడ్లు మెరుగుపరచి,ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని లేనిపక్షంలో పూర్తిస్థాయిలో ఇసుక రవాణాను అడ్డుకుంటామని హెచ్చరించారు.ఈ విషయం తెలుసుకున్న రూరల్ సిఐ ఫక్రుద్దీన్ ఎస్సై శ్యాం లు సంఘటనా స్థలానికి చేరుకొని గ్రామస్తులకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు.

## గుడుంబాను అరికట్టి, బెల్ట్ షాపులను ఎత్తివేయాలి

**మంథని ఫిబ్రవరి 19( నినాదం న్యూస్):**
మంథని తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి హనుమాన్ నాయక్ కు మంథని డివిజన్ లో గుడుంబాను అరికట్టి, బెల్ట్ షాపులను ఎత్తివేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంథని డివిజన్లో నాటుసారా, గుడుంబా ఏరులై పారుతోందని, విచ్చలవిడిగా మద్యం బెల్టు షాపులు నడుస్తున్నాయని అన్నారు. ప్రజలు గుడుంబాకు బానిసై తమ విలువైన ప్రాణాలను పోగొట్టుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు యువత, మద్యానికి బానిసై తమ అమూల్యమైన భవిష్యత్తును కోల్పోతున్నారని అన్నారు. గుడుంబా, మద్యం వలన జనాలు పిట్టల్ల రాలిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీటిని నియంత్రించడంలో ఎక్సైజ్ అధికారులు వైఫల్యం చెందారని అన్నారు. ఎక్సైజ్ అధికారులకు గుడుంబా, బెల్ట్ షాపులపై ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని విమర్శించారు. మంథని డివిజన్ లో



గుడుంబాను అరికట్టి, బెల్ట్ షాపులను ఎత్తివేయడంలో తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయన వెంట కడారి సతీష్ ఉన్నారు.

## మండల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్టులో ముత్తారం విద్యార్థుల ప్రతిభ




**మంథని ఫిబ్రవరి 19 (నినాదం న్యూస్):**
ముత్తారం మండలం కేంద్రంలో నిర్వహించిన మండల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్టులో సోమవారం ప్రథమ స్థానం జి త్రినేత్ర 9 వ జడ్పీహెచ్ఎస్ పోతారం, ద్వితీయ స్థానం పి హర్షిని కే.జీ.వి.బి విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఈ కార్యక్రమంలో ఎమ్ఎన్ఓ ఓదెలు, ఇన్చార్జ్ హెచ్ఎం లక్ష్మణ్, బద్రి సార్ జి దేవేందర్, మహిపాల్ రెడ్డి, శ్రీనివాస్, రాధిక, సత్యనారాయణ మండల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విజేతలను ఎంఎన్ఓ ఓదెలు అభినందించారు.

## ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు

**మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 19 (నినాదం న్యూస్):**
మంచిర్యాల జిల్లాలో ఛత్రపతి శివాజీ 394వ జయంతి వేడుకలు సోమవారం విద్యార్థి సంఘాలు ఘనంగా నర్వహిం చాయి.ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతు శివాజీ ఒక గొప్ప బహుజన పోరాట యోధుడని,మొగల్ సామ్రా జ్యాన్ని ఎదిరించి మరాఠా సామ్రాజ్యాన్ని స్థాపించిన ధీరుడని ఆయన కీర్తి ప్రతిష్టలను కొనియాడారు.నేటి ప్రభుత్వాలు శివాజీ పరిపాలనను ఆదర్శంగా తీసుకొని అన్ని వర్గాల ప్రజలకు సమాన న్యాయం చేయాలని కోరారు.అంతేకాకుండా జిల్లా కేంద్రాల్లో శివాజీ మహనీయుని విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమాలలో టివియువి రాష్ట్ర కార్యదర్శి చిప్పకుర్తి శ్రీనివాస్,ఎన్ ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్య నిర్వాహక అధ్యక్షుడు జుమ్మిడి గోపాల్,టివిఎస్ జిల్లా అధ్యక్షుడు రెగుంట క్రాంతి తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ క్రీడాపోటీలకు బెల్లంపల్లి సిఓఈ విద్యార్థి

**మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 19 (నినాదం న్యూస్):**
జాతీయ స్థాయి సాఫ్ట్ బాల్ జూనియర్ పోటీలకు తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల సెంటర్ ఆఫ్ ఎక్స లెన్సీ(సిఓఈ),బెల్లంపల్లి విద్యార్థి జంగంపల్లి ప్రణయ్ చరణ్(10వ తరగతి) ఎంపికైనట్లు ప్రిన్సిపల్ ఐనాల సైదులు తెలిపారు.పాట్నాలో ఈనెల 21నుండి 23వరకు జరగనున్న జాతీయ స్థాయి సాఫ్ట్ బాల్ పోటీల్లో పాల్గొననున్న తెలంగాణ జట్టులో ప్రణయ్ ఆడనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా సోమవారం కళాశాలలో ప్రణయ్ ను తల్లిదండ్రులు వెంకటమ్మ,రాజేందర్ ల సమక్షంలో పుష్పగుచ్చాలతో ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు అభినందించారు.అదేవిధంగా సంక్షేమ గురుకులాల స్పోర్ట్స్ అధికారి రాం లక్ష్మణ్,ఆర్సీఓ కొప్పుల స్వరూపరాణి లు ఫోన్ ద్వారా అతనికి అభినందనలు తెలిపారు.

## అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి

**-ఎంపీపీ కొండ శంకర్**



**మంథని ఫిబ్రవరి 19 (నినాదం న్యూస్):**
మంథని మండలంలో చేపడుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మంతన్ ఎంపీపీ కొండ శంకర్ అన్నారు సోమవారం ఆయన ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో ఈజీఎస్ నిధులతో చేపట్టే అభివృద్ధి పనులపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీపీ కొండ శంకర్ మాట్లాడుతూ గ్రామాలలో సంబంధిత అధికారులు పనులను గుర్తించి వెనువెంటనే పనులు చేపట్టేలా చూడాలన్నారు.రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు చెరువుతో ఈజీఎస్ నిధుల నుండి పెద్ద మొత్తంలో నిధులు మంజూరైనవని తెలిపారు.మంథని మండలానికి రూ 7 కోట్ల 55 లక్షల నిధులు మంజూరైనవని వాటి పనులకు అధికారులు వెనువెంటనే చర్యలు తీసుకోవాలన్నారు.గ్రామాలలో అవసరమైన చోట్ల రోడ్ల నిర్మాణం పనులు చేపట్టాలన్నారు.ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.మంథని మండలానికి ఏడు కోట్ల యాభై లక్షల నిధులు ఈజీఎస్ పథకం నుండి మంజూరైనవని పనులు పూర్తయిన వెంటనే పనుల ఫోటోలు తీసి అప్లోడ్ చేయాలన్నారు. అధికారులందరూ సమన్వయంతో పనిచేసినప్పుడే అభివృద్ధితోపాటు పనులు సకాలంలో పూర్తవుతాయన్నారు.అధికారులు బాధ్యతగా పనిచేయాలని ఆయన సూచించారు.నిధులు మరలిపోకుండా అధికారులు జాగ్రత్త పడుతూ పనులు పూర్తయ్యేలా చూడాలన్నారు.ఈ సమావేశంలో మంథని ఎంపీడీవో కే.శ్రీనివాస్,ఎంపీఓ ఆరీఫ్,పంచాయతీ కార్యదర్శులు,ప్రత్యేక అధికారులు,డిఎల్పిఓ తదితరులు పాల్గొన్నారు.

నినాదం
నిఖార్సైన జర్నలిజం

మంగళవారం | తెలంగాణ
20-2- 2024
www.ninadam.co.in

# ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్

- పారిశుద్ధ్యం, త్రాగునీటి సరఫరా ప్రధాన కర్తవ్యంగా స్థానిక సంస్థలు పని చేయాలి
- ఇట్టుక బట్టిలను తనిఖీ చేసి శుక్రవారం నాటికి అక్కడి పరిస్థితులపై నివేదిక అందించాలి
- టెయిల్ ఎండ్ ప్రాంతాల వరకు సాగు నీరందేలా కట్టుదిట్టంగా వ్యవహరించాలి
- మంథని తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్



**మంథని, ఫిబ్రవరి -19 (నినాదం న్యూస్):** వివిధ సమస్యలపై ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజలు సమర్పించే దరఖాస్తులను నిర్దేశిత సమయంలోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదేశించారు. సోమవారం మంథని తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రజల అర్జీలను స్వీకరించారు.మంథని మండలం రచ్చపల్లి గ్రామానికి చెందిన వి.రజిత సింగరేణి ఆర్జి 3 సంస్థ సేకరించిన ఇంటి ఆర్ అండ్ ఆర్ జాబితాలో కుటుంబ సభ్యుల పేర్లు నమోదు చేయలేదని, ఆర్ అండ్ ఆర్ నష్టపరిహారం అందించలేదని తెలుపుతూ దరఖాస్తు చేసుకోగా, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కు రాస్తూ వెంటనే సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. మంథని మున్సిపాలిటీకి చెందిన పి.సదానందం మున్సిపాలిటీ పరిధిలో మీ-సేవా కేంద్రం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, మంథని తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.రామగిరి మండలం లద్నాపూర్ గ్రామానికి చెందిన నూనెటి లింగయ్య ఆర్జి 2 ఓపెన్ కాస్ట్ విస్తరణ కోసం లద్నాపూర్ లోని నివాస గృహములు సేకరించుటలో భాగంగా సర్వే నెంబర్ 259 లో గృహ వివరాలు తప్పుగా నమోదయ్యాయని, వాటిని సరిచేసి పరిహారం అందించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, రామగిరి తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. మంథని డివిజన్ పరిధిలో జరుగుతున్న ప్రసవాలపై సమగ్ర నివేదిక తయారు చేయాలని, ప్రభుత్వ ఆసుపత్రి, ప్రైవేట్ ఆస్పత్రులలో జరుగుతున్న సాధారణ ప్రసవాలు, సిజేరియన్ ఆపరేషన్ల సంఖ్యను ఎప్పటికప్పుడు పరిశీలించి, సిజేరియన్ ఆపరేషన్ లు తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ ప్రసవాలు జరిగే విధంగా చూడాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో గైనకాలజిస్ట్ ఖాళీలు ఉంటే వెంటనే భర్తీ చేయాలని, ఆసుపత్రిలో రోగులు మందులు బయట కొనుక్కునే పరిస్థితి రాకుండా ఎప్పటికప్పుడు స్టాక్ పర్యవేక్షించాలని సూచించారు. పారిశుధ్య నిర్వహణ, త్రాగునీటి సరఫరా ప్రధాన కర్తవ్యంగా గ్రామ పంచాయతీలు, మంథని మున్సిపాలిటీ పని చేయాలని తెలిపారు. మంథని డివిజన్ వ్యాప్తంగా వాటర్ ఆడిట్ నిర్వహించాలని, ప్రతి గ్రామం వారీగా విద్యాలయాలు, ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రభుత్వ భవనాలు ప్రతి ఇంటికి త్రాగునీటి సరఫరా స్థితి గతులపై నివేదిక తయారు చేసుకోవాలని, గ్రిడ్, ఇంట్రా నీటి సరఫరా వివరాలు పరిశీలించాలని, రాబోయే వేసవిలో త్రాగునీటి ఇబ్బందులు రాకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. మంథని పరిధిలో పారిశుధ్య నిర్వహణ మరింత మెరుగుపడాల్సిన అవసరం ఉందని, ముందస్తుగా అవసరమైన మేర డంప్ షెడ్స్ తయారు చేయాలని, పంచాయతీలో అందుబాటులో ఉన్న నిధులను వినియోగించుకొని అవసరమైన మేర చెత్త సేకరించే ఆటోలను ప్రోక్యూర్ చేయాలని, ప్రణాళికాబద్ధంగా చెత్త సేకరణ నిర్వహణ జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. మంథని డివిజన్ వ్యాప్తంగా ఉన్న ఇటుక బట్టిలను తనిఖీ చేసి అక్కడ కార్మికులకు ఉన్న పరిస్థితులు, కార్మికులకు కల్పించిన వసతులు,వారి జీవన విధానం, తదితర అంశాలపై సంపూర్ణ నివేదిక శుక్రవారం లోగా అందించాలని అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ ను ఆదేశించారు.ఎస్సారె-స్పీ నీటి విడుదల టెయిల్ ఎండ్ వరకు చేరే విధంగా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని, కాలువలో అందుబాటులో ఉన్న నీరు పూర్తిస్థాయిలో వినియోగించు కుంటూ చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించాలని, సాగు నీటి విడుదల సంబంధించిన సమాచారాన్ని ఎప్పటి కప్పుడు రైతులకు అందించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మంథని రెవెన్యూ డివిజన్ అధికారి హనుమా నాయక్, తహసిల్దార్, సంబంధిత వివిధ శాఖల అధికారులు, పోలీస్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భాధ్యతలు స్వీకరించిన ఎంవిఐలు

## వాహనదారులకు పలు సూచనలు



**మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి(నినాదం న్యూస్)** : రాష్ట్ర రవాణా శాఖలో భారీగా స్థాన చలనాల నేపథ్యంలో మంచిర్యాల జిల్లా రవాణా శాఖ కార్యాలయానికి నలుగురు ఎంవిఐలను కేటాయించారు. వీరు సోమవారం బాధ్యత లు స్వీకరించారు. గతంలో పని చేసినటువంటి ఎంవిఐలు వివేకానంద రెడ్డి, రాహుల్ నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ ఆర్టిఎ కార్యాలయానికి , యోగేశ్వర్ సత్తుపల్లి, ఖమ్మం జిల్లాలకు బదిలీ పై వెళ్లగా వీరి స్థానంలో సంతోష్ కుమార్, రంజిత్, చాడ కిషోర్, చంద్ర రెడ్డి లు ఎంవిఐ, ఏఎంవిగా కాషీం సాహెబ్ లను బదిలీ చేశారు. సీనియర్ ఎంవిఐ సంతోష్ కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, సకాలంలో త్రైమాసిక రవాణా పన్నులు చెల్లించి వాహనాల బీమా, కాలుష్య నియంత్రణ పత్రం, వాహన సామర్థ్యం సరిగా చూసుకోవాల్సిందిగా సూచించారు. అర్హత కలిగిన డ్రైవర్లను ఉపయోగించి రహదారి భద్రతలను పాటించాలని తెలిపారు. వాహన యజమానులు తమ పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చేవారు మధ్యవర్తులను దళారులను నమ్మి మోసపోకుండా నేరుగా కార్యాలయానికి వచ్చి తమ పనులు చేసుకోవాల్సిందిగా తెలిపారు. వాహనాలకు సంబంధించి సరైన పత్రాలు లేకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## భారత కీర్తిని ప్రపంచ దేశాలకు చాటిన ధీరుడు శివాజీ మహారాజ్

### - మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్



**మహబూబ్ నగర్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 19(నినాదం న్యూస్):** భారత కీర్తిని ప్రపంచ దేశాలకు చాటిన ధీరుడు ఛత్రపతి శివాజీ అని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. సోమవారం మహబూబ్ నగర్ పురపాలిక పరిధిలోని పాలకొండలో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహా ఆవిష్కరణ చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. ఛత్రపతి శివాజి, అంబెడ్కర్, జ్యోతిభా పూలే, స్వామి వివేకానంద, పండుగ సాయన్న వంటి వారు దేశం గురించి ప్రజల గురించి పోరాటం చేసారని తెలిపారు. ఇలాంటి మహనీయుల విగ్రహాలను చూసి వారిని స్మరించుకోవడంతో పాటు వారి ఆశయాలకు అనుగుణంగా యువత ముందుకు వెళ్లేందుకు అవకాశం ఉందని అన్నారు. దేశం గురించి, సమాజంలో మార్పు గురించి జీవితాలని త్యాగం చేసిన మహనీయుల గురించి భవిష్యత్తు తరాలు తెలుసుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. శివాజీ విగ్రహం ఏర్పాటుకు పాలకొండ యువత ముందుకి వస్తే బై పాస్ లో ఏర్పాటు చేస్తే బాగుంటుందని సూచన చేసిన వెంటనే యువత ముందుకు వచ్చి ఏర్పాటు చేసిందని తెలిపారు. కార్యక్రమం లో మాజీ మున్సిపల్ చైర్మన్ నర్సింహులు, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గణేష్, కౌన్సిలర్ లు నరేందర్, కట్ట రవికిషన్ రెడ్డి, వేదావత్, శ్రీనివాసులు, కిశోర్ కుమార్, సీనియర్ నాయకులు కృష్ణమోహన్, శ్రీనివాస్ రెడ్డి, తిరుపతి రెడ్డి, సతీష్, రవికుమార్, చక్రవర్తి పాల్గొన్నారు.

# మన్యంకొండ నూతన పాలకవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించిన ఎమ్మెల్యే


**మహబూబ్ నగర్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 19(నినాదం న్యూస్):** మన్నెంకొండ నూతన పాలకవర్గాన్ని సోమవారం మహబూ బ్నగర్ ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. నూతనంగా ఎన్ను కోబడ్డ పాలకవర్గం సేవా భావంతో కలిసి పనిచేయాలని అన్నారు. సోమవారం పేదల తిరుపతి మన్యం కొండ దేవాల యంలో జరిగిన నూతన పాలక మండలి సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు . పేదల తిరుపతిగా పేరు గాంచిన గొప్ప క్షేత్రంగా చరిత్ర కలిగిన ఈ శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి వారి సేవలో పాలక మండలి సభ్యులుగా మీ అందరికీ అవకాశం రావడం మీ అదృష్టంగా భావిస్తున్నాను అని, ఇలాంటి గొప్ప అవకాశాలు ఏ కొందరికో దక్కుతాయని, అలాంటి అవకాశం మీకు లభించడం సంతోషదాయకం అని ఆయన చెప్పారు. భగవంతునికి సేవ చేస్తూ, భక్తులకు సౌకర్యాలు కల్పిస్తూ, దేవాలయ అభివృద్ధికి ఏవిధంగా పనిచేయాలని ఆలోచనలు చేయాలని ఆయన సూచించారు. ఈరోజు నుంచి జరిగే స్వామి వారి బ్రహ్మో త్సవాలలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా భక్తులు స్వామి వారి దర్శనాన్ని సంతోషంగా చేసుకునే భాగ్యం కల్పిం చడంపై పాలకమండలి సభ్యులు దేవాలయ చైర్మన్ మరియు ఇఓ గారితో సమన్వయంతో పనిచేసి దేవాలయం పేరు ప్రఖ్యాతులు తేవాలని ఆయన సూచించారు. అంతకు ముందు శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి వారి దేవాలయ అర్చకులు రాజేష్ గారు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు ఎమ్మెల్యేకి స్వామి వారి శేష వస్త్రం మరియు తీర్థ ప్రసాదాలు అందించి వేద ఆశీర్వాదం అందించారు. ఈ కార్యక్రమంలో మన్యం కొండ దేవాలయ చైర్మన్ అలహరి మధుసూదన్ శర్మ, ఇఓ శ్రీనివాస్ రాజు, పాలక మండలి సభ్యులు, గోవింద్, ప్రభాకర్ రెడ్డిఅలివేల మంగమ్మ, శంకర్, కె.సుధ, వనజ, బాలరాజు, శ్రవన్ కుమార్, వెంకటాచారి, చంద్రశేఖర్, నాయకులు మల్లు నర్సింహరెడ్డి, ధర్మాపూర్ నర్సింహారెడ్డి, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



# యరో హారర్ మూవీ నెం.13' చిత్రం




కాలింగ్ బెల్', 'రాక్షసి' వంటి హారర్ థ్రిల్లర్స్‌తో ప్రేక్షకుల్ని ఆకట్టుకుని తనకంటూ ఓ ప్రత్యేకమైన బ్రాండ్‌ని ఏర్పరుచుకున్న దర్శకుడు పన్నా రాయల్'ఇంటి నెం.13' చిత్రంతో మరోసారి ప్రేక్షకుల్ని భయపెట్టేందుకు సిద్ధమవుతున్నారు. డిఫరెంట్ మిస్టీరియస్ సస్పెన్స్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈ సినిమా మార్చి 1న రిలీజ్ అవుతోండగా ఈ చిత్రం తో పన్నా రాయల్ హ్యాట్రిక్ కొడతారని చిత్ర యూనిట్ కాన్ఫిడెంట్‌గా చెబుతోంది. రీగల్ ఫిలిం ప్రొడక్షన్స్ పతాకంపై డా. బర్కతుల్లా సమర్పణలో హేసన్ పాషా చిత్రాన్ని నిర్మించారు. ఇటీవల విడుదలైన ఈ సినిమా ఫస్ట్ లుక్‌కి మంచి స్పందన వచ్చింది. డిఫరెంట్‌గా ఉన్న టైటిల్.. అంతే డిఫరెంట్‌గా ఉన్న ఫస్ట్‌లుక్ ఆడియన్స్‌లో సినిమాపై క్యూరియాసిటీని క్రియేట్ చేస్తోంది. మార్చి 1న రిలీజ్ అవుతున్న నేపథ్యంలో 'ఇంటి నెం.13' రిలీజ్ పోస్టర్‌ను విడుదల చేసింది చిత్ర యూనిట్. ఈ సినిమాకి సంబంధించిన విశేషాలను దర్శకుడు పన్నారాయల్ వివరిస్తూ 'ఇప్పటివరకు తెలుగు ఆడియన్స్ ఎన్నో హారర్ సినిమాలు చూశారు. వాటికి పూర్తి భిన్నంగా ఉండే సినిమా ఇది. ఈ సినిమాలోని మిస్టరీ, సస్పెన్స్ ఆడియన్స్‌ని కట్టి పడేస్తాయి. సినిమాలో ప్రతి పది నిమిషాలకు వచ్చే ట్విస్ట్‌తో ఆడియన్స్ థ్రిల్ అవుతారు. హారర్ జోనర్‌లో 'ఇంటి నెం.13' డెఫినెట్‌గా ఒక కొత్త ట్రెండ్‌ని క్రియేట్ చేస్తుంది. టెక్నికల్ వేల్యూస్ ఈ సినిమాకి పెద్ద ప్లస్‌పాయింట్ అని చెప్పొచ్చన్నారు. ఈ తరహా సినిమాల్లో విజువల్ ఎఫెక్ట్స్‌కి ఎంతో ప్రాధాన్యం ఉంటుందని, దాన్ని దృష్టిలో ఉంచుకొని హాలీవుడ్ టెక్నీషియన్స్‌తో విజువల్ ఎఫెక్ట్స్ చేయించామన్నారు. ఈ సినిమాకి మరో ప్లస్ పాయింట్ వినోద్ యాజమాన్య మ్యూజిక్ అని తన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌తో ఆడియన్స్‌ని థ్రిల్ చేస్తాదన్నారు. స్జబెక్ట్ విపరీతంగా నచ్చడం వల్ల ఔట్‌పుట్ అద్భుతంగా ఉండాలన్న ఉద్దేశంతో నిర్మాత హేసన్ పాషాగారు ఖర్చుకు ఎక్కడా వెనకాడకుండా ఒక మంచి ప్రొడక్ట్‌ని బయటికి తెచ్చారని, మేం అనుకున్న దానికన్నా సినిమా చాలా బాగా వచ్చిందన్నారు. తప్పకుండా ఇది ప్రేక్షకులకు డిఫరెంట్ ఎక్స్‌పీరియన్స్ నిస్తుంది' అన్నారు. ఇప్పటివరకు తెలుగు ఆడియన్స్ చూడని ఒక కొత్త తరహా చిత్రం 'ఇంటి నెం.13' . అతని గత చిత్రాలను ఎంత బాగా తీసారో వాటిని మించే స్థాయిలో ఈ చిత్రాన్ని తెరకెక్కించారన్నారు. మార్చి 1న ఈ డిఫరెంట్ మూవీతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నాం. ఈ సినిమాను తప్పకుండా అందరూ ఎంజాయ్ చేస్తారు' అన్నారు. నవీద్‌బాబు, శివాంగి మెహ్రా, ఇర్ఫాన్, నికీషా, ఆనంద్‌రాజ్ (ఒనిజీనిట ఖీజీతీ), తనికెళ్ళ భరణి, పృథ్వీరాజ్, నెల్లూరు సుదర్శన్, శివన్నారాయణ, సత్యకృష్ణ, విజయ రంగరాజు, రవివర్మ, దేవియాని తదితరులు ముఖ్యపాత్రలు పోషించిన ఈ సినిమాకు సంగీతం: వినోద్ యాజమాన్య, సినిమాటోగ్రఫీ: పి.ఎస్.మణికర్ణన్, ఎడిటింగ్: సాయినాథ్ బద్వేల్, కొరియోగ్రఫీ: కె.శ్రీనివాస్, మాటలు: వెంకట్ బాలగోని, పన్నా రాయల్, పాటలు: రాంబాబు గోశాల, నిర్మాత: హేసన్ పాషా, కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: పన్నా రాయల్.




## నినాదం సినిమా

రామ్ చరణ్ హీరోగా 'ఉప్పెన' ఫేం బుచ్చిబాబు సాన దర్శకత్వంలో ఆర్‌సీ 16 వర్కింగ్ టైటిల్‌తో ఓ చిత్రం తెరకెక్కనున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే కథా చర్చలు, మ్యూజిక్ సిటళట్టింగ్స్ పూర్తయ్యాయి. అయితే ఈ చిత్రంలో హీరోయిన్ ఎవరు? అని కొద్ది రోజులుగా చర్చ జరుగుతున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే పలువురు హీరోయిన్ల పేరు బయటికొచ్చినా ఎక్కువ వినిపించిన పేరు మాత్రం అతిలోక సుందరి తనయ జాన్వీ కపూర్‌దే. రామ్‌చరణ్‌తో జాన్వీ జోడీ కట్టనుందనే వార్త చాలారోజులుగా హల్‌చల్ చేస్తోంది. ఇప్పుడు అదే నిజమైంది. 'ఆర్‌సీ16' చిత్రంలో రామ్‌చరణ్ సరసన హీరోయిన్‌గా జాన్వీకపూర్ నటించనుంది. ఈ విషయాన్ని తన తండ్రి బోనీకపూర్ వెల్లడించారు. ఓ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో 'త్వరలో జాన్వీకపూర్ చరణ్‌తో నటించనున్న చిత్రం త్వరలోనే ప్రారంభం కానుంది' అని స్వయంగా వెల్లడించారు. ప్రస్తుతం ఈ వార్త నెట్టింట వైరల్ అవుతోంది. రామ్‌చరణ్ ప్రస్తుతం శంకర్ దర్శకత్వంలో 'గేమ్ ఛేంజర్' చిత్రంలో నటిస్తున్నారు. ఆ షూటింగ్ పూర్తయ్యాక 'ఆర్‌సీ16' ప్రారంభమయ్యే అవకాశం ఉంది. ఏప్రిల్ నుంచి ఈ చిత్రం సెట్స్ మీదకెళ్లనుందని టాక్ వినిపిస్తోంది. నేటివిటీ కథాంశంతో రూపొందనున్న ఈ చిత్రం తన కెరీర్‌లో అత్యుత్తమ చిత్రం కానుందని గతంలో చరణ్ తెలిపారు. ఇదొక అద్భుతమైన మట్టి చిత్రమని ఆయన వెల్లడించిన సంగతి తెలిసిందే! జాన్వీకపూర్ 'దేవర' చిత్రంలో టాలీవుడ్‌లో అడుగుపెడుతోంది. ఇది ఆమెకు తెలుగులో రెండో సినిమా కానుంది. అయితే జాన్వీ కపూర్ ఈ చిత్రంలో ఖరారైందని బోనీ కపూర్ వెల్లడించినప్పటి నుంచి రకరకాల కామెంట్లు వినిపిస్తున్నాయి. జాన్విని హీరోయిన్ గా తీసుకోవడం పట్ల అభిమానులు నిరాశలో ఉన్నారు. ఆమె గ్లామర్ పాత్రలకు తప్ప నేటివిటీ కథలకు సూట్ కాదని కామెంట్లు చేస్తున్నారు. మరో నెటిజన్ అయితే 'ఆమెను ఎందుకు తీసుకున్నావ్ అన్నా.. ఒక్క హిట్ కూడా లేదు.. మార్చేసేయ్.. జాన్వీ కపూర్ వద్దు బాబోయ్' అని కామెంట్స్ చేశారు.

# విభిన్న కథాంశం ఒక పథకం ప్రకారం



వినోద్ విజయన్ ఫిలిమ్స్, విహారి సినిమా హౌజ్ బ్యానర్స్‌పై సాయిరామ్ శంకర్, అశీమా నర్వాల్, శృతీ సోధిలు హీరోహీరోయిన్లుగా ఎన్నో జాతీయ అంతర్జాతీయ అవార్డులు అందుకున్న వినోద్ విజయన్ దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'ఒక పథకం ప్రకారం'. వినోద్ విజయన్, గార్లపాటి రమేష్ ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ చిత్రాన్ని మార్చిలో థియేటర్ విడుదల చేయనున్నట్లు ప్రకటించింది చిత్రబృందం. ఈ సందర్భంగా నిర్మాత, దర్శకుడు వినోద్ విజయన్ మాట్లాడుతూ.. 'విభిన్నమైన కథాంశంతో ఈ సినిమా రూపొందింది. ఈ థ్రిల్లర్ సినిమాలో హీరో సాయిరామ్ శంకర్ విభిన్నమైన, పవర్ ఫుల్ అడ్వకేట్ పాత్రలో కనిపిస్తారు. సముద్రఖని పోలీస్ ఆఫీసర్ పాత్రలో అత్యద్భుతంగా నటించారు. గోపిసుందర్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ సినిమాకే హైలైట్‌గా నిలుస్తుందన్నారు. రాహుల్ రాజ్ అద్భుతమైన రెండు పాటలు అందించగా, సిధ్ శ్రీరాం ఆ పాటలకు ప్రాణం పోశారన్నారు. ఇప్పటికే టిప్స్ మ్యూజిక్ ద్వారా విడుదలై మొదటి పాట 'ఒసారిలా రా' మంచి రెస్పాన్స్ అందుకుందని, డి.ఓ.పి రాజీవ్ రవి, ఆర్ట్ డైరెక్టర్: సంతోష్ రామన్, సౌండ్: ఎస్ రాధా కృష్ణన్, మేకప్: పట్టణం రషీద్, పట్టణం షా, ఇలా ఐదుగురు నేషనల్ అవార్డు విన్నర్స్ ఈ చిత్రానికి టెక్నిషియన్స్ గా పనిచేశారన్నారు.

# దంగల్ అమ్మాయి మృతిపై తల్లిదండ్రుల కన్నీరుకుమున్నీరు

బాలీవుడ్ మిస్టర్ పర్ఫెక్ట్ ఆమిర్ ఖాన్'దంగల్' చిత్రంలో నటించి చక్కని గుర్తింపు తెచ్చుకున్నారు సుహానీ భట్నాగర్ .బబితా కుమారిగా ప్రేక్షకులకు చేరువైన ఆమె అరుదైన వ్యాధితో ఇటీవల మృతి చెందారు. దీనిపై తాజాగా ఆమె తల్లి పూజ మీడియాతో మాట్లాడారు. 'మేము సుహానీ వ్యాధి గురించి ఎవరికీ చెప్పలేదు. ఆమెకు ఎంతో సపోర్ట్‌గా ఉండే ఆమిర్ ఖాన్‌కు కూడా దీని గురించి చెప్పలేదు. ఇది కేవలం చర్మ సమస్య అనుకున్నాం. సంబంధిత వైద్య నిపుణులను సంప్రదించాం. చికిత్స కోసం ఎయిమ్స్‌లో చేర్పించాక.. డెర్మటోమయోసైటిస్ వ్యాధిగా వైద్యులు గుర్తించారు. ఇన్‌ఫెక్షన్ బారిన పడి శ్వాస తీసుకోవడం కష్టంగా మారడంతో ఆమె ప్రాణాలు విడిచింది. సుహానీ చాలా తెలివైన అమ్మాయి. చేసే ప్రతి పనిలో రాణించాలనుకునేది. తను దంగల్ చిత్రం చేయడం వల్ల తల్లిదండ్రులుగా మాకు ఎంతో గుర్తింపు తెచ్చిపెట్టింది. అందరి తల్లిదండ్రుల్లానే మేము మా అమ్మాయిని చూసి చాలా గర్వపడేవాళ్లం' అని ఆమె కన్నీరుమున్నీరైంది.'సుహానీ ఇకలేదన్న వార్త మా మనసుల్ని తీవ్రంగా కలచివేస్తోంది. ఆమె కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నాను. ఆమె లేకుండా 'దంగల్' అసంపూర్ణం. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలి' అంటూ ఆమిర్ ఖాన్ ప్రొడక్షన్స్ సంస్థ సోషల్ మీడియా వేదికగా పోస్ట్ చేసిన సంగతి తెలిసిందే.



Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741